




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:05 సంచిక :259 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శనివారం- 28 - మార్చి - 2026


## త్వరలోనే విజయవాడ, అనంతపురంలో తలసేమియా సెంటర్లు



**కుప్పంలో పర్యటిస్తున్న నారా భువనేశ్వరి స్వయం ఉపాధికి చేయూత కార్యక్రమంలో పాల్గొన్నారు.**

**ఈ సందర్భంగా పలువురికి కట్టుమిషన్లు, తోపుడు బండ్లు, వినికిడి మిషన్లను అందజేశారు.**

చిత్తూరు, మార్చి 27: కుప్పం నియోజకవర్గంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి(ఛీుతీుు పర్యటన కొనసాగుతోంది. (శుక్రవారం) కుప్పం టీటీడీ కల్యాణ మండపంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వయం ఉపాధికి చేయూత' కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 40 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 30 మందికి తోపుడు బండ్లు, పలువురికి వినికిడి మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను మిగతా..2లో

## ఏపీలో భగ్గుమంటున్న ఎండలు.. 41 మండలాలకు వడగాలుల హెచ్చరిక



**రాష్ట్రంలోని 9 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 32 మండలాల్లో సాధారణ వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.**

**కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 నుంచి 42 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది.**

ఆంధ్రప్రదేశ్‌లో ఎండల తీవ్రత ఒక్కసారిగా పెరుగుతోంది. మార్చి నెల ముగియకముందే భానుడు భగభగమంటున్నాడు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) శుక్రవారం (మార్చి 27) పలు ప్రాంతాలకు వడగాలుల హెచ్చరిక జారీ చేసింది. రాష్ట్రంలోని 9 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 32 మండలాల్లో సాధారణ వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు మిగతా..2లో

## రాష్ట్రంలో ముదురుతున్న ఎండలు పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ



2

- ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో పెరుగుతున్న ఎండల తీవ్రత
- 40 నుంచి 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం
- పలు జిల్లాల్లో జల్లులు కూడా కురవొచ్చన్న వాతావరణ శాఖ
- తెలంగాణలో ఉష్ణోగ్రత వివరాలు

ఢిల్లీ : ఉపరితల ద్రోణి ప్రభావం కారణంగా గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో వర్షాలు కురవడంలో గరిష్ఠ ఉష్ణోగ్రతల నుంచి కాస్త ఉపశమనం లభించినా, మళ్లీ రెండు రోజుల నుంచి భానుడు భగభగమంటున్నాడు. పలు ప్రాంతాల్లో ఎండతో పాటు ఉక్కపోత కూడా పోస్తోంది. ఎండల తీవ్రతపై హైదరాబాద్ లోని

## భద్రాద్రి రాముల వారి కల్యాణ మహోత్సవానికి

# హాజరైన సీఎం రేవంత్ రెడ్డి..

- భద్రాద్రి రాములవారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.
- లక్షల మంది భక్తులు ఆలయానికి చేరుకుని పెళ్లి వేడుకను కనులవిందుగా తిలకించారు.
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగలేటి సహా పలువురు ప్రముఖులు వేడుకలో పాల్గొన్నారు.





భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి రాములవారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. లక్షల మంది భక్తులు ఆలయానికి చేరుకుని పెళ్లి వేడుకను కనులవిందుగా తిలకించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగలేటి సహా పలువురు ప్రముఖులు వేడుకలో పాల్గొన్నారు. ఇవాళ(శుక్రవారం) ఉదయం బేగంపేట మిగతా..2లో

## ఏప్రిల్ 25న కొత్త పార్టీ పేరు

# ప్రకటించనున్న కవిత

- ★ఏప్రిల్ 25వ తేదీన తన పార్టీని అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలిపారు.
- ★"ఇప్పటివరకు మగవాళ్లు పెట్టిన పార్టీలనే చూశారు. ఇప్పుడు ఓ తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారు"
- ★నేడు శ్రీరామనవమి పర్వదినం కావడంతో, పార్టీకి సంబంధించిన కీలక అప్ డేట్ ఇస్తున్నామని తెలిపారు.



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన రాజకీయ పార్టీ ఏర్పాటుపై కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25వ తేదీన తన పార్టీని అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలిపారు. తాను సొంతంగా ఒక కొత్త రాజకీయ పార్టీని స్థాపించబోతున్నట్లు ఇప్పటికే ఆమె పలు సందర్భాల్లో వెల్లడించడం తెలిసిందే. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ఏప్రిల్ 25న ఉదయం 8 గంటలకు పార్టీ ఆవిర్భావ సభను నిర్వహించనున్నట్లు కవిత పేర్కొన్నారు. ఈ వేదికపై పార్టీ పేరు, జెండాను ఆవిష్కరిం చనున్నట్లు ఆమె వివరించారు. నేడు శ్రీరామనవమి పర్వదినం కావడంతో, పార్టీకి సంబంధించిన మిగతా..2లో

## ఇరాన్‌పై యూఎస్ రహస్య ఆయుధం- డ్రోన్ స్పీడ్‌బోట్లు ఎంతటి విధ్వంసం సృష్టిస్తాయంటే?



2

- పైకి డ్రోన్స్ స్పీడ్ బోట్స్ ప్రయోగానికి అమెరికా సన్నాహాలు
- మరింత తీవ్రమవుతున్న ఉద్రిక్తతలు

ఢిల్లీ : పశ్చిమాసియాలో యుద్ధం తీవ్రరూపం దాల్చడంతో ఇరాన్‌ను నిలువరించేందుకు అమెరికా సరికొత్త అస్త్రాన్ని రంగంలోకి దించింది. గల్ఫ్ సముద్ర మార్గాల్లో పహారా కోసం తొలిసారిగా మానవరహిత డ్రోన్ స్పీడ్‌బోట్లను మోహరించినట్లు పెంటగాన్ అధికారికంగా ధృవీకరించింది. ఇప్పటి వరకు ఈ విషయాన్ని రహస్యంగా ఉంచిన అగ్రరాజ్యం, ఇప్పుడు బహిర్గతం చేయడంతో యుద్ధ సమీకరణలు మారిపోతాయని నిపుణులు

## దేశంలో మళ్లీ లాక్‌డౌన్

# క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

- ❖కొవిడ్ తరహా లాక్‌డౌన్ విధించే ప్రసక్తే లేదు
- ❖ఆ అంశమే ప్రభుత్వం పరిశీలనలో లేదు
- ❖అవన్నీ నిరాధారణ ఆరోపణలు
- ❖ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్



ఢిల్లీ : పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో భారత్‌లో లాక్‌డౌన్ విధించబోతున్నారనే వదంతులను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి కొట్టిపారేశారు. దేశంలో మళ్లీ లాక్‌డౌన్‌ను విధించే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు. ప్రజల్లో భయాందోళనలు పెంచేందుకు కొంతమంది బాధ్యతారాహిత్యంతో, ప్రమాదకర రీతిలో ఇలాంటి వదంతులను వ్యాప్తి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ వదంతుల్లో అస్సలు వాస్తవికత లేదన్నారు. లాక్‌డౌన్ అనే ప్రతిపాదనే భారత ప్రభుత్వం పరిశీలనలో లేదని నిర్మల, హర్దీప్ సింగ్ తేల్చి చెప్పారు. ప్రస్తుత పరిస్థితులను యావత్ దేశం బాధ్యతాయుతంగా, ఐక్యంగా, క్రమశిక్షణతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

**పెట్రోలు, డీజిల్‌లపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాం!**

"మనదేశంలో ఇంధన కొరత ఏర్పడిందని, లాక్‌డౌన్‌ను విధిస్తారని కొందరు నేతలు చెబుతుండగా విని నేను ఆశ్చర్యపోయాను. ఇవన్నీ నిరాధారమైన ఆరోపణలే. ఇలాంటి వ్యాఖ్యలను మిగతా..2లో

## పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్

# సుంకం తగ్గించిన కేంద్రం

- ❖పెట్రోల్ పై రూ.13గా ఉన్న ఛార్జీలను రూ.3గా
- ❖డీజిల్ పై రూ.10 ఉంటే ప్రస్తుతం సున్నాకు తగ్గించినట్లు కేంద్ర వెల్లడి



ఢిల్లీ : పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా పెరుగుతున్న ఇంధన ధరల పట్ల ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని భారీగా తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. లీటరు పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని 13 రూపాయల నుంచి 3 రూపాయలకి తగ్గించింది. లీటరు డీజిల్‌పై 10 రూపాయలుగా ఉన్న సుంకాన్ని సున్నాకు తగ్గించింది. ఈ తగ్గింపు తక్షణమే అమలులోకి వస్తుందని కేంద్రం తెలిపింది. ఫిబ్రవరి 28న ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు ప్రారంభమైనప్పటి నుంచి అంతర్జాతీయ చమురు ధరలు దాదాపు 50 శాతం పెరిగాయి. ప్రపంచ ముడిచమురు సరఫరాలో దాదాపు 20 నుంచి 25 శాతం వాటా కలిగిన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో ముడిచమురు మిగతా..2లో

## కఠిన సమయాల్లోనే నాయకత్వ పటిమ తెలుస్తుంది



2

- ఇది ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న బలమైన నిర్ణయమని ఆయన అభివర్ణించారు.
- "కఠినమైన, సవాలుతో కూడిన సమయాల్లోనే నిజమైన నాయకత్వ పటిమ బయటపడుతుంది.

అమరావతి :పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. ఇది ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న బలమైన నిర్ణయమని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ట్వీట్‌ను చంద్రబాబు తన సోషల్ మీడియా ఖాతాలో రీపోస్ట్ చేస్తూ

## పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలు తగ్గింపు..

# ప్రధానికి ధన్యవాదాలు తెలిపిన లోకేశ్..

- భారత దేశంలో పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్ర ప్రభుత్వం భారీగా తగ్గించడంపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పందించారు.
- ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సామాన్యులపై భారం పడకుండా ఎన్డీయే సర్కార్ నిర్ణయం తీసుకుందని ప్రశంసలు కురిపించారు.



అమరావతి: భారత దేశంలో పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్ర ప్రభుత్వం భారీగా తగ్గించడంపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సామాన్యులపై భారం పడకుండా ఎన్డీయే సర్కార్ నిర్ణయం తీసుకుందని ప్రశంసలు కురిపించారు. 'పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను భారీగా తగ్గించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు. సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం పడకుండా ప్రధాని మోదీ తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయం. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను లీటర్‌కు రూ. 10 తగ్గించారు. మిగతా..2లో

## బుల్లెట్‌పై ఆరోగ్య యాత్ర,

# 50 వేల కిలోమీటర్ల లక్ష్యం

### బైకర్ తాప్సీకి పవన్ కల్యాణ్ అభినందనలు

- మంగళగిరి పార్టీ కార్యాలయంలో పవన్‌ను కలిసిన బైకర్ తాప్సీ ఉపాధ్యాయ
- ఊబకాయం నివారణపై అవగాహన కల్పిస్తూ యాత్ర
- మిషన్ హెల్తీ లక్ష్యంతో చేపట్టిన యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించిన పవన్



అమరావతి : ప్రజల ఆరోగ్యం కాంక్షిస్తూ, ఊబకాయం సమస్య తగ్గించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు 'ఒబేసిటీ ముక్త్ భారత్ - మిషన్ హెల్తీ భారత్ పేరిట' బైక్ యాత్ర చేస్తున్న ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్‌కు చెందిన తాప్సీ ఉపాధ్యాయను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. బైకర్ తాప్సీ మంగళగిరి క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తాను ఈ బైక్ యాత్ర గతేడాది మార్చి 9న మేరఠ్ నుంచి ప్రారంభించానని ఇప్పటి వరకు 16 రాష్ట్రాల్లో 17,400 కిలోమీటర్లు ప్రయాణం చేసినట్లు తెలిపారు. మిగతా..2లో

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

## గ్రామ సామాగ్ర అభివృద్దే లక్ష్యం

## గ్రామ సర్పంచ్ బుల్లెరాణి మల్లేష్



**విజేత గజ్వేల్ :** గ్రామ సామాగ్ర అభివృద్దే లక్ష్యం అని గ్రామ స్థానిక సర్పంచ్ బుల్లెరాణి మల్లేష్ అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రం లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శు క్రవారం భూమి పూజబ నిర్వహించారు. గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.4 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ పనులను గ్రామ సర్పంచ్ బుల్లెరాణి మల్లేష్ ఉపసర్పంచ్ సాయిని మహేష్ ల ఆధ్వర్యంలో కొబ్బరి కాయ కొట్టి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు సీసీ రోడ్డు నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కోసం పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సతీష్ గౌడ్,రాజు,రవి,శేఖర్, పాపోల రాజు,కనకయ్య,సుధాకర్ రెడ్డి,కనకయ్య,అచ్చంగారి భాస్కర్, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాగజ్ ఘాట్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం





**విజేత, ఇబ్రహీంపట్నం :-** కాగజ్ ఘాట్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం జరిగింది. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం కాగజ్ ఘాట్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పురస్కరించుకొని శుక్రవారం సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు వేం నరేందర్ రెడ్డి అన్న ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో రామనామ స్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో కళ్యాణ నిర్వహకులు గ్రామ సర్పంచ్ బాకారం శిల్పా నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ మైలారం శ్రీనివాస్, భాషలోని శివశంకర్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు

## శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం శ్రీరామ నవమి సందర్బంగా వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ దారూర్ మండలం కేరెల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి మందిరంలో,వికారాబాద్ పట్టణం శివారెడ్డి పేట్ లోని మల్లికార్జున స్వామి ఆలయం లో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవం పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ,ఆ శ్రీరాముడి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ, వికారాబాద్ జిల్లా ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ పూజ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల, పట్టణ నాయకులు, గ్రామస్తులు ,భక్తులు పాల్గొన్నారు.



# ఆగాపల్లిలో అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణం





**విజేత, ఇబ్రహీంపట్నం :-** అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణ వేడుకలు ఆగపల్లి గ్రామంలో నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆగపల్లి గ్రామంలోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీసీతారాముల కళ్యాణం ఆలయ చైర్మన్ యాట రమేష్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందెల విజయ ఐలయ్య కుటుంబ సభ్యులు, గంధంగూడ సోనీ వెంకటేష్ కుటుంబ సభ్యులు సీతారాముల కళ్యాణం జరిపించారు. గంధంగూడ వెంకటేష్ అన్నప్రసాద వితరణను ఘనంగా నిర్వహించి భక్తులకు సేవ అందించారు. ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయగా, భక్తుల అధిక సంఖ్యలో హాజరుతో ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. శ్రీ సీతారాముల కళ్యాణాన్ని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో దూసరి చిట్టిబాబు, అడాల సత్యనారాయణ, గంధంగూడ శేఖర్, గ్రామస్థులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి



జేఎన్‌టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి.

సైంట్ ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా వార్షికోత్సవం.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** సైంట్ ఇంజినీరింగ్ కాలేజీలో వార్షికోత్సవం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి హాజరై సభకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. కార్యక్రమం ప్రారంభంలో అతిథులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ప్రసంగాలలో విద్య యొక్క ప్రాముఖ్యత, సాంకేతిక అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంపై ప్రేరణాత్మక సందేశాలు అందించారు. వైస్ ఛాన్సలర్ కాలేజీ నిర్వహణను అభినందిస్తూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అబ్రాడ్‌కి వెళ్లాలని ప్లాన్ చేయండి. ఇతరులపై ఆధారపడకుండా మీ భవిష్యత్తు కోసం నిర్ణయాలు తీసుకోండి. యూరప్, జర్మనీ లేదా ఇతర దేశాలు మీకు మంచి అవకాశాలను ఇస్తాయి. నేడు ప్రపంచం ఏఐ చుట్టూ తిరుగుతోంది కాబట్టి ఆ దిశగా స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలి. సరైన కోర్సులు, క్రమశిక్షణ, హార్డ్‌వర్క్‌తో మీ జీవితాన్ని మీరే నిర్మించుకోగలరు" అని సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొని ప్రతిభను పెంపొందించుకోవాలని తెలిపారు. చైర్మన్ డా.కె.చంద్రశేఖర్ రెడ్డి సంస్థ అభివృద్ధి కోసం తీసుకుంటున్న కీలక నిర్ణయాలను వివరించగా, ప్రిన్సిపాల్ డా.జి.అనిల్ కుమార్ కళాశాల సాధించిన విజయాలను ప్రస్తావించారు. భవిష్యత్తులో కాలేజీని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సంకల్పం వ్యక్తం చేశారు. మా కళాశాలలో రూరల్ ప్రాంత విద్యార్థులు చదువుతున్నరు వారికి కావాల్సిన స్కిల్స్ అందించడంలో మా కళాశాల ఎప్పుడు ముందుంటుందని అన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు ప్రతిభావంతులుగా ఎదగడానికి ఉపాధ్యాయులు ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు డా.ఎ.బలరాం, డా.ఎం.శ్రీధర్, హెచ్‌ఓడి డా.ఎం.శరణ్య, శిరీష, విద్యార్థులు, కళాశాల నిర్వహణ సిబ్బంది, అధ్యాపకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**విజేత మామడ:** మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం రోజున భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ప్రధానంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని అన్ని వైష్ణవాలయాలలో వేద మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయాలను విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సీతారాముల కళ్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# పండుగల కు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు

## శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి



**విజేత చొప్పదండి :** చొప్పదండి నియోజకవర్గం ఉప్పరమల్యాల, కురిక్యాల, మధురానగర్ గ్రామాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజలు చేశారు. ఉప్పరమల్యాలలో కొండగట్టు దేవాలయం నుంచి వచ్చిన పట్టు వస్త్రాలను స్వామివారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం పండుగలకు ప్రత్యేక గుర్తింపునిస్తోందని పేర్కొన్నారు. ప్రజలు శ్రీరామనవమి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, మండల సర్పంచ్లు సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, కురిక్యాల సర్పంచ్ కాడరి హారిక కనుకయ్య, వేముల భాస్కర్,రెండ్ల శ్రీనివాస్, బాసవేణి శ్రీనివాస్,కర్ర బాపు రెడ్డి,మేర్జ కొండయ్య, గుండారపు మధు,కనకట్ల తిరుపతి, కర్ర కార్తిక్ రెడ్డి, మ్యాక వినోద్,గుండారపు సంపత్,అదుర్తి ఎల్లయ్య, రాగుల సుధాకర్,శనిగరపు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఊరువాడా అంతటా మారుమ్రోగిన రామనామస్మరణ





**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలవ్యాప్తంగా శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి, ముందుగా సీతసమేతశ్రీరాముడి కి ప్రత్యేక అలంకరణ చేసి అర్చకుల వేదమంత్రాలలో ప్రత్యేక పూజలు చేసి మహా హారతి ఇచ్చారు. అనంతరం రాయికోడ్ తో పాటు పలు గ్రామాల పెద్దలు,యువకులు కాషాయం జెండా చేతపట్టి రామమందిరం నుంచి పురవీధులగుండా జైశ్రీరామ్ జైజై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ తీశారు మరియు పిల్లలు తమ సైకిళ్లకు కాషాయం జెండా కట్టి ఎంతో ఉత్సహంతో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అలాగే ఇటికేపల్లి,సిరూర్,సంగపూర్, సింగీతం,చెర్ల రాయిపల్లి,కర్చల్,రామోజీపల్లి తదితర గ్రామాలలో వైభవంగా సీతరాముల కళ్యాణం నిర్వహించారు. ఈ పూజాకార్యక్రమాలలో,కళ్యాణమహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ప్రసాద 'రూపిణి'



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ఆధ్యాత్మికత ఉట్టిపడేలా, భక్తుల మనసు గెలుచుకునేలా స్థానిక జాతర మహోత్సవాల్లో ఒక అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. అమ్మవారిని కేవలం ప్రసాదాలతోనే అలంకరించి పూజించడం ఇక్కడి ప్రత్యేకత. గతంలో 2014 జాతరలో జయప్రకాష్ అనే కళాకారుడు ప్రసాదాలతో అమ్మవారి రూపాన్ని రూపొందించి అందరినీ అబ్బురపరచగా, సుదీర్ఘ కాలం తర్వాత మళ్ళీ అదే రీతిలో అమ్మవారిని ప్రసాదాలతో కొలువుదీర్చడం విశేషం.

**20 అడుగుల విగ్రహం:**

దాదాపు 20 అడుగుల ఎత్తులో అత్యంత నైపుణ్యంతో ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దారు. మన సాంప్రదాయ పిండివంటలైన గారెలు, బూరెలు, కాజాలు, జహంగీర్ మరియు మైసూర్ పాక్‌లను విగ్రహ అలంకరణలో ఉపయోగించారు. అలాగే విగ్రహానికి ఉన్న వివిధ ఆభరణాలు మరియు అలంకారాల కోసం ద్రాక్ష పళ్ళు, తెల్లని అన్నం మరియు పులిహోర వంటి పదార్థాలను వాడి అమ్మవారి రూపాన్ని అత్యంత వైభవంగా రూపొందించారు. ఈ వినూత్న అలంకరణను చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

**అన్నప్రసాద వితరణ:**

ఈ విశేష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, బొలిశెట్టి రాజేష్, జాతర నిర్వాహకులు శ్రీరంగం అంజి కలిసి ఉదయం 10 గంటలకే ప్రారంభించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ప్రసాదాలతో తయారైన అమ్మవారిని దర్శించుకుని, ఆ ప్రసాదాన్ని స్వీకరించడం తమ అదృష్టమని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. జాతర కమిటీ సభ్యులు ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ ఏర్పాట్లు చేశారు.

# తిరుమలరెడ్డిపల్లె శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు





**విజేత రామసముద్రం :** అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో కొలువైన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో స్వామివార్ల కు శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వి కె రాజు ఉదయం మూలవర్లకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, పలు రకాల పుష్పాలతో స్వామి వార్లను అలంకరణ చేసి భక్తులకు దర్శనం బాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.స్వామివారిని దర్శించుకున్న చంద్రారెడ్డి కళావతమ్మ, రవీంద్రారెడ్డి వెంకటరత్నమ్మ,కోగర్ వెంకటరణారెడ్డి కుటుంబ సభ్యులు, రైస్ మిల్ వెంకటరమణారెడ్డి,గిరిజమ్మ,హరినాథ్ విశ్వనాథ్ రెడ్డి, కొండామర్రి దామోదర్ రెడ్డి గౌతమి, గ్రామస్థులు పాల్గొని స్వామినిదర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.రెడ్డివారి కుటుంబ సభ్యులు భక్తులకు పానకం, పెసరపప్పు పంపిణీ చేశారు.

# శ్రీరామ నవమి వేడుకల్లో రఘురామ్





**విజేత, (పెంటపాడు,) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని తాడేపల్లి గూడెం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కో-ఆర్డినేటర్ వడ్డి రఘురామ్ నాయుడు శుక్రవారం మండలంలో పర్యటించి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా పెంటపాడులోని రామాలయాన్ని దర్శించుకున్న ఆయన, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, ఆ శ్రీరాముని కృపా కటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కస్పా పెంటపాడు లోని బైరాగి మఠంలో అత్యంత వైభవంగా జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవానికి హాజరయ్యా రు. ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ప్రతీ ఏటా ఇక్కడ సీతారాముల కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో, కన్నులపండువగా నిర్వహించడం అభినందనీ యమని ఆయన కొనియాడా రు.. కార్యక్రమాల్లో కొప్పుల వెలమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాసు, మండల అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, పార్టీ నాయకులు నల్లిమిల్లి అంజిరెడ్డి, శివ రెడ్డి, కునుకు పుల్లయ్య, కొవ్వూరు విజయభాస్కర్ రెడ్డి, రెడ్డి సూరిబాబు, వింజమూరు శ్రీనివాస్, కర్రి పృథ్వి కుమార్ రెడ్డి, కర్రీ పద్మ గణేష్ రెడ్డి, కలిశెట్టి తాతరావు, బుడి ప్రసాద్, చల్ల కుమారస్వామి, కాకర్ల శ్రీనివాస్, టానేటి అజయ్, ఎంపీటీసీ మార్లపూడి సుబ్బారావు, ఎలిపే గాంధీ, గొర్రెల సతీష్, దత్తు సాయి మరియు వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామాలయాల్లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు







**విజేత మెంటాడ :** శ్రీరామనవమిని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీ.సీతారాముల కళ్యాణము అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన మెంటాడ ముప్పిడి వీధి రామాలయంలో ఉన్న మూలవిరాట్టులైన సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాములకు కడుపేదరాలు అయిన లక్ష్మీ అనే అవ్వ వెండి కిరీటాలను బహుకరించి సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఆశీస్సులు పొందింది. అనంతరం రామాలయం నుండి శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ ఉత్సవ విగ్రహాలను రామదాసులు, మహిళలు, యువత భక్తిశ్రద్ధలతో జైశ్రీరామ్ అని నినాదాలు చేసుకుంటూ పల్లకిలో ఊరేగింపుగా తీసుకొని వచ్చి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరిగింది ఈ కళ్యాణాన్ని దంతులూరి లక్ష్మి పతిరాజు (బుజ్జి బాబు) దంపతులు, పాండ్రంకి సత్యనారాయణ దంపతులు, కోరుకొండ లోకేష్ దంపతులు చే గ్రామ పురోహితులు శ్యాంబాబు శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి మహిళలు, యువత పెద్ద ఎత్తున వచ్చి శ్రీ సీతారాముల కళ్యాణం ని కనులు పండుగ గా తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ సీతారాముల ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్ద మాజీ సర్పంచ్ డి రంగరాజు, మాజీ సర్పంచ్ పాండ్రంకి సన్యాసిరావు, విశ్రాంత ఉపాధ్యాయులు ముగడ లింగేశ్వరరావు, ఉపాధ్యాయులు మండల విజయకుమార్, నీలాతి అప్పలనాయుడు, గెద్ద ధనంజయ, అరసాడ అప్పారావు మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కల్వకోల్ లో ఘనంగా సీతారాముల కళ్యాణం

గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ, రవి మాదిగ



**విజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కల్వకోలు గ్రామంలో సీతారాముల కల్యాణం వైభోగంగా ఎంతో ఘనంగా నిర్వహించరు, కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కల్వకోలు గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ, రవి పాల్గొనరు, సర్పంచ్ మాట్లాడుతూ సీతారాములు రాష్ట్ర గ్రామ ప్రజలను సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆశీర్వదించాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు ,ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హనుమాన్ టెంపుల్ అధ్యక్షులు సాయిని జెపాల్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ జనార్దన్ గౌడ్, వార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దలు కాసాని ఆనంద్ గౌడ్, పెండాల్ నరసింహ, చెన్నయ్య, వెంకటేష్, రమేష్, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు,

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన బైకాడి హరికకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కు రూపంలో విడుదలైన పదమూడు వేల రూపాయల చెక్కును హరిక తండ్రి కిష్టయ్యకు మండల మాజీ ఎంపీపీ పాండు గౌడ్ సర్పంచ్ భవాని బాలకిషన్, ఉప సర్పంచ్ సుధాకర్ అందజేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు కుమారి కర్ణాకర్, వార్డు సభ్యుడు లక్ష్మణ్ గౌడ్, చిన్నబోయిన మల్లేష్, మేకల శ్రీనివాస్, నాయకులు మహేష్ పాల్గొన్నారు.

# కల్యాణోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ,ఆర్టిఐ కమిషనర్



**విజేత తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమల వెంకటేశం, దేవాలయ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్, పెండెం శ్రీనివాస్, ఎలగల రాజయ్య ,ఆకుల దేవయ్య, ఆగ చారి, కట్కూరి వెంకటేష్, కందుకూరి బాలరాజ్, బొల్లారం జగదీష్, కందుకూరి లక్ష్మణ్ ,ఆకుల వెంకటేష్, పాముల రాజు గౌడ్,,గుండెబోయిన బలరాం ,అరిగే మైపాల్,ఆకుల సైదులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# మానవత్వం చాటిన మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు





**విజేత చంగిస్ ఖాన్ పేట :** ఎడ్లపాడు మండలం చంగిస్ ఖాన్ పేట గ్రామ మాజీ అధ్యక్షులు ఆంజనేయులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు... చెంగిస్ ఖాన్ పేట - సంక్రాంతిపాడు గ్రామాల మధ్య అటుగా వెళుతున్న ప్రత్తిపాటి పుల్లారావు ప్రమాదానికి గురి అయిన వ్యక్తులను గమనించి వారి దగ్గరకు వెళ్ళి వారు ఆంజనేయులు అని గుర్తించి తక్షణమే హాస్పటల్ కి తన సొంత వెహికల్ ద్వారా హాస్పటల్ కి పంపించడం జరిగింది.వెనువెంటనే హాస్పటల్ డాక్టర్ తో మాట్లాడి త్వర త్వరగా వైద్యం అందించాలని మాట్లాడి వారి కుటుంబ సభ్యులకు తెలియపరచి డాక్టర్ కి ఆంజనేయులు పై ప్రత్యేక దృష్టి పెట్టి వైద్యం అందించాలని,వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి నేను ఉన్నాను అని హామీ ఇచ్చి మాట్లాడిన మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి





**విజేత: పెద్ద శంకరంపేట్:** శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకుని పెద్ద శంకరంపేట రామాలయంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో ప్రత్యేకంగా అలంకరించిన పూల పందిరిలో సీతారాముల కళ్యాణం కనుల పండుగగా నిర్వహించారు. పలువురు గ్రామ పెద్దలు పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెలు, ఒడిబియ్యం తదితర సామాగ్రినీ సమర్పించారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కళ్యాణ మహోత్సవానికి హాజరై పట్టు వస్త్రాలు సమర్పించి ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు శాలువాతో ఘనంగా సన్మానించారు.అధిక సంఖ్యలో మహిళలు యువకులు ,గ్రామస్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు, పేట సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, గ్రామ పెద్దలు, నాయకులు సురేందర్ రెడ్డి, రాయిని మధు,నార గౌడ్, మురళి పంతులు, వేణు గౌడ్,సుభాష్ గౌడ్, దాచాసంగమేశ్వర్, గంగారెడ్డి ,రాజన్ గౌడ్, కందుకూరి రవీందర్, అన్నారం సత్యనారాయణ, రాగం సిద్దు , శ్రీనివాస్ , సీతారామారావు దేశ్పాండే, అధిక సంఖ్యలో మహిళలు ,యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్లాబ్ నిర్మాణ దశకు చేరుకున్న ఆదర్శనగర్ నూతన గ్రామపంచాయితీ భవనం




**విజేత మామడ:** మండలం లోని ఆదర్శనగర్ గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయితీ భవనానికి శుక్రవారం రోజున స్లాబ్ వేయడం జరిగింది.మాజీ సర్పంచ్ కొరిపెల్లి శ్రీకాంత్ రెడ్డి తో పాటు తాజా సర్పంచ్ బర్కుంట లక్ష్మీ, ఉప సర్పంచ్ కొరిపెల్లి రమణారెడ్డిలు పూజా కార్యక్రమం నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. వారితో పాటు వార్డ్ మెంబర్లు కొరిపల్లి నితిన్ రెడ్డి, బర్కుంట నాగేష్, కొక్కుల రాజలింగం,బర్కుంట ముత్యం,పుట్టల సాయన్న మరియు గ్రామ ప్రజలు ప్రశాంత్ నాయకులు గ్రామ నాయకులు ముద్దం ముత్యంరెడ్డి,సుధాకర్ రెడ్డి రమేష్ రెడ్డి,మధుకర్ రెడ్డి,సుంకరి ముత్యం మాజీ ఉపసర్పంచ్ మంచి పోసెట్టి తదితరులున్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి: కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న కె ఎల్ ఆర్





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ డివిజన్లు నాదర్ గుల్, బడంగ్ పేట, మీర్పేట్, జిల్లెలగూడ, ఆర్కేపురం, సరూర్ నగర్, డాక్టర్స్ కాలనీ డివిజన్లల్లో విస్తృతంగా పర్యటించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అంగరంగ వైభవంగా. సాగిన కల్యాణ వేడుకలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు, ప్రజలందరూ సుఖ శాంతులు, అష్టైశ్వర్యములు, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకున్నారు. హిందూ బంధువులందరూ కాలనీలు, గ్రామాల్లో కలిసి మెలిసి శ్రీరామ నవమి జరుపుకోవటం సంతోషంగా ఉందని కేఎల్ఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తూలేకలాన్ లో ఘనంగా శ్రీసీతారాముల కళ్యాణం



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ (పెత్తుల్ల) గ్రామంలో పురోయితులు రాము, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో రామాలయంలో శుక్రవారం శ్రీరామ నవమిని పురస్కరించుకొని అంగరంగా వైభావంగా శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా కోడూరి రమేష్ మాట్లాడుతూ... శ్రీరామనవమి పర్వదినం మనకు ధర్మం, నీతి, సత్యం మార్గంలో నడిచేలా ప్రేరణనిస్తుందని తెలిపారు. శ్రీరాముడు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజంలో మంచి విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సీతారాముల ఆశీస్సులతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోడూరి రమేష్, బత్తుల రాంరెడ్డి, శేషంక్ రెడ్డి, కిషనరెడ్డి, కృష్ణ, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, కన్నారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, మహేందర్, రాంచెంద్ర శంకర్ బుగ్గరాములు, చింటురెడ్డి, కిరణ్, శ్రీశైలం, నర్సింహా, దాసు రెడ్డి, తిరుమల రెడ్డి, శంకర్ శివ, బుగ్గరాములు, విష్ణువర్ధన్ రెడ్డి, విజయ్, వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కోళ్ల పడకల్ లో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల పరిధిలోని కోళ్ల పడకల్ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సాంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వేడుకలో భాగంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి, అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు. గ్రామంలోని శాంతి, సౌభ్రాతృత్వం, శ్రేయస్సు కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ ఆవుల మల్లేష్, మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి, సంగెం భాస్కర్ గౌడ్, బండ బిక్షపతి, ఎర్ర పాండు, జాల కృష్ణ తదితరులు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించి, సామూహికంగా భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# రాబోయే 24 గంటల్లో అకాల వర్ష సూచన రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశం



**విజేత, మాసాయిపేట :** రాబోయే 24 గంటల వ్యవధిలో వాతావరణంలో చోటుచేసుకున్న అసమతుల్యత కారణంగా జిల్లావ్యాప్తంగా ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన పడే అవకాశం ఉందని, రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గారు ఒక ప్రకటనలో కోరారు.వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం.. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ మరియు కామారెడ్డి జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన కురిసే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**రైతులకు కీలక సూచనలు:**

వరి లేదా ఇతర పంటలను కోయాలని భావించే రైతులు, ప్రస్తుత వాతావరణ పరిస్థితిని దృష్ట్యా తమ నిర్ణయాన్ని రెండు రోజుల పాటు వాయిదా వేసుకోవాలి.ఇప్పటికే పంట కోసి కల్లాల్లో ఆరబెట్టాలి రోడ్లపై ఆరబెట్టకూడదు వర్షానికి తడవకుండా టార్పాలిన్ కవర్లతో భద్రపరుచుకోవాలి.ఏవైనా అత్యవసర పరిస్థితులు లేదా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత మండల వ్యవసాయ అధికారులు లేదా జిల్లా వ్యవసాయ శాఖాధికారులను సంప్రదించి సలహాలు పొందాలి. సురక్షిత ప్రాంతాలు: పిడుగులు పడే అవకాశం ఉన్నందున వర్షం పడే సమయంలో రైతులు, కూలీలు చెట్ల కింద లేదా విద్యుత్ స్తంభాల దగ్గర ఆశ్రయం పొందరాదని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ శాఖ మరియు మండల అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ రైతులకు అవసరమైన మార్గదర్శకాలను అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యాల వేళ రైతులు ధైర్యంగా ఉండి, ముందస్తు జాగ్రత్తలు పాటించి నష్టాన్ని తగ్గించుకోవాలని ఆమె కోరారు.

# పొన్కల్ లో చలివేంద్రం ఏర్పాటు



**విజేత మామడ:** మండలంలోని పొన్కల్ గ్రామ అంగడిబజార్ సెంటర్లో శుక్రవారం రోజున స్వర్గీయ అల్లాడి లక్ష్మి,రాములు జ్ఞాపకార్థంగా ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శుక్రవారం సర్పంచ్ చిట్యాల లక్ష్మీ రాజారెడ్డి ప్రారంభించారు.రోజు చుట్టుప్రక్క గ్రామాల నుండి వచ్చిపోయే బాటసారులకోసం ఎండలు ముదురుతున్న దృష్ట్యా వారి త్రాగునీటి అవసరం కోసం అల్లాడి లక్ష్మి,రాములు కుమారుడు అల్లాడి శ్రీనివాస్ వేసవికాలం ముగిసే వరకు చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో నాయకులు చిట్యాల రాజిరెడ్డి, కొంద్ర రాజారెడ్డి, సుధాకర్ రెడ్డి, నిమ్మ తోట గంగారెడ్డి, ఉమేష్ రెడ్డి,గంగారెడ్డి ,ముత్యంరెడ్డి ,సుదర్శన్, నీలి వెంకట నరసయ్య ,గంగాధర్ గౌడ్ ,మల్లేష్ గౌడ్ ,నందు, గంగన్న రాజన్న వి డి సి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వప్నలోక్ లో ఘనంగా సీతారామ కల్యాణం



**విజేత,కామారెడ్డి :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్వప్నలోక్ కాలనీలో కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని స్వప్నలోక్ కార్యవర్గం, కాలనీవాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారని ఆలయ అర్చకులు శ్రీహర్ష తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ రామనవమి సందర్భంగా శుక్రవారం ఉదయం ఆలయంలో అఖండ నామము, సుప్రభాతసేవ, మూల విరాట్లకు, ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకం, మంగళస్నానం, సహస్రనామార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ, సాయంత్రం పల్లకీ సేవలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి స్వామి, 11వ వార్డ్ కౌన్సిలర్ రాణి శ్రీనివాస్, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర ఆంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా సీతారాముల కళ్యాణం





**విజేత, ఇబ్రహీంపట్నం :-** శ్రీరామనవమి సందర్భంగా వీరపట్నం నడిగడ్డ ఈశ్వర ఆంజనేయ స్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సురమోని స్వాతి సత్యనారాయణ, ముదిగొండ కృష్ణవేణి అజయ్ లు కళ్యాణ కర్తలుగా కుటుంబ సభ్యులతో కలసి కళ్యాణం జరిపించారు. ఈ కళ్యాణం మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఇబ్రహీంపట్నం సగర ఉప్పర సంఘం ఆధ్వర్యంలో అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు, సీఐ మహేందర్, ఎస్సై చందర్, మున్సిపల్ కౌన్సిలర్లు ఇందూరి శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్ ఆకుల యాదగిరి, బీజేవైఎం జిల్లా నాయకులు సూరంపల్లి రూపక్ సాగర్, కార్యక్రమం నిర్వాహకులు సూరంపల్లి కాళిదాస్ సాగర్, తాళ్ల వెంకటేష్ గౌడ్, భద్రప్ప, బుగ్గవరపు రమేష్ గుప్తా, సూరంపల్లి హరిదాస్ సాగర్, సత్తిరాజు గౌడ్, వేణుగోపాల్, శంకర్ గుప్తా తోపాటు సుమారు 3 వేలకు పైగా భక్తులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక, నిజామ్స్ ముస్లిం యూత్



**విజేత ఖమ్మం ప్రతినిధి :** మత సామరస్యానికి ప్రతీక గా నిలుస్తున్నారు ఖమ్మం కు చెందిన నిజామ్స్ ముస్లిం యువత.వేసవి కాలంలో లో వస్తున్న శ్రీ రామ నవమి పర్వదిన సందర్భంగా భక్తులు ఇబ్బంది పడకుండా మజ్జిగ పంపిణీ చేసి తమ ఔన్నత్యాన్ని చాటుకుంటున్నారు. ఖమ్మం నగరంలోని నిజాం పేట కు చెందిన నిజామ్స్ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి పండుగ సందర్భంగా కళ్యాణం చూసేందుకు వెళ్లి వస్తున్న భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. జెడ్పీ సెంటర్ నుండి పాత బస్ స్టాండ్ వచ్చి పోయే భక్తులకు నిజం పేట్ మజీద్ మెయిన్ రోడ్ వద్ద మజ్జిగా పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి,వచ్చి పోయే భక్తులకు మజ్జిగ పంపిణీ చేసి,వారి దాహార్తిని తీర్చారు.ఈ తంతును గత 15 ఏళ్లుగా నిర్వహిస్తున్నట్లు నిజామ్స్ ముస్లిం యువత అన్నారు.క్రితం ఏడాది భద్రాచల రాములవారి సన్నిధిలో కూడా మజ్జిగ పంపిణీ చేశామని,సమయాభావం తో ఈ సారి ఖమ్మంలోనే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.భారత దేశంలో నివసిస్తున్న ప్రజలందరూ ఒకే కుటుంబం అని,కుల మతాలకు అతీతంగా అందరం సుఖ శాంతులతో సంతోషంగా జీవించేలా చూడాలని ఆ అల్లాని వేడుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు ఆర్టీసీ బస్సు లో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు సైతం మజ్జిగ పంపిణీ చేశారు.

## ఘనంగా శివంపేటలో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక!

ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించిన సర్పంచ్ వెంకటేశ్వర్ పద్మ దంపతులు!!

వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు ఏర్పాటు!!!





**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధి పురాతన దేవాలయమైన శ్రీ కోదండ రామస్వామి దేవాలయం. కోదండ రామస్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల మధ్య రంగురంగుల పుష్పాలతో అలంకరించిన కళ్యాణ మండపంపై అభిజిత్ లగ్నంలో కల్యాణ వేడుక ప్రారంభించారు. వేద పండితులు శాస్త్రుల పురుషోత్తమ శర్మ, వామన శర్మ రాఘవేంద్ర శర్మ, శ్యామ్ సుందర్ శర్మ మరియు కోదండరామస్వామి దేవాలయ పూజారి చందు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. సుమారుగా 1500 మందికి భక్తుల సౌకర్యార్థం స్థానిక గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, మరియు ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు మరియు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ కమిటీ సభ్యులు సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. కళ్యాణ మహోత్సవ వేడుకకు వచ్చిన భక్తులకు చలువ పందిరి మంచినీటి సౌకర్యం తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, గ్రామ తెరాస అధ్యక్షులు ముదగల లక్ష్మీ నరసయ్య, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మరియు శ్రీకోదండరామస్వామి భక్తులు తదితరులు కల్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

# శ్రీరాముని గొప్పదనాన్ని చాటాలి.తోట సీతా రామలక్ష్మి...





**విజేత,భీమవరం :** భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి భీమవరం పట్టణంలోని 31 వార్డు బలుసుమూడిలోని సీతారామస్వామి దేవాలయం,38 వార్డు లంకపేటలోని సీతారామస్వామి దేవాలయం,14 వార్డు ముత్యంవారితోట శ్రీరామనవమీ ఉత్సవాలలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలోనూ, ధర్మ పరిరక్షణలోనూ అత్యంత విశిష్టమైన పర్వదినం శ్రీరామ నవమని శ్రీరాముని గొప్పతనాన్ని చాటుతూ ఆయన చూపిన ధర్మ మార్గంలో పయనించాలన్నారు. సమాజంలో నైతిక విలువలు పెరగాలంటే రాముడి ఆశయాలే మార్గదర్శకమని శ్రీరామనవమి పవిత్రదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పులూరి చంద్రశేఖర్ ఎండి షబీనా భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము చల్లబోయిన గోవింద్ తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల నాగబాబు తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ టిడిపి నాయకులు వీరమల్లు వెంకటరమణ బొల్లా రాంబాబు యండ వెంకటసత్యవతి మావుళ్ళు చల్లబోయిన వెంకటసుబ్బారావు పాలా శ్రీరామదాసు విజ్జురోతు రాఘవులు నేదునూరి గంగాధర్ తిలక్ చెరుకు తిరుపతిరావు యలమంచిలి శ్రీనివాస్ చల్లబోయిన్ కిరణ్ చల్లబోయిన జయరాజ్ ఎండి ఫిరోజ్ చినిమిల్లి కృష్ణ ముద్దుల మావుళ్ళయ్య మద్దుల మూర్తి తదితర నాయకులు పాల్గొన్నారు.

# బౌరంపేట్ లో వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

## భక్తి శ్రద్ధలతో ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం



**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ ప్రాంతంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ధర్మానికి ప్రతీకగా నిలిచిన శ్రీరాముని కల్యాణ వేడుకలను భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దివ్య కల్యాణాన్ని తిలకించారు. ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది. ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి, శ్రీ సీతారాముల ఆశీస్సులు కోరుకున్నారు.ఈ కార్యక్రమానికి దుండిగల్ మున్సిపల్ మాజీ చైర్మన్ శంభిపూర్ కృష్ణవేణి కృష్ణ, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీతో పాటు పరిసర కమ్యూనిటీల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని భక్తులతో కలిసి పూజలు చేశారు.భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో భక్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శ్రీరాముని ఆచరణ, నిజాయితీ, ధర్మపాలన ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో ధర్మం నిలవాలంటే శ్రీరాముని మార్గాన్ని అనుసరించడం అత్యంత అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, మహిళలు, భక్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పలుచోట్ల శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి







నేలకొండపల్లి భక్త రామదాసు ధ్యాన మందిరంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి హాజరై, పలుచోట్ల అన్నదానం కార్యక్రమాలు ప్రారంభించిన రామ సహాయం

పాల్గొన్న మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, తదితర నాయకులు

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** శ్రీరామనవమి సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జిల్లాలో పలు ప్రాంతాల్లో శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో పాల్గొని భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు. ఖమ్మం నగరంలో శ్రీనగర్ కాలనీ 7, 18 డివిజన్లలో, సాయి గణేష్ నగర్‌లలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి హాజరై పూజల్లో పాల్గొన్నారు. నేలకొండపల్లిలోని ప్రసిద్ధ భక్త రామదాసు ధ్యాన మందిరంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని సీతారాములకు మంగళ హారతులుసమర్పించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించగా, ఎంపీ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని అందజేశారు. పిల్లలు, మహిళలు, వృద్ధులతో మమేకమై వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు, నాచేపల్లి, మంగాపురం గ్రామాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని, అన్నదానాలు ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ**

భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇటువంటి పండుగలు సమాజంలో ఐక్యత, భక్తి భావాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. **రెండు కుటుంబాలకు ఎంపీ పరామర్శ**

నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావుకు ఇటీవల మోకాలి ఆపరేషన్ జరగగా--ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం వివరాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాకా శ్రీనాథ్ తండ్రి వాకా రంగయ్య ఇటీవల మరణించగా.. ఎంపీ వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిన అనిత, కార్పొరేటర్ నీరజ, కౌన్సిలర్ వెంకటరెడ్డి, మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, కొప్పుల చంద్రశేఖర్, నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, బొడ్డు బొందయ్య, టీపీసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, విప్లవ్, ఎనగండ్ల నాగేశ్వరరావు, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ, అయోధ్య, నాగ ప్రసాద్, పలువురు సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేబర్తి లో కన్నుల పండుగగా సీతారామ కళ్యాణ మహోత్సవం

గ్రామంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ

రామనామ స్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి గ్రామంలో శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో హనుమాన్ భక్తబృందం, గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ సీతారామ కళ్యాణం వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా పురోహితులు రాధాపతి శర్మ మాట్లాడుతూ రామ నామమే శాశ్వతమని రామ నామం పలికినా,లికించిన పుణ్యం లభిస్తుందని, శ్రీరామనవమి సందర్భంగా లోక కల్యాణం కోసం గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాములు కల్యాణనికి పట్టు వస్త్రాలు అందించిన ఉమ్మడి జిల్లా సేవ సమితి బాద్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్



**విజేత, గణపురం:** గణపురం మండలం ధర్మారావుపేట లో శ్రీ రామ నవమి వేడుకలు అంగరంగ వైభవం గా జరిగాయి. ధర్మరావుపేట శివాలయం ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కన్యాదాతలుగా గండు రాణి శ్రీనివాస్ నారగని రమ ఎల్లాస్వామి గౌడ్ కూర్చొనగా అర్చకులు లంక రాజేశ్వర్ రావు శర్మ కిషన్ శర్మ లు వెదమంత్రాలతో కల్యాణ క్రతువు జరిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్, కమిటీ అధ్యక్షులు బాపని సాంబయ్య, శ్రీ రామదాసు సేవ సమితి అధ్యక్షులు బెనికి రాజేందర్ ,శ్రీ రామదాసు భజన మండలి అధ్యక్షులు ఆకుల దామోదర్, కమిటీ ఉపాధ్యక్షులు తిప్పని విష్ణు, ఆకుల రాజు, రౌతు అశోక్, రవి ఆరెందల శంకరయ్య గంపల కుమార్ పాలక వర్గ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కమనీయంగా సామూహిక శ్రీ సీతారాముల కళ్యాణం

8మంది జంటలతో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం

శ్రీరామనవమి పర్వదినంతో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు





**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం రోజు అట్టహాసంగా నిర్వహించారు.8మంది జంటలు శ్యాంసుందర్ అరుణ దంపతులు,నర్సింలు గౌడ్ బాలమణి దంపతులు,వెంకటేష్ అరుణ దంపతులు,దొడ్డాచారి నిహారిక దంపతులు,మహేష్ గౌడ్ సరిత దంపతులు,రవీందర్ స్వప్న దంపతులు,మల్లికార్జున్ నవ్యశ్రీ దంపతులు,ప్రవీణ్ కుమార్ గౌడ్ దివ్య దంపతులు ఆధ్వర్యంలో శ్రీరామనవమి పర్వదినాన సామూహిక శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారనములతో అంగరంగ వైభవంగా జరిగింది.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కనుల పండుగగా వీక్షించారు.శ్రీరామ్ జై రామ్ జై జై రామ్ అంటూ నినాదాలతో పాములపర్తిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి,అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అనీష్ త్రిపాటి,ఆలయ వ్యవస్థాపకులు శబ్నవీసు హనుమంతరావు,మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ భవాని బాలకిషన్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్,బేతి వెంకట్ రెడ్డి,అర్థం లక్ష్మణ్,బెల్దె కృష్ణమూర్తి,బెల్దె అశోక్,శేఖర్,రమేష్,ఆంజనేయులు,బేతి కిష్ట రెడ్డి,స్వామి గౌడ్,ఉప్పరి నర్సింగరావు,బేతి మధుసూదన్ రెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి,తలకోక్కుల రాములు,ప్రభాకర్,షాదుల్లా గౌడ్,ఏడెల్లీ మల్లేశం,వార్డు సభ్యులు మ్యాకల శ్రీనివాస్,చిన్నబోయిని మల్లేష్,తాడూరి లక్ష్మణ్ గౌడ్,నిరుడి రాజు,పాములపర్తి కరుణాకర్,గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# దళిత మాజీ ఎంపీపీ లింగప్ప పై హత్యయత్నం

### దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక






**విజేత కృష్ణ :** కృష్ణ మండల పరిధిలో చేగుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ లింగప్ప పై కులం పేరుతో దూషిస్తూ రాళ్లతో కొట్టి తల పగలగొట్టి, అడ్డువచ్చిన ఆయన భార్య పెద్ద శాంతమ్మను కాళ్లతో తన్ని, కొడుకు మోహన్ కుమార్ ను దాడి చేసి రక్త గాయాల పాలు చేసిన అదే గ్రామానికి చెందిన సంజీవరెడ్డి గౌడ, బసవరాజప్ప గౌడ లను వెంటనే అరెస్ట్ చేయాలని దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక నుండి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు లింగప్ప ఇంటి ముందు గ్రామ సర్పంచ్ కొడుకు సంజీవరెడ్డి గౌడ ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేయడంలో భాగంగా గుంతలు తవ్వుతున్న సందర్భంలో నా ఇంటి ముందు స్తంభం పాతడం ద్వారా వచ్చిపోయే వాహనాలకు ఇబ్బంది అవుతుంది కావున కొంత దూరంలో ఐమాక్స్ లైట్ల కోసం గుంతలు తొవ్వండి అని లింగప్ప చెప్పడం తో లింగప్ప పై దాడి చేసి కులం పేరుతో దూషించి రాళ్లతో తల పగలగొట్టి అడ్డువచ్చిన ఆయన కొడుకును భార్యను విపరీతంగా కొట్టడం ను వారు తీవ్రంగా ఖండించారు ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ఈ విషయంలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రక్తస్రావంతో ఉన్న లింగప్ప ధవాఖాన వెళ్లడానికి కారులో బయలుదేరగా కారును అడ్డగించి కారుపై రాళ్లతో విపరీతంగా దాడి చేసి కారు అద్దాలను పగలగొట్టి కారు వెంబడి సైకిల్ మోటార్లతో వెంబడించి వెంబడించి లింగప్పను హత్య చేయడానికి ప్రయత్నం చేయడం జరిగింది అని దళితుడు ప్రశ్నిస్తే న్యాయం కోరితే ఇలాగే దాడులు చేస్తామని తెలియజెప్పే సంకేతాన్ని తెలియచెప్పడానికి భాగంగా లింగప్ప పై దాడి చేశారని ఈ దాడిని, ఈ హత్యయత్నాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు దళితులు ముక్తకంఠంతో ఖండించాలని వారు ఒక ప్రకటనలో కోరారు లింగప్ప పై దాడి చేసి హత్యాయత్నం చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని పరిస్థితిని బట్టి చూస్తే లింగప పై మళ్ళీ దాడి చేసే ప్రయత్నాలను కొనసాగించే అవకాశాలు ఉన్నాయని అందుకు దళిత లింగప్పకు రక్షణ కల్పించాలని, నిందితులను అరెస్ట్ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు డి చంద్రశేఖర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, దళిత నాయకులు జీర్గల నాగేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లాలో మిన్నంటిన రామనామ స్మరణ



సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న బిజెపి నేతలు

### ధర్మ పరిరక్షణే లక్ష్యంగా అడుగులు వేయాలి.

### బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపు





**విజేత ఖమ్మం ప్రతినిధి :** మర్యాద పురుషోత్తముడు శ్రీరామచంద్రుని జన్మదినం మరియు సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, కనులపండువగా జరిగాయి. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా జరిగిన ఈ వేడుకల్లో భాగంగా ఆయన తొలుత ఖానాపురం హవేలిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇందిరా నగర్ రామాలయాన్ని దర్శించి స్వామివారి ఆశీస్సులు అందుకున్న ఆయన, అక్కడ జరుగుతున్న వేడుకలను పర్యవేక్షించి భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా అనంతారం గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం భక్తుల జయజయధ్వానాల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న నెల్లూరు కోటేశ్వరరావు ప్రత్యేక హారతులను భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా వేడుకలను నిర్వహిస్తున్న శ్రీరామనవమి కమిటీ సభ్యులను, హిందూ బంధువులను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. రామరాజ్య స్థాపన లక్ష్యంగా, ధర్మ పరిరక్షణ దిశగా అడుగులు వేస్తున్న ప్రతి ఒక్కరి కృషి ఎంతో గొప్పదని ఆయన కొనియాడారు. హైదరాబాద్ కేంద్రంగా భారతీయ ధర్మాన్ని, సంస్కృతిని ముందుకు తీసుకుపోవడంలో అహర్నిశలు శ్రమిస్తున్న కమిటీ సభ్యుల కృషిని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించి వారిని ప్రశంసించారు. జిల్లా ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీరాముడి ఆశీస్సులతో జిల్లాలోని ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా బీజేపీ నాయకులు అల్లిక అంజయ్య, ఆచంటి కోటేశ్వరరావు, వాకదాని రామకృష్ణ కార్యకర్తలు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని రామనామ స్మరణతో జిల్లాను భక్తిమయం చేశారు.

# కన్నుల పండగగా శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి కళ్యాణం



కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా జరిగింది. వేద పండితులు ఆలయ అర్చకులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలచార్యులు, దూర్వాసాచార్యులు శ్రీనివాసచార్యులు,సముద్రాల సంపత్ చార్యులు, కళ్యాణ మహోత్సవ క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభించిన అనంతరం ధ్వజారోహణం గరుడ ముద్దలు ఎగరవేయడం, ఎదుర్కోలు, బేరి పూజ, దేవతా ఆహ్వానం కళ్యాణ ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మకర్తలు జంగిలి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు దంపతుల పక్షాన రాజేందర్ శ్రీకళా దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆర్టిఏ తాళ్లపల్లి రాజన్న గౌడ్ కిరణ్మయి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను బహూకరించారు. శ్రీరామనవమి సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వారిని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ పక్షాన శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. కళ్యాణ ఉత్సవం అనంతరం గణపురం మండల కేంద్రానికి చెందిన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్, వారి సోదరులు, శివ గౌడ్, తిరుపతి గౌడ్ లు వారి తల్లిదండ్రులైన దూలం ఆగమ్మ, వెంకటయ్య దంపతుల జ్ఞాపకార్థం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

## బిచ్కుందలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

### ఉదయం పట్టు వస్త్రాల సమర్పణ, మధ్యాహ్నం మహా అన్నదానం, సాయంత్రం శోభయాత్రలో పాల్గొన్న భక్తులు





**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా, అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తి భావాలతో నిండిన ఈ వేడుకల్లో బిచ్కుంద గ్రామం పండగ వాతావరణంలో మునిగిపోయింది. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు శ్రీరామనవమి పవిత్ర వేడుకల్లో పాల్గొని తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ఉదయం భాజా భజంత్రీలతో, ఊరేగింపుతో శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మధ్యాహ్నం భజన, మంగళ వాయిద్యాలు, హరినామ స్మరణలతో వేద పండితుల మధ్య సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీత సమేత శ్రీరాముల వారి విగ్రహాలు పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. శ్రీరాముని జై జై కారాలతో ఊరంతా మార్మోగించారు. ఈ విధంగా బిచ్కుందలో ఘనంగా శ్రీరామ నవమి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద పట్టణ ప్రజలు, మహిళలు, యువకులు, వృద్ధులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, అధికారులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## పాపన్నపేటలోఅంగరంగ వైభవంగా సీతారాముల వారి కల్యాణోత్సవం

### ఏడుపాయల ఆలయం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు









**విజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేట సంస్థానాధీశుల కోటలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ ఏడుపాయల వనదుర్గాభవాని మాత అమ్మవారి ఆలయం తరపున ఆలయ సిబ్బంది, అర్చకులతో కలసి వచ్చి సీతారాముల వారికి పట్టువస్త్రాలు,తలంబ్రాలను సమర్పించారు.ఆలయ అర్చకులు చెరువుపల్లి విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణ పండితుల మధ్య సీతా రాముల వారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏడుపాయల ఆలయం నుండి జూనియర్ అసిస్టెంట్ సూర్య శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు శంకర్ శర్మ తదితర సిబ్బంది హాజరయ్యారు. వీరికి దేవాలయ అర్చకులు, సర్పంచ్ పావణి నరేందర్ గౌడ్, ఉత్సవ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని, సీతారాముల వారి కల్యాణోత్సవం తిలకించి తీర్థ ప్రసాదాలను, అన్నదాన కార్యక్రమాలను స్వీకరించారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

### రాముడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి

### మైలారం దేవరంపల్లి గ్రామ సర్పంచ్ కె అనంతయ్య



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మండల పరిధిలోని మైలార్ దేవరం పల్లి గ్రామంలో శ్రీ సీత రాముల వారి కల్యాణ మహోత్సవం గ్రామ సర్పంచ్ కె. అనంతయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవశీగా నిర్వహించారు.ఈ లోక కల్యాణ ద్వారా దేశ ప్రజలు హిందూ సోదరులు, ఐకమత్యంగా ఉండి శ్రీ రామ చంద్ర ప్రభు చూపిన సనాతన దర్మం, హిందూ ధర్మం గొప్పది అని ప్రపంచం మొత్తం మన సాంస్రృతి, సంప్రదాయం వైపు చూస్తుందాని గ్రామ ప్రజలకు చూచించారు. శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని తెలిపారు. శ్రీరాముడు అన్నగా, భర్తగా, కండ్రిగ, రాజుగా అందరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు.అందరు శ్రీ రామని అదర్శశీగా తీసుకొవాలని అన్నారు. అనంతరం అన్న ప్రసాదం వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, హిందూ ఉత్సవా కమిటీ సభ్యులు. మాజీ సర్పంచ్. తిరుపతి రెడ్డి, దయాకర్ రెడ్డి మహిపాల్ రెడ్డి, సామల రాఘవేందర్ రెడ్డి, బస్వాలింగ,ఎస్.అశోక్, దినేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య పై బోరు మరమ్మత్తుల చర్యలు

### గ్రామ సర్పంచ్ సునీత రంగారెడ్డి



**విజేత తాండూరు :** బషీరాబాద్ మండలం గంగ్వార్ గ్రామపంచాయతీ లో వేసవినీ దృష్టిలో పెట్టుకొని గ్రామంలోని ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ముందస్తుగా ప్రత్యేక దృష్టి వహించి చర్యలు చేపట్టమని గ్రామ సర్పంచ్ సునీత రంగారెడ్డి,గురువారం గ్రామంలో బోరు మనమత్తులు చేసి గ్రామ నీటి సమస్య లేకుండా వేసవి కాలం ముందు జాగ్రత్తగా చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మి భీమ్ రెడ్డి రవి, గోపాల్ రెడ్డి పి.బిన్ రెడ్డి గ్రామస్తులు పెద్దలు యువకులు అందరూ పాల్గొని గ్రామ సర్పంచ్ సున్నిత రంగ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

## బిఆర్ఎస్ నాయకులు పుల్లూరి మోహన్ రావు, పుష్పలత దంపతుల చేతుల మీదుగా శ్రీ సీతారామస్వామి కళ్యాణానికి వస్త్రాల సమర్పణ



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి 15వ వార్డు టేకులబస్తీ రామాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్రాల మధ్య స్వామివారి కళ్యాణం ఎంతో వైభవంగా జరిగింది ఈ సందర్భంగా బీ ఆర్ఎస్ నాయకులు పుల్లూరి మోహన్ రావు పుష్పలత దంపతులు పరమ భక్తితో స్వామివారికి పవిత్ర వస్త్రాలను సమర్పించారు. వారి ఈ సేవను అక్కడికి వచ్చిన భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ సీతారాముల దివ్య ఆశీస్సులు పొందారు మొత్తం ఆలయ ప్రాంగణం భక్తి భావంతో మార్మోగిపోయింది అలాగే టేకులబస్తీ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించడం జరిగింది.


## శ్రీరామ నవమి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం



**విజేత కృష్ణ :** కృష్ణ మండలకేంద్రంలో గుడెబాల్లూరు గ్రామ మారుతీనగర్ లో శ్రీ అభయఆంజనేయ స్వామి దేవాలయం లో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ధర్మానికి ప్రతీకగా నిలిచిన శ్రీరాముని కల్యాణ వేడుకలను భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దివ్య కల్యాణాన్ని తిలకించారు. ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది. ప్రత్యేక పూజలు, నిర్వహించి, శ్రీ సీతారాముల దర్శనం చేసుకున్నారు ఈ కార్యక్రమానికి మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులకు అన్నప్రసాదం స్వికరించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, మహిళలు, భక్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీరామ నవమి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే

### గడ్డం వినోద్



**విజేత బెల్లంపల్లి :** వెంకటస్వామి శ్రీరామ నవమి సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని కోదండ రామాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే తన సతీమణి రమాదేవి కలిసి స్వామివారిని దర్శించుకుని, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని ప్రత్యక్షంగా వీక్షిస్తూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేసి, ప్రజలందరూ సుఖశాంతులతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. అలాగే కార్యక్రమానికి విచ్చేసిన భక్తులను అభివాదం చేసి, వారితో ఆత్మీయంగా మాట్లాడారు. చివరగా ప్రజలందరికీ శ్రీరామ నవమి శు భాకాంక్షలు తెలిపారు.పాల్గొన్నవారు రామాలయ చైర్మన్ బండి రాము రజిత దంపతులు, మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీరాముని స్పూర్తితో జీవితం పావనం అవ్వాలి

మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి కావలి దశరథ







**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి కావలి దశరథ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది . కావలి దశరథ మాట్లాడుతూ..ఒక కొడుకుగా, సోదరుడిగా, భర్తగా, తండ్రిగా, స్నేహితుడిగా,రాజు గా శ్రీ రామ చరితం అన్ని విధాలా ఆదర్శ ప్రాయం. ఆమహనీయుడి జీవితం మన జీవన గమనానికి తారక మంత్రం ! ధర్మం నిలిచిన చోటే శ్రీరాముడు మన హృదయం ఆయన ఆలయం కావాలి.సత్యం నడిచిన ప్రతి మార్గం శ్రీరాముడిదే ఆ మార్గంలో నడిచే మన జీవితం పవిత్రం కావాలి.మనసులో ధర్మం వెలిగితే ప్రతి శ్వాసలో శ్రీరాముడు అదే నిజమైన రామనవమి ఉత్సవం.భక్తి అనేది కేవలం ప్రార్థన కాదు అది జీవితం నడిపే మార్గదర్శి.ఇంటి లో శాంతి, మాటలో నిజాయితీ, హృదయంలో విశ్వాసం ఇవే శ్రీరాముని ఆశీర్వాదాల రూపాలు. ప్రతి మనసులో రాముడు నివసిస్తే ప్రతి రోజు శ్రీరామ నవమి అవుతుంది బంగారం. లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనది. తర తరాలకు ఆదర్శనీయమైనది... సీతారాముల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని, ఆ దివ్యమూర్తులను ప్రార్థిస్తూ... గ్రామంలో ఉన్న సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకకు విచ్చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు,

# శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**విజేత మహేశ్వరం బీ** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం కొలనుగూడ గ్రామం పెద్దల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించరు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ..ఒక కొడుకుగా, సోదరుడిగా, భర్తగా, తండ్రిగా, స్నేహితుడిగా,రాజు గా శ్రీ రామ చరితం అన్ని విధాలా ఆదర్శ ప్రాయం. ఆమహనీయుడి జీవితం మన జీవన గమనానికి తారక మంత్రం ! ధర్మం నిలిచిన చోటే శ్రీరాముడు మన హృదయం ఆయన ఆలయం కావాలి.సత్యం నడిచిన ప్రతి మార్గం శ్రీరాముడిదే ఆ మార్గంలో నడిచే మన జీవితం పవిత్రం కావాలి.మనసులో ధర్మం వెలిగితే ప్రతి శ్వాసలో శ్రీరాముడు అదే నిజమైన రామనవమి ఉత్సవం.భక్తి అనేది కేవలం ప్రార్థన కాదు అది జీవితం నడిపే మార్గదర్శి.ఇంటి లో శాంతి, మాటలో నిజాయితీ, హృదయంలో విశ్వాసం ఇవే శ్రీరాముని ఆశీర్వాదాల రూపాలు. ప్రతి మనసులో రాముడు నివసిస్తే ప్రతి రోజు శ్రీరామ నవమి అవుతుంది బంగారం. లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనది. తర తరాలకు ఆదర్శనీయమైనది... సీతారాముల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని, ఆ దివ్యమూర్తులను ప్రార్థిస్తూ... గ్రామంలో ఉన్న సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మరియు మాజీ సర్పంచు మాజీ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకకు చేసిన భక్తులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు,

# ఘనంగా సీతారాముల కళ్యాణం. మహోత్సవ వేడుకలు



**విజేత, చింతలపాలెం :** చింతలపాలెం మండల పరిధిలోని శోభనాద్రి గూడెం గ్రామంలో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం జరిగింది. శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో రామనామ స్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో కళ్యాణ నిర్వహకులు గ్రామ సర్పంచ్ ఆమేర విజయలక్ష్మి వెంకటేశ్వర్లు. మాజీ సర్పంచ్ దేశనేని హైమావతి రామారావు. ఉప సర్పంచ్ సూరం శెట్టి ధనలక్ష్మి హనుమంతరావు. కిలారి,లోకేష్ నాయుడు మల్లేశ్వరి, దేశినేని వేకానందం విజయలక్ష్మి, ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు తన సొంత ఖర్చులతో కిలారి. లోకేష్ నాయుడు మల్లేశ్వరి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి సందర్భంగా రసూల్ పురాలో దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానం



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** శ్రీరామ నవమి సందర్భంగా వార్డ్-2 రసూల్‌పురా పరిధిలో పలు దేవాలయాల్లో భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు ఆలయాల నుంచి వచ్చిన ఆహ్వానాల మేరకు సీతారామస్వామి కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్న తొకట్ట, న్యూ బోయినపల్లి లోని శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం, రామాలయం ఆలయం, కట్టమైసమ్మ దేవాలయం (కృష్ణా నగర్)ల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్, మాజీ డైరెక్టర్ దేవళ్లపల్లి శ్రీనివాస్, శ్యామ్ రెడ్డి, దేవరాజ్, మహేష్, కుమార్ గౌడ్, ప్రవీణ్, శ్యామ్ నాయీ, నాగేశ్, స్వామి, ఆంజనేయులు, శ్రీను, అడ్వకేట్ రాజేందర్ కుమార్, నర్సింహ, రాజేందర్ అగర్వాల్, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, రాజానంద్, అరవింద్, నగరాజ్, మధు, మున్నా, నిశాంత్, జగన్నాథ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ దొంగల ముఠా గుట్టురట్టు 25 ఖరీదైన ఫోన్లు చేసుకున్నాం

సిసిఎస్ ఇన్స్పెక్టర్, బల్వంత్ రాయ్





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో రద్దీగా ఉండే కూరగాయల మార్కెట్ ప్రాంతాలలో ఖరీదైన సెల్ ఫోన్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను జిల్లా సిసిఎస్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. జిల్లాలో సెల్ ఫోన్ దొంగతనాలను నివారించడానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు జిల్లా సీసీఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్, వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లాలోని వికారాబాద్, బొంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన సెల్ ఫోన్ దొంగతన కేసులపై దర్యాప్తు ప్రారంభించిన సీసీఎస్ బృందం, సీసీటీవీ ఫుటేజ్, టెక్నికల్ ఆధారాలను విశ్లేషించి నిందితుల కదలికలను గుర్తించింది. ఈ క్రమంలో సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను గుర్తించి, కే. రవి అలియాస్ గౌరి (డోన్ మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్)ను అదుపులోకి తీసుకున్నారు.విచారణలో నిందితుడు తనతో పాటు మరో ఐదుగురు పెద్దవారు, ముగ్గురు మైనర్ బాలుర సహాయంతో వికారాబాద్ పోలీస్ స్టేషన్, బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలలో జిల్లాలోని రద్దీ ప్రాంతాలలో దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఈ ముఠా సభ్యులు ఆటోలు, బైక్‌లపై తిరుగుతూ, రద్దీ మార్కెట్‌లలో ఖరీదైన సెల్ ఫోన్‌లను లక్ష్యంగా చేసుకుని, ప్రజలు కూరగాయలు కొనుగోలు చేస్తూ అప్రమత్తంగా లేని సమయంలో మైనర్ బాలురతో దొంగతనాలు చేయించేవారు. అనంతరం సెల్ ఫోన్‌లను వెంటనే ముఠా సభ్యుల మధ్య మార్చుకుంటూ ఆధారాలు లేకుండా చేస్తారని అన్నారు. సిసిఎస్ పోలీసులు, వికారాబాద్ పోలీసులు నిందితులు అద్దెకు తీసుకున్న నివాస ప్రాంతంలో సోదాలు నిర్వహించి, మొత్తం 25 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.ఇట్టి కేసులో నిందితులుగా కే. రవి అలియాస్ గౌరి, బి. మహేష్, ఆకుల కార్తీక్, వడ్డె మురళి, వడ్డె వెంకటేష్, సంపంగి తిరుపతి లను గుర్తించారు. ఈ సందర్భంగా జిల్లా సిసిఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్ మాట్లాడుతూ "రద్దీ ప్రదేశాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఖరీదైన మొబైల్ ఫోన్‌లను జాగ్రత్తగా ఉంచుకోవాలి. ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. సెల్ ఫోన్ దొంగతనాలు చిన్న నేరాలు కావని, వీటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాము. ఈ ముఠా పట్టుబడటంలో కీలకంగా వ్యవహరించిన సిసిఎస్ టీం, వికారాబాద్ పిఎస్ టీం సిబ్బందిని అభినందిస్తున్నాము. ఇట్టి నేరస్థులు అందరూ పాత నేరస్థులే,ఇట్టి వారిపైన వివిధ పోలీస్ స్టేషన్ లలో పలు కేసులు నమోదు అయి ఉన్నాయి అని తెలిపినారు.

**స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ ల వివరాలు.**

వికారాబాద్, బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ లలో చోరీ అయిన సెల్ సెల్ ఫోన్ లతో పాటు సుమారు 3,75,000 రూపాయల విలువ కల్గిన మొత్తం 25 సెల్ ఫోన్ లను రికవరీ చేశామని అన్నారు.ఇట్టి కార్యక్రమం లో వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్ ,సి సి ఎస్ ఎస్.ఐ రమేష్, లు రాజు, రామ కృష్ణ, రవీందర్, రమేష్, ముని రాజ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 25న కొత్త పార్టీ పెడుతున్నా అదే రోజు పార్టీ పేరు ప్రకటిస్తాను

కూతురిపై తండ్రిగా కేసీఆర్ ఆశీస్సులు ఉంటాయి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ రావాలని బలంగా విశ్వసిస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఏప్రిల్ 25న తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభిస్తున్నట్టు అదే రోజు పార్టీ పేరును ప్రకటిస్తానని కవిత నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మీడియా సమావేశంలో వెల్లడించారు. తాను రాజకీయంగా ఎదిగింది ఆశీర్వదించింది నిజామాబాద్ జిల్లా నుంచే నని, అందుకే ఇక్కడి ప్రజల అశీస్సులతో కొత్త పార్టీ ప్రకటన ఆ శ్రీ రాముని అశీస్సులతో ప్రకటించినట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇప్పటి వరకు ఎలాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమం చేయలేదని అన్నారు. రేవంత్ సర్కార్ పంటలు చేతికి వచ్చే సమయంలో రైతు బంధు విడుదల చేస్తే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎందుకు రోడ్డెక్కలేదని ప్రశ్నించారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండి తెలంగాణలో ఎన్ని కొత్త పరిశ్రమలు, ఎన్ని నిధులు తెచ్చారని అన్నారు. మూసి ప్రాజెక్ట్ మీద ఎమ్మెల్సీగా తాను డిపిఆర్ లేదని తొలుత ప్రశ్నించింది తానేనని గుర్తు చేశారు. డిపిఆర్ లేకుండా రాష్ట్ర ప్రభుత్వం డైరక్టుగా బ్యాంకుల అప్పుల కోసం వెలుతుంటే జాతీయ పార్టీలు ఐనా బిజెపి, బిఆర్ఎస్ ఎందుకు ప్రభుత్వ చర్యలను అడ్డుకోలేదని అన్నారు. అందుకే రాష్ట్రంలో ప్రత్యామ్నయ రాజకీయ పార్టీ ఏర్పాటు ఆవశ్యకత ఉందని అన్నారు. బిసిల రిజర్వేషన్ ల కోసం తెలంగాణ జాగృతి ఆందోళనతో దిగివచ్చిన కేంద్రం కుల గణన ప్రకటన చేసిందని గుర్తు చేశారు. తన నాయకత్వంలోనే అసెంబ్లిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు యూనైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో ఆదోళన చేశానని అన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ల చట్టబద్ధత కుడా తన పోరాటాల ఫలం అని అన్నారు. రాష్ట్రంలో మహిళలు, యువత, ఎస్సీ, ఎస్టీ, బీసీల ఐక్యతతో కలిసి బావసారుప్యత కలిగిన వ్యక్తులతో 27 రోజుల పాటు చర్చలు, సమాలోచనలను జరిపి ఏప్రిల్ 25న ఉదయం 8 గంటలకు రాజకీయ పార్టీని మేడ్చల్ జిల్లా మొయినాబాద్ లో ప్రకటిస్తానని అన్నారు. ఇటీవల టెకుమట్ల బాధితుల కోసం ఆమరణ నిరాహార దీక్షకు బీసీఎస్సీఎస్టీ జేఏసీతో ఉద్యమం చేయగా ప్రభుత్వం దిగివచ్చి బాధితులకు ఇండ్లు కట్టించేందుకు ముందుకువచ్చిందని అన్నారు. త్వరలో పెట్టబోయే రాజకీయ పార్టీ ఎజెండా, అశయాలను, పార్టీ పేరును అదే రోజు ప్రకటిస్తాని తెలిపారు. తెలంగాణలో తాను పెట్టబోయే రాజకీయ పార్టీకి తండ్రిగా కేసిఆర్ ఆశీస్సులు తనపై ఉంటాయని అన్నారు. యువత రాజకీయలకు దూరంగా ఉండవద్దని కలిసి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ జాగృతి కి గ్రామ గ్రామాన కార్యకర్తలు ఉన్నారని, రాబోయే రెండున్నర సంవత్సరాలలో కొత్త పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు. ఇప్పటికి చాలా మంది లీడర్లు, ప్రజా ప్రతినిధులు తనతో టచ్ లో ఉన్నప్పటికి తనకు ప్రజా బలం ముఖ్యమని కాన్షీరాం ఆలోచన విధానం మేరకు పార్టీ ఏర్పాటు చేస్తున్నట్టు కల్వకుంట్ల కవిత అన్నారు. ఢిల్లీలో లాబీయింగ్ చేయగలను. గల్లీలో కష్టపడగలను నేను ఎంపీ అయినప్పుడు నిజామాబాద్- పెద్దపల్లి రైల్వే లైన్ పూర్తి చేస్తానని అంటే నవ్వారు. 25 ఏళ్లుగా జరగనిది ఇప్పుడు అవుతుందా అన్నారు. కానీ మూడేళ్లలో నేను ఆ పని చేసి చూపించా అని గుర్తు చేశారు.

# టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు అత్యంత వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం





**విజేత ఖమ్మం ప్రతినిధి :** శ్రీ రామ నవమి సందర్భం గా వీడోస్ కాలనీ లోని టి ఎన్ జి ఓ స్ ఫంక్షన్ హాల్ నందు శ్రీ సీతా రాముల కళ్యాణం మహోత్సవ వేడుక అత్యంత వైభవంగా భరత్ ఆచార్యుల బృందం నిర్వహించారు. వీడోఓ స్ కాలనీ మరియు బ్యాంకు కాలనీ వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సుమారు 7000 ల మంది భక్తుల కు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుంటుపల్లి శ్రీనివాస్ రావు, చెరుకూరి రమేష్, ఏపూరి మధుసూదన్, కామ్రేడ్ వెంకటేశ్వర రావు,భవనాశి కేశవ రావు, పాపారావు, మురళి, సాదినేని శ్రీనివాస్, మిక్కిలినేని శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్పల్లి ఘనంగా మైత్రివనం కాలనీలో సీతారాముల కళ్యాణ మహోత్సవం



**విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్పల్లి మైత్రివనం కాలనీలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కూడా పాల్గొని పూజా కార్యక్రమాల్లో భాగమయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో స్వామివారిని దర్శించుకున్నారు. సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించగా, కాలనీ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఖిల్లా రామాలయ అభివృద్ధి కి కేంద్ర పథకాలు

రూ.10కోట్లతో అభివృద్ధి చేయాలన్నదే నా సంకల్పం

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఖిల్లా రామాలయ అభివృద్ధికి కేంద్ర పథకాలు అందేలా చూస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. శ్రీరామ నవమిని పురస్కరించుకొని శు క్రవారం జిల్లా కేంద్రంలోని ఖిల్లా రామాలయంలో నిర్వహించిన కల్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ...ఆలయ అభివృద్ధి కోసం తాను సంకల్పంతో ఉన్నానని, కేంద్ర సహకారం తీసుకొని 10 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధానంగా ప్రసాద్ స్కీమ్ తో దేశంలోని అనేక ఆలయాలు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయన్నారు. అలాగే ఖిల్లా రామాలయ భూములను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి కలిసికట్టుగా ముందుకెళ్లాలన్నారు. రామాలయానికి రోప్ వే తెచ్చేందుకు కూడా తనవతు ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రామాయణంతో కుటుంబ విలువలు, గౌరవం, భక్తి ప్రాముఖ్యత తెలుస్తుందన్నారు. ప్రధానంగా శ్రీరాముడు ధర్మానికి ప్రతీక...ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఇప్పటికే ఆధ్యాత్మికం వైపు అడుగులు వేస్తోందని, ఎంతో సంతోషించాల్సిన విషయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కల్పే అర్చనా చిరంజీవి,బంటు ప్రీతి ప్రవీణ్, జ్యోతి మురళి, నాయకులు ఇల్లెందుల ప్రభాకర్, మారావార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పర్లపల్లి గ్రామం లో ఘనంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం..

రాముడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి..

సర్పంచ్ జోరుక సదయ్య ఆలయ చైర్మన్ మండ రవీందర్ గౌడ్ ..



**విజేత:మొగుళ్ళపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి గ్రామంలో సర్పంచ్ జోరుక సదయ్య, మరియు చెన్నకేశవ ఆలయ కమిటీ చైర్మన్ మండ రవీందర్ ఆధ్వర్యంలో పురోహితులు శ్రీ పెళ్లి శ్రీనివాస్ చారి, శ్రీపెళ్లి నరేష్ చారి సీతారాములకు కళ్యాణం ఘనంగా చేశారు. ఆలయ ప్రాంగణమంతా జై శ్రీరామ్, జైశ్రీరామ్ అనే నినాదంతో మారుమోగింది. సర్పంచ్ జోరుక సదయ్య మరియు ఆలయ చైర్మన్ మాట్లాడుతూ నూతనంగా గ్రామంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం జరిపించడం ఆనందంగా ఉందని పార్టీలకు అతీతంగా అందరం కలిసిమెలిసి కళ్యాణ మహోత్సములో పాల్గొన్నామని కళ్యాణ మహోత్సవానికి గ్రామ ప్రజలే కాకుండా చుట్టూ గ్రామాల ప్రజలు వచ్చి తిలకించారని రాముని కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని రామున్ని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి రెడ్డి సంఘం సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం





**విజేత,పాపన్నపేట :** మెదక్ పట్టణంలోని ద్వారాకానగర్ శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేద బ్రాహ్మణ పండితులు నేతృత్వంలో సీతారాముల వారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆలయంలో అలయమూర్తులకు అభిషేకాలు, అలంకరణలతో ముస్తాబు చేశారు. అనంతరం సీతారాముల స్వామివారల ఉత్సవ విగ్రహాలను బాజాబజంత్రీళ్ళు, భజనలు, రామనామ గేయాలతో భక్తి తన్మయత్వంతో డప్పు చప్పుళ్ళు మధ్య భక్తుల భారీ ఉరేగింపుతో మాజీ కౌన్సిలర్, ఆలయ నిర్వాహకులు ప్రభురెడ్డి, తదితర భక్తులు ఆలయానికి తీసుకు వచ్చారు. అనంతరం ఆలయం ముందు ఏర్పాటు చేసిన వివాహ వేదికలో వేదబ్రాహ్మణ పండితులు, వేదమంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణం అంగరంగవైభవంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి భక్తిశ్రద్ధలతో సీతారాముల వారి కల్యాణోత్సవం తిలకించారు. సీతారాముల కళ్యాణం వేదికను వివిధ రకాల పూలతో, కొబ్బరిమట్టలతో,అత్యంత సుందరంగా అలంకరించారు. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ళ మల్లిఖార్జున్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ లు సంధ్య నవీన్ కుమార్, రామకృష్ణ, కౌన్సిలర్ లు, మాజీ కౌన్సిలర్ లు, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ తదితరులు స్వామి వారిని దర్శించుకొని పెళ్లి ఉత్సవాన్ని తిలకించారు. ఉత్సవ నిర్వాహకులు వి ప్రభురెడ్డి నేతృత్వంలో సీతారాముల కల్యాణోత్సవం ఆద్యంతం కన్నులపండువగా జరిగింది.తీర్థ ప్రసాదాలను, అన్నదాన కార్యక్రమాలను భక్తులు స్వీకరించారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరయి స్వామివారల కృపకు పాత్రులయ్యారు.

# మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఘనంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం..

సీతారాముల కళ్యాణ మహోత్సవానికి భారీగా తరలివచ్చిన భక్తులు



**విజేత:మొగుళ్ళపల్లి :** సీతారాముల కళ్యాణం సనాతన ధర్మంలో అత్యంత పవిత్రమైన, కమనీయమైన ఆధ్యాత్మిక వేడుకని మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాంబశివ సామూహిక దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాల వేడుకలకు సర్పంచ్ దంపతులు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు మాట్లాడారు. సీతారాముల కళ్యాణం కేవలం ఇద్దరు వ్యక్తుల పెళ్లి కాదని, లోక కళ్యాణార్థం జరిగే ఒక దివ్య లీలని, సుఖదుఃఖాలలో, అడవిలోనైనా, రాజభవనంలోనైనా కలిసుండే ఆదర్శవంతమైన బంధం వీరిదని సీతారాముల కళ్యాణం కళ్లారా చూడటం కన్నుల పండుగని అన్నారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు-కోటేశ్వర్ రావు దంపతులు, గ్రామ ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణంలో పాల్గొన్న బీవీజీ ఫౌండేషన్ అధినేత చైర్మన్ డాక్టర్, సునీత సంపత్ కుమార్ దంపతులు





**విజేత తాండూరు :** శ్రీరామ నవమి సందర్భంగా బీవీజీ ఫౌండేషన్ అధినేత చైర్మన్ డాక్టర్, సునీత సంపత్ కుమార్ దంపతులు తాండూర్ నియోజకవర్గం యాలాల్ మండలం జుంటుపల్లి శ్రీ రామస్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం రంగ రంగ వైభవంగా సాగిన కళ్యాణ వేడుకల్లో పాల్గొని శ్రీ సీతారామస్వామి వారి ఆశీస్సులు తీసుకొని తాండూర్ నియోజకవర్గం ప్రజలు అందరూ సుఖశాంతులు అష్టైశ్వర్యాలు,ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సీనియర్ నాయకులు కోర్వార్ నగేష్, తాండూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వరాల శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



**విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో గల మంజూరునగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా,కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు,ఆలయ ధర్మకర్త గండ్ర వెంకట రమణా రెడ్డి జ్యోతి స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్నారు.కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు,కళ్యాణ తలంబ్రాలు పంపిణీ చేయడంతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు దీవెనలు పాడి పంటలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులు తులతూగుచుండాలని శ్రీ సీతారామచంద్రస్వామి దీవెనలు పొందాలని భక్తులు రామనామస్మరణతో స్వామి వారిని వేడుకున్నారు.

# శ్రీరామరక్ష సర్వ జగత్ రక్ష

కన్నుల పండుగ సీతారాముల కళ్యాణం



**విజేత మహేశ్వరం :** జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ మహేశ్వరం మండలం రావిరాలలో శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయం శ్రీ లక్ష్మీ నరసింహ భజన మండలి శ్రీ వీరాంజనేయ భజన మండలి శ్రీ రామాంజనేయ భజన మండలి అధ్యక్షులు యువజన నాయకులు మరియు భక్తుల సహకారంతో సీతారాముల కళ్యాణం ఎంతో వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కంటేకార్ మధు మోహన్ మరియు గ్రామ పెద్దలు మహిళలు యువకులు చిన్నారులు ఎంతో భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణం పాల్గొన్నారు అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం వేలాది మంది భక్తులు పాల్గొన్నారు,

# గడికోట లో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం




**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలోని అక్కన్న మాదన్న నిర్మించిన గడికోటలో శ్రీ రాములవారి కళ్యాణం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని తిలకించారు,ఈ కళ్యాణానికి ముందు స్వాములవారిని గ్రామంలో ర్యాలీగా తీసుకువచ్చి రాముల వారి కళ్యాణం చేయడం జరిగింది, వారి కళ్యాణం పులకరించిన భక్తులు స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీరామనవమి సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ కళ్యాణ మహోత్సవానికి స్థానిక ప్రజలు హాజరై స్వామివారి కల్యాణి తిలకించారు, రాముల వారి కళ్యాణం వేద పండితుల మధ్య సీతారాముల విగ్రహాలను అందంగా ముస్తాబు చేసి రాములవారితో సీతమ్మ మెడలో వేద పండితుల సమక్షంలో పెళ్లి వేడుక నిర్వహించారు, ఈ కమనీయమైన వేడుకను చూసి భక్తులు , ఈ శ్రీరామనవమి సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భక్తితో సీతారాముల ఆశీర్వాదం తీసుకున్నారు,, కళ్యాణ మహోత్సవం అనంతరం అక్కడికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల్లో సర్పంచ్లు వార్డు మెంబర్స్ , మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, వార్డు మెంబర్స్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బుద్ధారంలో సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు




**విజేత ,గణపురం :** గణపురం మండలం బుద్ధారం గ్రామంలో శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం కళ్యాణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణం లో పాల్గొన్నారు. అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలకు గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు భక్తి పరవశంతో సాగే కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. కళ్యాణ మహోత్సవ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, కళ్యాణ తలంబ్రాలు పంపిణీ చేయడంతో పాటు అన్నప్రసాద విత్తరణ కార్యక్రమం నిర్వహించారు. నీ కౌ భక్తులు హాజరై స్వామి వారి ఆశీస్సులు దీవెనలు వాడి పంటలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులు తులతువుతుండాలని శ్రీ సీతారామచంద్రస్వామి పొందా లని భక్తులు రామనామ స్మరణతో స్వామి వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విడిదినేని లావణ్య అశోక్ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండలంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్




**విజేత మహేశ్వరం :** మహేశ్వరంలో: మండల కేంద్రంలో శ్రీ అక్కన్న మాదన్న లు నిర్మించిన గడికోట లో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ , శ్రీరామనవమి ,పర్వదినాన్ని పురస్కరించుకుని మహేశ్వరం గ్రామాంలో సీతారాముల కళ్యాణం మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుగుతాయి,గ్రామాల్లో ఏర్పాటు చేసిన కళ్యాణ మహోత్సవాల్లో భక్తులందరూ సీతారాములను దర్శించుకున్నారు. లోక కళ్యాణం కోసం జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు ,శ్రీరామనవమి పర్వదినాన రాష్ట్ర ప్రజలందరిపైస్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# పాపన్నపేటలో వైభవంగా బండ్ల ఊరేగింపు



**విజేత, పాపన్నపేట :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం పాపన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర-శ్రీ వీరభద్ర స్వామి వార్ల ఆలయాల చుట్టూ శకట బ్రహ్మోత్సవం-బండ్ల ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. శకట భ్రమణోత్సవం ఎడ్ల బళ్ళ ఊరేగింపు జాతరలలో ప్రధాన ఆకర్షణ. వేలాది మంది భక్తులు తిలకించడంతో పాపన్నపేట శ్రీ వేంకటేశ్వరుని గుట్ట జాతర ప్రాంగణమంతా భక్తజనంతో పోటెత్తారు. ఎడ్ల బండ్ల ఊరేగింపు, శివసత్తులశిగాలు, పోతరాజుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జాతరలో అతి ప్రధానమైన బండ్ల ఊరేగింపు రంగురంగుల చీరలు, వేప కొమ్మలతో అలంకరించిన ఎడ్ల బండ్లు, రంగురంగుల మెరుపు కాగితాలు, దేవతామూర్తుల పటాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన బండ్లు ఊరేగింపులో వేలాది మంది భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బండ్ల ఊరేగింపు ముందు శివసత్తుల పూనకంతో శిగాలుగుతుండగా శకట బ్రమనోత్సవం ప్రారంభమైంది. ఆనవాయితీ ప్రకారం మొట్టమొదటిగా పాపన్నపేట సంస్థానాధీశుల తరఫున బండి తిరుగగా, వెనుక ఎడ్ల బండ్లు వాటిని అనుసరించాయి. మొదట తిరిగే పాపన్నపేట సంస్థానాధీశుల బండికి ఉత్సవ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి కొబ్బరికాయలు కొట్టి, బండ్లు తిప్పే కార్యక్రమాన్ని ప్రారంభించారు. బండ్ల ముందు బైండ్ల వారి డప్పు మోతలకు అనుగుణంగా యువకులు, జోగిని భక్తులు నాట్యంచేస్తూ సర్వం మరచిన యువత దేవతామూర్తుల ను స్తుతిస్తూ,చిందులేస్తూ ,నాట్యం ,డ్యాన్స్ లు చేశారు.మొదటి రోజు బండ్ల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. పాపన్నపేట లోని శ్రీ వెంకటేశ్వరుని గుట్టపై అతి పెద్ద బండరాళ్ళ మధ్యన వెలసిన శ్రీవెంకటేశ్వరున్ని, శ్రీ వీరభద్రస్వామిని,గుట్టకింద కొలువుదీరిన సాయిబాబా ను భక్తులు పెద్దఎత్తున దర్శించుకొని పూజలు నిర్వహించారు

# దామరకుంట గ్రామంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్

**విజేత గజ్వేల్ :** సిద్ధిపేట జిల్లా మర్కూక్ మండలం దామరకుంట గ్రామంలో శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ శ్రీరాముడు చూపిన మార్గం అనుసరణీయమని, గ్రామస్తులంతా కలిసికట్టుగా శ్రీ సీతారాముల కళ్యాణం లో పాల్గొనడం సంతోషంగా ఉందని, అన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గాజులగూడెం లో వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలంలోని గాజులగూడెం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేద బ్రాహ్మణ పండితులు నేతృత్వంలో సీతారాముల వారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాపన్నపేట సొసైటీ మాజీ చైర్మన్ గునిశెట్టి మల్లేశం దంపతులు, ఏడుపాయల మాజీ చైర్మన్ సాతేల్లి బాలాగౌడ్ దంపతులు తదితర భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం





**విజేత,పాపన్నపేట :** మెదక్ పట్టణంలోని ద్వారాకానగర్ శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేద బ్రాహ్మణ పండితులు నేతృత్వంలో సీతారాముల వారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆలయంలో అలయమూర్తులకు అభిషేకాలు, అలంకరణలతో ముస్తాబు చేశారు. అనంతరం సీతారాముల స్వామివారల ఉత్సవ విగ్రహాలను బాజాబజంత్రీళ్ళు, భజనలు, రామనామ గేయాలతో భక్తి తన్మయత్వంతో డప్పు చప్పుళ్ళు మధ్య భక్తుల భారీ ఉరేగింపుతో మాజీ కౌన్సిలర్, ఆలయ నిర్వాహకులు ప్రభురెడ్డి, తదితర భక్తులు ఆలయానికి తీసుకు వచ్చారు. అనంతరం ఆలయం ముందు ఏర్పాటు చేసిన వివాహా వేదికలో వేదబ్రాహ్మణ పండితులు, వేదమంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణం అంగరంగవైభవంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి భక్తిశ్రద్ధలతో సీతారాముల వారి కల్యాణోత్సవం తిలకించారు. సీతారాముల కల్యాణం వేదికను వివిధ రకాల పూలతో, కొబ్బరిమట్టలతో,అత్యంత సుందరంగా అలంకరించారు. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ళ మల్లిఖార్జున్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ లు సంధ్య నవీన్ కుమార్, రామకృష్ణ, కౌన్సిలర్ లు, మాజీ కౌన్సిలర్ లు, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ తదితరులు స్వామి వారిని దర్శించుకొని పెళ్లి ఉత్సవాన్ని తిలకించారు. ఉత్సవ నిర్వాహకులు వి ప్రభురెడ్డి నేతృత్వంలో సీతారాముల కళ్యాణోత్సవం ఆద్యంతం కన్నులపండువగా జరిగింది.తీర్థ ప్రసాదాలను, అన్నదాన కార్యక్రమాలను భక్తులు స్వీకరించారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరయి స్వామివారల కృపకు పాత్రులయ్యారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ డాక్టర్ తీగల అనితారెడ్డి



**విజేత మహేశ్వరం :** మహేశ్వరంలో: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మహేశ్వరం మండల పరిధిలోని పలు గ్రామాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో రంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ డాక్టర్ తీగల అనితారెడ్డి, ప్రత్యేకంగా హాజరయ్యారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కళ్యాణ మహోత్సవాల్లో అనితారెడ్డి, పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు. లోక కళ్యాణం కోసం జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో ఆవిడ స్వయంగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని భక్తులను కలిసి, వారికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో అనితారెడ్డి,తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి లీడర్లు, అభిమానులు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## ఈ చిట్కాలను పాటిస్తే.. శిరోజాలకు సంబంధించిన అన్ని సమస్యలను తొలగించుకోవచ్చు..!



శిరోజాల సమస్యలు అనేవి సహజంగానే అందరికీ తరచూ వస్తూనే ఉంటాయి. ఈ సమస్యలు కొందరికి ఎల్లకాలం ఉంటాయి. జుట్టు రాలిపోవడం, బలహీనంగా మారి చిట్లడం, చుండ్రు, తలలో దురద, జుట్టు తెల్లగా మారడం వంటి అనేక సమస్యలు చాలా మందికి ఉంటాయి. వీటి నుంచి బయట పడేందుకు అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. ఖరీదైన బ్యూటీ పార్లర్ చికిత్సలను సైతం తీసుకుంటుంటారు. అయితే ఈ సమస్యలకు గాను డబ్బు ఖర్చు పెట్టాల్సిన పనిలేదు. మన ఇంట్లో పదార్థాలతోనే సహజసిద్ధంగానే ఈ సమస్యల నుంచి బయట పడవచ్చు. ఆయా పదార్థాలతో పలు ఇంటి చిట్కాలను పాటించాల్సి ఉంటుంది. దీంతో జుట్టుకు సంబంధించిన అన్ని సమస్యలు తొలగిపోతాయి. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

### ఈ ఆహారాలను తీసుకోవాలి..

కరివేపాకులను నీడలో ఎండబెట్టి పొడి చేయాలి. ప్రతి రోజు గ్లాసు మజ్జిగలో ఒక టీస్పూన్ కరివేపాకుల పొడి కలిపి తీసుకోవాలి. దీని వల్ల శిరోజాలు ఒత్తుగా పెరుగుతాయి. దృఢంగా ఉంటాయి. అలాగే రోజుకు ఒకటి లేదా రెండు అరటి పండ్లు తింటుండాలి. వాటిల్లో ఉండే పోషకాలు శిరోజాలను దృఢంగా మారుస్తాయి. ఒత్తుగా పెరిగేలా చేస్తాయి. శిరోజాలు ఒత్తుగా పెరిగేందుకు గాను గుడ్లు, పాలు, పండ్లు, చేపలు ఎంతో మేలు చేస్తాయి. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. విటమిన్లు ఎ, డి, ఇ ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. మొలకెత్తిన శనగలు, పెసలు, పల్లీలను రోజూ తినాలి. గోధుమలు, నువ్వులను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇలా ఆయా ఆహారాలను రోజూ తీసుకుంటే జుట్ట బలంగా మారుతుంది. శిరోజాలు రాలిపోకుండా ఉంటాయి. జుట్టు ఒత్తుగా పెరిగి ఆరోగ్యంగా ఉంటుంది.

### ఈ చిట్కాలను పాటించాలి..

అవిసెనూనెలో తగినంత నిమ్మరసం కలిపి జుట్టుకు రాసి తరువాత రోజు తలస్నానం చేయాలి. దీని వల్ల శిరోజాలు మృదువుగా, కాంతివంతంగా మారుతాయి. అలాగే కొబ్బరినూనెలో తమలపాకు రసం కలిపి తలకు బాగా మర్దనా చేయాలి. దీనివల్ల రక్త ప్రసరణ బాగా పెరుగుతుంది. జుట్టు కుదుళు దృఢంగా మారుతాయి. గుడ్డుసొనలో ఒక టీస్పూన్ నిమ్మరసం, కొద్దిగా కొబ్బరినూనె కలిపి తలకు బాగా రాయాలి. ఒక గంట సేపు అయ్యాక తలస్నానం చేయాలి. దీంతో జుట్టు ప్రకాశవంతంగా మారుతుంది. కుంకుడుకాయ పొడిలో గుమ్మడి కాయ విత్తనాల చూర్ణం, శీకాయ పొడి కలిపి జుట్టుకు బాగా రాయాలి. తరువాత కొంత సేపు ఆగి తలస్నానం చేయాలి. తరచూ ఇలా చేస్తే శిరోజాలు మృదువుగా మారుతాయి. పెసరపిండి, మెంతి పిండిని నీటిలో కలిపి ఆ మిశ్రమాన్ని తలకు రుద్ది తరువాత కొంత సేపటికి తలస్నానం చేయాలి. దీని వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది.

### ఇవి కూడా ముఖ్యమే..

గుంటగలగరాకును కొబ్బరినూనెలో బాగా వేయించాలి. తరువాత ఆ నూనెను తలకు రాయాలి. తరచూ ఇలా చేస్తే శిరోజాలు నల్లబడుతాయి. జాజిపూలు, మందారం పువ్వులను సమపాళ్లలో తీసుకుని కషాయం కాచి దాంట్లో తగినంత కొబ్బరినూనె కలిపి మరిగించాలి. చల్లారాక ఆ నూనెతో తలకు బాగా మర్దనా చేయాలి. తరచూ ఇలా చేస్తే శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. కుంకుమ పువ్వును నీళ్లలో బాగా మరిగించాలి. చల్లారాక శిరోజాలకు మర్దనా చేసి కొద్ది సేపటి తరువాత నీళ్లతో తడిపితే జుట్టు ఎరుపు రంగులోకి మారుతుంది. సహజసిద్ధంగా జుట్టుకు ఈ విధంగా రంగు మార్చవచ్చు. అలాగే కప్పు మెత్తగా చేసిన గోరింట, టీస్పూన్ చొప్పున గుంటగలగరాకు, నీలి ఆకుల పొడి, మెంతి పొడి కలిపి హెన్నాలా పెట్టుకోవాలి. గంటయ్యాక స్నానం చేస్తే జుట్టుకు నల్లని రంగు వస్తుంది. ఇలా ఆయా చిట్కాలను పాటించడం వల్ల శిరోజాలకు సంబంధించిన అన్ని సమస్యలను తొలగించుకోవచ్చు. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

## తెలంగాణ ఆశ, శ్వాస బీఆర్ఎస్!



'విశ్వాన్ని ధరించియున్న విశిష్ట శక్తి ధర్మం. అందువల్ల ధర్మాన్ని రక్షించుకుంటే, అది సమాజాన్ని, విశ్వాన్ని విచ్ఛిన్నం కాకుండా రక్షిస్తుంది!'- 'దేహాన్ని ధరించియున్న విశిష్ట కవచం చర్మం! చర్మాన్ని కాపాడుకుంటే, అది దేహాన్ని ఛిద్రం కాకుండా కాపాడుతుంది!' ఇది సార్వత్రిక సత్యం. అలాగే 'తెలంగాణను ధరించియున్న ఆత్మీయ పార్టీ బీఆర్ఎస్. కాబట్టి, బీఆర్ఎస్‌ను బలపరిస్తే, అది తెలంగాణను బలోపేతం చేస్తుంది!' ఇది చారిత్రక సత్యమంటున్నారు రాజకీయ పరిశీలకులు. బీఆర్ఎస్ హయాంలో శుక్ల పక్ష చంద్రునిలా దినదినాభివృద్ధి చెందిన తెలంగాణ, రేవంత్ నాయకత్వంలోని కాంగ్రెస్ పాలనలో కృష్ణ పక్ష చంద్రునిలా నానాటికీ దిగజారడాన్ని పరస్పరం చెప్పుకుంటూ వాపోతున్నారు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా ఓటర్లు. నాడు 'కూలీ మీడియా' ద్వారా బీఆర్ఎస్‌పై విసిరిన గోబెల్స్ అభాండాలకు, అబద్ధాల వాగ్దాన కర్ణుడు రేవంత్ హామీలకు, ఊకదంపుడు ఉపన్యాసాలకు భ్రమించి, తల్లి వంటి బీఆర్ఎస్‌ను వదిలి ఎండమావి లాంటి కాంగ్రెస్ వెంటపడి దాహార్తులం అయ్యామంటూ పశ్చాత్తాప పడుతున్నారు వివిధ వర్గాల ప్రజలు. అంతేకాదు, తెలంగాణ ఆవిర్భావం నుంచి అనన్య సామాన్యమైన కేసీఆర్ కృషి గురించి చెప్పుకుంటున్నారిలా. నాడు తెలంగాణ శిశువు పురిట్లోనే పోతే బాగుండు అని వెయ్యి కండ్లతో ఎదురుచూశారు ప్రత్యర్థి పార్టీల నేతలు. వాళ్లు ఆశించినట్టే విద్యుత్తు, వ్యవసాయం, పారిశ్రామిక సంక్షోభాలు చుట్టుముట్టాయి తెలంగాణను. నీళ్లు లేక పంటలెండి అన్నదాతలు ఆత్మహత్యలపాలయ్యారు. విద్యుత్తు చాలక పరిశ్రమలు మూతపడ్డయి. ఎంతో మంది ఉపాధి కోల్పోయారు. అన్నదాతలతో సహా కూలీలు, కార్మికులు, నిరుద్యోగులు పొట్టచేతబట్టుకొని పొరుగు రాష్ట్రాలకు వలసపోయారు. నాటి దుర్భర పరిస్థితిని ఎత్తిచూపుతూ, ప్రత్యేక తెలంగాణ ఒక విఫల ప్రయోగం అన్న ప్రచారానికి కొందరు, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కొందరు కుట్రలు ప్రారంభించారు. అలాంటి కుట్రలు, సంక్షోభాల ఉప్పెనలోనూ పెనుగాలికి ఊగిపోతున్న కొమ్మ మీద ధైర్యంగా కూర్చున్న పక్షిలాగే, నిబ్బరాన్ని కోల్పోలేదు కేసీఆర్. ఎందుకంటే, ఆ పక్షి తన రెక్కల్ని నమ్ముకున్నట్టే, కేసీఆర్ తన జ్ఞాపకశక్తిని నమ్ముకున్నారు. జ్ఞానాన్ని మించిన శక్తి లేదంటున్నది భగవద్గీత. తక్షణమే కేసీఆర్ పొరుగు రాష్ట్రాల నుంచి విద్యుత్తు కొన్నారు. క్రమంగా విద్యుత్తు స్వయంసమృద్ధి సాధన దిశగా పరిశ్రమించారు. మిషన్ కాకతీయలో భాగంగా వేలాది చెరువుల పునరుద్ధరణ, గొలుసుకట్టు రిజర్వాయర్లు, కాలువలు, భారీ ఎత్తిపోతల పథకాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయించారు. వర్షాభావం, పర్యావరణ కాలుష్యాల బారినుంచి తెలంగాణను కాపాడేందుకు అడవుల పునరుద్ధరణకు పూనుకున్నారు. హరితహారం, గ్రీన్ చాలెంజ్, నర్సరీల పెంపకం, అడవుల్లో విత్తనాలు చల్లించడం, పండ్ల మొక్కలు నాటించి కోతుల కోసం ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయడం, అడవుల చుట్టూ లోతైన కందకాలు తవ్వించడం తదితర కార్యక్రమాలు చేశారు. తద్వారా 19 శాతానికి పతనమైన అడవులను ఏడేండ్లలో 29 శాతానికి ఎక్కదీశారు. గ్రామ గ్రామానికి నర్సరీ ద్వారా అటవీ పునరుద్ధరణను నిరంతర ప్రక్రియగా రూపొందించారు. తద్వారా వర్షాలు పుష్కలంగా కురిశాయి. చెరువులు జలకళను సంతరించుకున్నాయి. భూగర్భ జలాలు భారీగా పెరిగాయి. వ్యవసాయానికి నిరంతర విద్యుత్తును అందించారు. దాంతో ఏండ్ల తరబడి మూలనపడ్డ బోర్లన్నీ వేగంగా నీళ్లు తోడిపోసినయి. అలా నీళ్ల జలజల, పంటల గలగల, రైతుల ముఖాలు కళకళలతో తెలంగాణ అంతటా సంపద సంగీతం వీనుల విందు చేసింది. 'నూరు శాతం సాగునీటి వనరులను పెంపొందించుకున్న భారత ఏకైక రాష్ట్రంగా నీతిఆయోగ్ నుంచి ప్రశంసలందుకున్నది తెలంగాణ. పంటలు, పశు గ్రాసం పెరగడంతో పేదలకు సబ్సిడీపై గొర్రెలు, బర్రెలు అందించారు కేసీఆర్. చెరువుల్లో చేప పిల్లల్ని వదిలి, ఎస్సీ, బీసీలకు వాటిని అప్పగించారు. గిరిజనులకు పోడు పట్టాలిచ్చి, వారితో సాగు చేయించారు. కోళ్ల పరిశ్రమలకు రాయితీలు ప్రకటించారు. అలా మిషన్ కాకతీయను బహుళార్థ సాధక ప్రాజెక్టుగా భాసింపజేశారు. అలాంటి ప్రణాళికాబద్ధమైన నిర్విరామ కృషి ఫలితంగానే చీకటి వెలుగుల ఆకలి తెలంగాణను, అతి స్వల్పకాలంలో వెలుగుల అన్నపూర్ణగా విరాజిల్లేలా చేశారు.

భారత ధాన్యాగారాలుగా ఖ్యాతిగాంచిన పంజాబ్, హర్యానాల కన్నా మిన్నగా వరి ధాన్యాన్ని పండించిన ఘనత దక్కించుకున్నది తెలంగాణ. పంటలు, పాడి, మాంసం ఉత్పత్తులు, వాటికి సమాంతరంగా ఐటీ ఉత్పత్తులు 100 శాతం నుంచి 400 శాతానికి వృద్ధి చెందాయి. దాంతో ప్రజల కొనుగోలు శక్తి బాగా పెరిగింది. జీఎస్టీ వసూళ్లలో టాప్ టెన్ రాష్ట్రాల్లో తెలంగాణ చేరడమే అందుకు నిదర్శనం. తలసరి ఆదాయ గణనలో రూ.3,08,732తో దేశంలోనే అగ్రభాగాన నిలిచింది తెలంగాణ. ప్రజల కొనుగోలు శక్తి ఎక్కడో, పరిశ్రమలక్కడ. అంతేగానీ, మోదీ, బాబు, రేవంత్‌ల ముఖాలను చూసి పరిశ్రమలు రావని బక్కచిక్కిన కేసీఆర్ నిరూపించారు. బీఆర్ఎస్ హయాంలో దేశదేశాల నుంచి 23 వేల పరిశ్రమలు రివ్వున వచ్చి తెలంగాణలో వాలాయి. 22.50 లక్షల మందికి ఉపాధి కల్పించినయి. అంతేకాదు, దేశం నలుమూలల నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారులు తెలంగాణకు క్యూ కట్టారు. అందుకే నాడు తెలంగాణ భూముల ధరలు బంగారంతో పోటీ పడ్డయి. అందుకే, 'ది ప్లానింగ్ లీడర్ కేసీఆర్', 'ది ప్రొగ్రెసివ్ పార్టీ బీఆర్ఎస్' అన్న నానుడి దేశమంతటా మారుమోగింది. అందుకే 'దేశ్ కీ నేత' అని కేసీఆర్‌ను దేశం పిలిచింది. అంతేగాదు, వేలాది గురుకులాలు, జిల్లాకో మెడికల్ కళాశాల, ఒక పాలనా భవనం, ఎడ్యుకేషన్ హబ్‌ల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలు, దవాఖానలను సమర్థవంతంగా తీర్చిదిద్దడం, సర్కారీ విద్య, వైద్య రంగాలకు ప్రజాదరణను పెంపొందించడం లాంటి ఎన్నో పనులు చేశారు కేసీఆర్. ఆధ్యాత్మిక రంగంలోనూ పలు ఆలయాలు, మసీదులు, చర్చిల నిర్మాణాలకు, సుందరీకరణకు గణనీయంగా నిధులందించి, మతసామరస్యతను ప్రదర్శించింది బీఆర్ఎస్. శాంతిభద్రతల పటిష్ఠత ద్వారా మత కల్లోలాలు, ఉగ్ర విధ్వంసాలకు తావులేని ప్రశాంత తెలంగాణను రూపొందించారు. అలా సర్వతోముఖాభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్‌గా విరాజిల్లింది బీఆర్ఎస్. నిర్మలమైన తాగునీటిని అందిస్తున్న మిషన్ భగీరథ రూపకల్పన, తరతరాలుగా ఫ్లోరైడ్ బాధిత నల్గొండను, ఫ్లోరైడ్ రహిత జిల్లాగా మార్చడం, సువిశాల ఎడ్యుకేషన్ హబ్‌లను ఏర్పాటు చేయడం, అపూర్వమైన ఐటీ హబ్, సురుచిర సుందర కళాత్మక సచివాలయం, సుందరవనంలో మహెూన్నత అంబేద్కర్ విగ్రహం, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు, టీపాస్-ఐపాస్ పారిశ్రామిక విధానం, అపూర్వ ఆధ్యాత్మిక శిల్పకళా క్షేత్రంగా అపర తిరుమలగా యాదాద్రి రూపకల్పన, రాజధాని హైదరాబాద్‌ను హరితహారాలతో అలంకరించి క్లీన్ అండ్ గ్రీన్ సిటీ అవార్డును పొందడం, అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణకు ప్రపంచ ఖ్యాతిని సంపాదించడం, రైతుబంధు, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ తదితర మానవీయ పథకాల సృష్టి వంటి అపూర్వ, అద్భుతాలను చేయగలిగిన ఏకైక పార్టీ బీఆరెస్సే. అలాంటి అద్భుతాల ప్రణాళికా రూపశిల్పి ఒక్క కేసీఆర్.. కేసీఆర్.. కేసీఆర్ అన్నది కుల, మత, పార్టీలకతీతంగా మెజారిటీ ప్రజల అభిప్రాయమంటున్నారు కొందరు పరిణతి చెందిన ఓటర్లు. కాంగ్రెస్ గురించి ఓటర్ల నోట వినిపిస్తున్న మాటలివీ. 'రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నికల హామీల ఎగవేతలు, నిత్యం అప్పులు-అమ్మకాలు, హైడ్రాతో చీకట్లో కూల్చివేతలు, కబ్జాలు-కమీషన్లు, కమీషన్ల వాటాల కోసం మంత్రుల మధ్య కొట్లాటలు, ప్రశ్నించేవారిపై కేసులు, ప్రతిపక్షాల మీద విచారణ కమిషన్లు, గల్లీ టు ఢిల్లీ విమాన ప్రయాణాలు, బీజేపీతో పగలు కుస్తీ, రాత్రిళ్లు దోస్తీ, ఓట్ల చోరీలు, నిత్యం డైవర్షన్ పాలిటిక్స్.. ఇవి తప్ప సగర్వంగా చెప్పుకోవడానికి ఒక్కటంటే ఒక్కటైనా ఉందా రేవంత్-కాంగ్రెస్ పాలనలో?' అని నిట్టూరుస్తున్నారు ఓటర్లు. నాడు విల్లెక్కుబెట్టిన అర్జునుడు 'గురువు గారూ నాకు చెట్టు కొమ్మ మీది పిట్ట, దాని కన్ను తప్ప మరేమీ కనిపించడం లేదు' అన్నాడు. అలాగే నేడు జూబ్లీహిల్స్‌లో మెజారిటీ ఓటర్లు 'మాకు కేసీఆర్, కారు గుర్తు తప్ప, మరేమీ కనిపించడం లేదు' అని అంటున్నారు. నిజంగా ఇది శుభ పరిణామమే. ఎందుకంటే, జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ విజయమంటే ఒక్క సునీతమ్మ విజయమే కాదు, భావి తెలంగాణ ప్రజా విజయానికి శుభ సూచికంటున్నారు సామాజిక శ్రేయోభిలాషులు. కాంగ్రెస్ గురించి ఓటర్ల నోట వినిపిస్తున్న మాటలివీ. 'రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నికల హామీల ఎగవేతలు, నిత్యం అప్పులు-అమ్మకాలు, హైడ్రాతో చీకట్లో కూల్చివేతలు, కబ్జాలు-కమీషన్లు, కమీషన్ల వాటాల కోసం మంత్రుల మధ్య కొట్లాటలు, ప్రశ్నించేవారిపై కేసులు, ప్రతిపక్షాల మీద విచారణ కమిషన్లు, గల్లీ టు ఢిల్లీ విమాన ప్రయాణాలు, బీజేపీతో పగలు కుస్తీ, రాత్రిళ్లు దోస్తీ, ఓట్ల చోరీలు, నిత్యం డైవర్షన్ పాలిటిక్స్.. ఇవి తప్ప సగర్వంగా చెప్పుకోవడానికి ఒక్కటంటే ఒక్కటైనా ఉందా రేవంత్-కాంగ్రెస్ పాలనలో?' అని నిట్టూరుస్తున్నారు ఓటర్లు.

## ఇంగ్లిష్ రాదు డిజిటల్ చెల్లింపుల్లో కింగ్!




డబ్బు కావాలంటే ఇంతకు ముందు బ్యాంకుకో, ఏటీఎంకో వెళ్లాల్సిందే. రోజువారీ ఖర్చులన్నీ చేతుల మీది నుంచే జరిగేవి. 2006లో నోట్ల రద్దు లక్షల మందిని డబ్బు విషయంలో ఇబ్బందుల పాలు చేసింది. కానీ ఇప్పుడు పది రూపాయల కొత్తిమీర కట్ట కొన్నా స్కాన్ చేసి చెల్లిస్తున్నాం. బహుశా ప్రపంచంలో మరెక్కడా మన దేశమంత ఎక్కువగా డిజిటల్ చెల్లింపులు జరగడం లేదు. భారత్‌లో ఈ డిజిటల్ చెల్లింపుల విప్లవానికి శ్రీకారం చుట్టింది పేటీఎం సంస్థ. ఇప్పటికీ ఆ విభాగంలో దేశంలోనే ముందంజలో ఉన్న ఈ సంస్థను స్థాపించిన విజయ్ శేఖర్ శర్మ%ి% ఒకప్పుడు తిండికి కూడా ఇబ్బంది పడ్డారనీ, ఇంగ్లిష్ రాక సమస్యలను ఎదుర్కొన్నారనీ తెలిస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలుగుతుంది.

నిరక్షరాస్యులు ఎక్కువగా ఉండే ఇండియాలో డిజిటల్ చెల్లింపుల సేవలు విజయవంతం అవుతాయా%ి% ఓ పెద్ద సందేహం. మామూలు వారికే కాదు మేధావులక్కూడా! వారందరి అంచనాలనూ పటాపంచలు చేస్తూ అసలు చదువే రానివాళ్లు కూడా డిజిటల్ చెల్లింపుల సేవలను చక్కగా వాడుకుంటున్నారు ఇప్పుడు. దానికి కారణం పేటీఎం. సులభమైన పద్ధతుల్లో, వేగవంతమైన విధానాల్లో డిజిటల్ చెల్లింపులు చేసే వ్యవస్థను తీసుకొచ్చింది సంస్థ. కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో చదువుకున్న వారితో పాటు దేశంలోని నిరక్షరాస్యులు కూడా ముందుంటారని నిరూపించింది. దాని వెనుక ఉన్న విజయ్ శేఖర్ శర్మ శ్రీమంతుల కుటుంబం నుంచీ ఏమీ రాలేదు.

### జీవితం విలువ

కొందరి విజయగాథల్లో ఆకలి కేకలు వినిపిస్తాయి. పేటీఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మది కూడా ఒకప్పుడు తిండికే కష్టాలు పడ్డ కథే. 'ఒకానొక సమయంలో దాదాపు రెండేండ్ల పాటు ఒక పూట తిండికి కూడా ఇబ్బంది పడ్డాను. ఆటోలో కాదు బస్సులో వెళ్లడానికి కూడా అవసరమైనంత డబ్బు లేక కొద్ది దూరం నడిచి, బస్సులో వెళ్లేవాడిని. అలాంటి జీవితం గడిపాను కాబట్టే డబ్బుకు విలువ ఇస్తాను. జీవితానికి విలువ ఇస్తాను' అని చెబుతారాయన. 1978లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలీగఢ్‌లో ఒక సాధారణ కుటుంబంలో జన్మించారు విజయ్. ఆస్తి లేక పోయినా చదువుకు మాత్రం ప్రాధాన్యం ఇచ్చే వారు కుటుంబ సభ్యులు. తండ్రి ఉపాధ్యాయుడు. తరగతిలో చురుగ్గా ఉండే విజయ్‌ని ఆంగ్లం మాత్రం భయపెట్టేది. ఆ కారణంగానే విద్యాభ్యాసమంతా హిందీ మీడియంలోనే కొనసాగించాడు. పుస్తకాలు కొనే స్తోమత కూడా లేకపోవడంతో మిత్రుల వద్ద వాటిని తీసుకొని, ఇంగ్లిష్ నేర్చుకోవడానికి కుస్తీ పట్టేవాడు. ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో చదువు పూర్తి చేసుకున్నాక, సొంతంగా ఏదైనా చేయాలి అనే ఆలోచనలో పడ్డాడు. అలా చాలా అధ్యయనాలు, ప్రయత్నాల తర్వాత తొలుత వన్ 97 పేటీఎం ద్వారా సెల్ ఫోన్ రీచార్జ్, బిల్లులు చెల్లించే సేవలు ప్రారంభించాడు.

### పదివేల కోట్లు

వన్ 97 కమ్యూనికేషన్ సంస్థను 2000 సంవత్సరంలో స్థాపించారు. వార్తలు, క్రికెట్ స్కోర్, జోకులు, పరీక్షా ఫలితాల లాంటి మొబైల్ కంటెంట్ పంపించే సంస్థగా ప్రారంభమైంది ఇది. దీని ద్వారానే 2010లో పేటీఎం( పే త్రూ మొబైల్ ) సేవలు ప్రారంభించారు విజయ్. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలో భారత దేశం మొదటి స్థానంలో ఉందని చెబుతున్నది అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ నివేదిక. దీనిలో పేటీఎంది కీలక పాత్ర. డిజిటల్ చెల్లింపులకే పరిమితం కాకుండా యూపీఐ పేమెంట్స్, ఈ-కామర్స్, టికెట్ బుకింగ్, మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్, స్టాక్ బ్రోకింగ్ వంటి సేవల రంగానికి కూడా విస్తరించారు. పేటీఎంకు 2016లో జరిగిన నోట్ల రద్దు వరంగా మారింది. లక్షలాది మంది డిజిటల్ పేమెంట్లను నమ్ముకోక తప్పని పరిస్థితిని తెచ్చిపెట్టింది. అప్పుడు మనకున్న ఒక మంచి ఆప్షన్ పేటీఎం. ప్రస్తుతం 30 కోట్ల మంది ఈ యాప్‌ను ఉపయోగిస్తుండగా, దాదాపు 2 కోట్ల మంది వ్యాపారులు తమ లావాదేవీల కోసం పేటీఎం సేవలు ఉపయోగించుకుంటున్నారు. 2017లో రెండు బిలియన్ డాలర్లకు పైగా ఆస్తితో యంగెస్ట్ ఇండియన్ బిలియనీర్‌గా రికార్డ్ సృష్టించారు శర్మ. అయితే అంతా సజావుగా ఏ ప్రయాణమూ జరగదు. ఇటీవల సంస్థ పేమెంట్ బ్యాంకు మీద ఆర్‌బీఐ కొన్ని ఆంక్షలు విధించినా వాటిని తట్టుకొని నిలబడ్డారు విజయ్. అప్పటికి కంపెనీ స్టాక్ బాగానే పడింది కూడా. అయితే తమ కంపెనీ తిరిగి నిలబడుతుంది అని భరోసాగా ప్రకటించారాయన. ఆ దారిలో అడుగులు పడుతున్నాయి కూడా! ప్రస్తుతం వన్ 97 కు విజయ్ శేఖర్ శర్మ సీఈఓగా ఉన్నారు. ప్రారంభంలో పెట్టుబడుల కోసం నిధుల సమస్య ఎదుర్కొన్న అదే కంపెనీలో ఇప్పుడు అలీబాబా, సాఫ్ట్ బ్యాంకు, వారెన్ బఫెట్‌లాంటి వారు పెట్టుబడి పెట్టే స్థాయికి దాన్ని తీసుకొచ్చారు. ఇక, ఆయన సొంత ఆస్తి విలువ దాదాపు 10 వేల కోట్ల రూపాయలు. అయినా సరే మధ్యతరగతి జీవితం గడపడానికే ఇష్టపడతారు. హిందీలో కపిల్ శర్మ షోలో మాట్లాడుతూ ఎవరైనా నెలకు లక్షన్నర, రెండు లక్షలతో హాయిగా జీవితాన్ని గడపవచ్చు అంటూ చెప్పుకొచ్చారు. తనలా ఉత్సాహంతో స్టార్టప్‌లు ప్రారంభించడానికి ముందుకు వచ్చే వారి ఆలోచనలు నచ్చితే పెట్టుబడి పెడతారు. ఒక సగటు కుటుంబం, సాధారణ చదువుల నుంచీ వేల కోట్ల రూపాయల సంపద దాకా ఆయన్ను నడిపించింది సొంతంగా ఎదగాలన్న తపన మాత్రమే. అది ఉంటే ఈ విజయ్ శేఖర శర్మలాగే ఎవరైనా విజయం సాధించవచ్చు.

## నువ్వులు మన శరీరానికి చేసే మేలు అంతా ఇంతా కాదు.. రోజూ వాటిని ఇలా తినండి..



భారతీయులు ఎంతో పురాతన కాలం నుంచి తింటున్న ఆహారాల్లో నువ్వులు కూడా ఒకటి. నువ్వులకు కొన్ని వేల ఏళ్ల చరిత్ర ఉంది. వీటిని ఎంతో కాలం నుంచి ఆహారంగా తింటున్నారు. నువ్వులతో అనేక రకాల వంటకాలను తయారు చేస్తుంటారు. నువ్వులతో తయారు చేసే తీపి వంటకాలు ఎంతో రుచిగా ఉంటాయి. నువ్వుల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, ఫైబర్, మినరల్స్, వృక్ష సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి మనకు పోషణను, శక్తిని అందిస్తాయి. నువ్వులను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. నువ్వులను గుప్పెడు మోతాదులో తీసుకుని పెనంపై కాస్త వేయించి రోజూ తినాలి. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. నువ్వులను తినడం వల్ల పలు అనారోగ్య సమస్యలను సైతం నయం చేసుకోవచ్చు.

**హైబీపీ ఉన్నవారికి..**

నువ్వుల్లో ఫైటో స్టెరాల్స్, లిగ్నన్స్ అనే పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీనివల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. నువ్వుల్లో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త నాళాలను ప్రశాంతంగా మారుస్తుంది. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. నువ్వుల్లో ఐరన్, కాపర్ అధికంగా ఉంటాయి. ఇవి ఎర్ర రక్త కణాలు, హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీని వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది.

**ఎముకల దృఢత్వానికి..**

నువ్వుల్లో అనేక రకాల మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా క్యాల్షియం, మెగ్నిషియం, మాంగనీస్, ఫాస్ఫరస్ వంటి మినరల్స్‌ను అధికంగా పొందవచ్చు. ఇవి ఎముకల నిర్మాణానికి సహాయం చేస్తాయి. ఎముకల సాంద్రతను పెంచుతాయి. దీని వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. విరిగిన ఎముకలు ఉన్నవారు నువ్వులను రోజూ తింటుంటే ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. నువ్వుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు సైతం అధికంగా ఉంటాయి. అలాగే వీటిల్లో సెసమోల్ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకంగా పనిచేస్తుంది. అందువల్ల కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

**డయాబెటిస్ ఉంటే..**

నువ్వులను రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు అధికంగా లభించి షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి.

# ఈ సీజన్‌లో ఎక్కువగా లభించే ఈ దుంపలను అసలు విడిచిపెట్టకండి.. ఎన్నో లాభాలు పొందవచ్చు..!



కూరగాయలు, ఆకుకూరలు సాధారణంగా మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. కానీ కొన్ని రకాల కూరగాయలు మాత్రం కొన్ని సీజన్లలోనే లభిస్తాయి. అలాంటి వాటిల్లో చిలగడదుంపలు కూడా ఒకటి. వీటినే కొన్ని ప్రాంతాల్లు కంద గడ్డలు అని కూడా పిలుస్తారు. ఇవి చలికాలంలో ఎక్కువగా మనకు అందుబాటులో ఉంటాయి. అయితే పేరుకు దుంపలే కానీ ఇతర దుంపల కన్నా ఇవి చాలా భిన్నంగా ఉంటాయని చెప్పవచ్చు. ఇతర దుంపలతో పోలిస్తే పోషకాల శాతం వీటిల్లో ఎక్కువగా ఉంటుంది. కనుక ఇతర దుంపల కన్నా ఇవి మనకు ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ సీజన్‌లో లభించే చిలగడదుంపలను తరచూ తింటుంటే అనేక పోషకాలు లభిస్తాయి. ఈ దుంపలను తినడం వల్ల మనం అనేక విధాలుగా లాభాలు పొందవచ్చు.

### కంటి చూపు మెరుగు పడేందుకు..

చిలగడదుంపల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతుంది. మన శరీరంలో ఇది విటమిన్ ఎ గా మార్పు చెందుతుంది. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. విటమిన్ ఎ వల్ల కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. కంటి చూపు పెరుగుతుంది. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ దుంపలను తినడం వల్ల శరీర భాగాల్లో వచ్చే మంటలను తగ్గించుకోవచ్చు. వీటిని తింటే విటమిన్ సి అధికంగా లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గిపోతాయి.


### శ్వాసకోశ వ్యవస్థకు..

చిలగడదుంపలను తినడం వల్ల శరీరంలో ఉండే కఫం కరిగిపోతుంది. గొంతు, ఊపిరితిత్తులు, శ్వాసనాళాల్లో ఉండే కఫం కరిగిపోతుంది. గాలి సరిగ్గా లభిస్తుంది. ఆస్తమా వంటి సమస్యలు ఉన్నవారికి మేలు జరుగుతుంది. ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనం పొందవచ్చు. బ్రాంకైటిస్ ఉన్నవారు ఈ దుంపలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వీటిల్లో విటమిన్ సి, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి బ్రాంకైటిస్ నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ఈ దుంపల్లో అధికంగా ఉండే బీటా కెరోటిన్, మెగ్నిషియం, బి విటమిన్లు కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయం చేస్తాయి. దీని వల్ల ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

### అధిక బరువు తగ్గేందుకు..

ఈ దుంపల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి ఉండదు. అలాగే గ్యాస్, అసిడిటీ, మలబద్దకం వంటి సమస్యలు తగ్గిపోతాయి. ఫైబర్ కారణంగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్న వారు చిలగడదుంపలను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. ఇక దుంపలు అయినప్పటికీ వీటిని తింటే షుగర్ లెవల్స్ ఏమాత్రం పెరగవు. పైగా వీటిల్లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్ తగ్గేందుకు సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు సైతం నిరభ్యంతరంగా ఈ దుంపలను తినవచ్చు. ఇలా ఈ దుంపలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# ఆస్తమా ఉందా.. అయితే ఈ చిట్కాలను పాటించండి.. ఉపశమనం లభిస్తుంది..!



చలికాలంలో లేదా ఇతర సమయాల్లో వాతావరణం చల్లగా ఉన్నప్పుడు చాలా మందికి శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి సమస్యల బారిన పడుతుంటారు. అయితే ఇవి సహజంగా వచ్చేవే. కానీ ఆస్తమా ఉన్న వారికి మాత్రం సీజన్లు మారినప్పుడు లేదా చల్లని వాతావరణం ఉన్నప్పుడు తీవ్రంగా ఇబ్బంది కలుగుతుంది. ఆస్తమాతో అల్లాడిపోతారు. శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుంది. అయితే ఆస్తమా ఉన్నవారు డాక్టర్ ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడాలి. అలాగే ఆహారం విషయంలోనూ అనేక జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. అయితే ఆస్తమా ఉన్నవారు పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల సమస్య నుంచి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. అలాగే శ్వాస నాళాలు క్లియర్‌గా మారుతాయి. ఊపిరి సరిగ్గా పీల్చుకోగలుగుతారు.

### పసుపు..

ఆస్తమా ఉన్నవారికి పసుపు ఎంతో మేలు చేస్తుంది. పసుపులో కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఆస్తమా నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అందుకుగాను రోజూ రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కొద్దిగా పసుపును కలుపుకుని తాగాలి. ఇలా రోజూ చేయాలి. దీని వల్ల ఆస్తమా లక్షణాల నుంచి ఉపశమనం పొందవచ్చు. అలాగే ఆహారం విషయానికి వస్తే ఫ్లేవనాయిడ్స్, విటమిన్లు సి, డి, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాలను తీసుకోవాలి. దీని వల్ల కూడా ఆస్తమా ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ ఆహారాల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తీసుకుంటే శ్వాస నాళాల వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల శ్వాస నాళాలు క్లియర్‌గా మారి ఊపిరి సరిగ్గా తీసుకోగలుగుతారు. ఇందుకు గాను నారింజ, నిమ్మ, కివీ, ఆలుగడ్డలు, పాలు, చేపలు, గుడ్లు, లివర్, జున్ను, తృణ ధాన్యాలు, సిట్రస్ పండ్లను తీసుకోవాల్సి ఉంటుంది.


### అల్లం..

ఆస్తమా ఉన్నవారు టీ, కాఫీలను తరచూ తాగుతుండాలి. చక్కెర లేకుండా బ్లాక్ టీ లేదా బ్లాక్ కాఫీ తాగడం వల్ల ఉపశమనం లభిస్తుంది. వీటిల్లో అధికంగా ఉండే కెఫీన్ ఆస్తమా లక్షణాల నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. అలాగే శ్వాసనాళాలపై పడే ఒత్తిడి తగ్గిపోతుంది. దీంతో శ్వాస నాళాల వాపులు తగ్గిపోతాయి. అయితే కెఫీన్‌ను మరీ అధికంగా తీసుకోకూడదు. రోజుకు 3 లేదా కప్పుల టీ లేదా కాఫీ తాగాలి. అంతకు మించి తాగకూడదు. ఇక ఆస్తమాను తగ్గించుకునేందుకు అల్లం కూడా బాగానే పనిచేస్తుంది. ఇది గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫాన్ని తొలగిస్తుంది. శ్వాస నాళాలను వెడల్పుగా చేస్తుంది. దీని వల్ల శ్వాస సరిగ్గా లభిస్తుంది. ఆస్తమా నుంచి ఉపశమనం లభిస్తుంది. అల్లం రసాన్ని రోజూ రెండు పూటలా పూటకు ఒక టీస్పూన్ మోతాదులో తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

### యూకలిప్టస్ ఆయిల్..

యూకలిప్టస్ ఆయిల్‌ను వాడుతున్నా కూడా ఆస్తమా లక్షణాలను తగ్గించుకోవచ్చు. ఇది దీర్ఘకాలిక మంటను తగ్గించడంలో సహాయం చేస్తుంది. శ్వాసనాళాల్లో ఉండే వాపులు తగ్గిపోతాయి. కఫం కరిగిపోతుంది. ఒక ఖర్చీఫ్ మీద కొద్దిగా యూకలిప్టస్ ఆయిల్‌ను వేసి దాన్ని నిద్రించేటప్పుడు ముక్కుకు దగ్గరగా పెట్టుకోవాలి. లేదా మరుగుతున్న నీటిలో కొద్దిగా యూకలిప్టస్ ఆయిల్‌ను వేసి అనంతరం వచ్చే ఆవిరిని బాగా పీల్చాలి. ఇలా చేస్తున్నా కూడా ఉపశమనం లభిస్తుంది. శ్వాస నాళాలు క్లియర్‌గా మారుతాయి. గాలి సరిగ్గా లభిస్తుంది. ఈ విధంగా పలు ఆహారాలను తీసుకుంటూ ఆయా చిట్కాలను పాటిస్తుంటే ఆస్తమా లక్షణాలను చాలా వరకు తగ్గించుకుని ఉపశమనం పొందవచ్చు.

# తెలంగాణ ఆర్థిక చోదకశక్తి కేసీఆర్



2014లో తెలంగాణ ఏర్పడ్డ నాడు వ్యవసాయం సంక్షోభంలో ఉన్నది. పవర్ హాలీడేలపై పరిశ్రమల యాజమాన్యాలు ఉద్యమిస్తున్నాయి. కరెంట్ కష్టాలతో రాష్ట్రం మొత్తం చీకటిలో మగ్గుతున్నది. ఉమ్మడి రాజధాని పేరిట హైదరాబాద్‌లో ఆంక్షలు అమలవుతున్నాయి. వలస పాలనలో 60 ఏండ్ల విధ్వంసం తర్వాత ఏది, ఎక్కడ, ఏ స్థితిలో ఉందో స్పష్టత లేని అయోమయ వాతావరణంలో కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ పునర్నిర్మాణ ప్రక్రియ మొదలైంది. తెలంగాణలో విద్యుత్తు సమస్యల పరిష్కారానికి రెండేండ్ల సమయం పట్టవచ్చని, అందరూ సహకరించాలని అంతకుముందు ఎన్నికల సభల్లోనే ప్రజలను కేసీఆర్ కోరారు. ఒకవైపు ఏడు మండలాలతో పాటు సీలేరు విద్యుత్తు కేంద్రాన్ని ఆంధ్రలో కలపడం, కాళ్లల్లో కట్టెలు పెట్టినట్టు విద్యుత్తు పీపీఏలను చంద్రబాబు రద్దు చేయడం వంటి అనేక సమస్యలు తొలి ప్రభుత్వానికి స్వాగతం పలికాయి. వాటన్నింటిని అధిగమించి రాష్ట్రం ఏర్పడిన అనతికాలంలోనే కేసీఆర్ విద్యుత్తు సమస్యను తీర్చారు. తద్వారా దేశంలో వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇచ్చిన తొలి రాష్ట్రంగా కీర్తి గడించారు. ఏదైనా సమస్యను పైపైన నామ్ కే వాస్తే అన్నట్టు అర్థం చేసుకుని, చూపే పరిష్కారం తాత్కాలికంగా తీవ్రతను తగ్గించినా దీర్ఘకాలికంగా ఆ సమస్య ఇంకా పెద్దదవుతుంది. కానీ, సమస్య మూలాల్లోకి వెళ్లి, కారణాలను విశ్లేషించి, మూలాల్లోంచి దాన్ని తొలగించేలా పరిష్కారం చూపితే క్రమంగా సమస్య తీవ్రత తగ్గుతుంది. కొంతకాలానికి ఆ సమస్యే కనుమరుగవుతుంది. కేసీఆర్ చేసింది ఇదే. కరెంట్ ఎప్పుడొస్తదని ఎదురుచూసే స్థితి నుంచి కరెంట్ పోతే వార్త అనే స్థాయికి తెలంగాణను తీసుకువచ్చారు కేసీఆర్. కరెంట్ కోసం ఇందిరాపార్కు వద్ద పరిశ్రమల యజమానులు ధర్నా చేసిన రోజుల నుంచి 2023 నాటికి తలసరి విద్యుత్తు వినియోగంలో జాతీయ సగటు (1,196 యూనిట్లు)ని మించి దాదాపు రెండింతలు (2,166 యూనిట్లు) పెరిగే స్థితికి చేర్చారు. ఈ ఆధునిక యుగంలో విద్యుత్తు ఒక నిత్యావసరం. మౌలిక వసతులతోపాటు డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లలో తీసుకొచ్చిన మార్పులు, క్వాలిటీని మెయింటెన్ చేయడం, గత పదేండ్లలో ఈ రంగంలో పెద్ద మొత్తంలో పెట్టిన మూలధన వ్యయంతో తెలంగాణ స్థాపిత విద్యుత్తు సామర్థ్యం 7,778 మెగావాట్ల నుంచి 25 వేల మెగావాట్లకు చేరుకున్నది. తెలంగాణను పవర్ బ్యాంక్‌గా మార్చిన ఘనత కేసీఆర్‌దే.

ఇక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయానికి వస్తే, 2014లో రూ.40 వేల కోట్ల రెవెన్యూ ఆదాయంతో సమస్యల వలయంలో మొదలైన తెలంగాణ ప్రయాణం 2023 నాటికి రూ.1.6 లక్షల కోట్ల రెవెన్యూ ఆదాయానికి చేరింది. ఈ దశాబ్ద కాలంలో ఏ రాష్ట్రం కూడా ఇంతటి రెవెన్యూ పెరుగుదలను చూడలేదు. దీని వెనుక కఠోర శ్రమ ఉంది. కేంద్రం మద్దతు లేకుండానే, కేంద్రం పెట్టే ప్రజాకంటక విధానాలను తట్టుకొని, వారిచ్చే తాయిలాల వంటి సబ్సిడీలకు ఆశపడకుండా కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ అద్భుతమైన ప్రగతిని చూసింది. బలమైన రాష్ట్రాలే బలమైన దేశానికి నాంది అని చెప్పే కేసీఆర్ ఫెడరల్ నినాదాన్ని ముందుగా తన పాలనలో, తన రాష్ట్రంలో అమలుచేసి చూపించారు. ప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టిపెట్టారు. గ్రామాల నుంచి మండలాలకు రోడ్లు, మండలాల నుంచి జిల్లా కేంద్రాలకు డబుల్ రోడ్లు, గ్రామ గ్రామాన పల్లె ప్రకృతి వనాలు, ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు, సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల పునరుద్ధరణ, సమయానికి చెరువులను నింపడం, చేప పిల్లల పంపిణీ, శ్మశానవాటికల నిర్మాణం, చెత్త సేకరణ, హరితహారం, 24 గంటల కరెంట్, చెక్ డ్యాంల నిర్మాణం, రైతు వేదికలు, గురుకుల పాఠశాలలు, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు.. ఇవన్నీ కేసీఆర్ ప్రభుత్వ ప్రగతి సాధ నాలు. ఇవే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేసి రాష్ట్ర రెవెన్యూ పెరుగుదలకు దోహదపడ్డాయి. కాలంతోపాటు అర్బన్ రెవెన్యూ పెరగడం ఎక్కడైనా సహజమే. కానీ, రూరల్‌లో ఈ స్థాయిలో రెవెన్యూ పెరగడమనేది కేవలం తెలంగాణలోనే, కేసీఆర్ పాలనలోనే సాధ్యపడింది. నైపుణ్యం గల మానవ వనరులున్న తెలంగాణలో మన మాంసం అవసరాలను రాష్ట్రంలోనే తీర్చుకోలేమా? ఎందుకు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద స్థాయిలో గొర్రెలను దిగుమతి చేసుకుంటున్నాం? అని కేసీఆర్ ప్రశ్నించుకున్నారు. ఆ ప్రశ్నల నుంచే గొర్రెల పంపిణీ పథకమనే సమాధానం పుట్టింది. ఆ పథకం మూలంగా రాష్ట్రంలో గొర్రెల సంఖ్యతోపాటే ఆయా వర్గాల ఉపాధి, వారి కొనుగోలు శక్తి పెరిగాయి. ఇవి రాష్ట్ర ప్రగతికి దోహదపడ్డాయి. గొర్రెల పెంపకంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచింది. అత్యధిక తలసరి మాంసం అందుబాటులో ఉన్న రాష్ట్రంగా అవతరించింది. (29.21 కిలోలు/సంవత్సరం).

తెలంగాణ చెరువుల్లో కనుమరుగైన ఎర్ర రొయ్యలు, మంచినీటి చేపలు, చెరువులను ఎల్లప్పుడూ నీటితో నింపడం ద్వారా గ్రామీణ వ్యవస్థకు ఒనగూడే ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనాల గురించి కేసీఆర్ సూక్ష్మంగా చర్చించిన సందర్భాలెన్నో. ఒక్కొక్క పని చేస్తూ, ఒక్కో మెట్టు ఎక్కుతూ ఆయన చేసిన పనులు, తద్వారా గ్రామాల్లో జరిగిన ప్రగతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసింది. జనాభా ఎక్కువ ఉన్నచోట పెరిగిన మౌలిక వసతులు, ఉపాధి, సగటు గ్రామీణ తెలంగాణ కొనుగోలు శక్తే ప్రగతికి సూచికలు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్‌తో పాటు టైర్-2 నగరాలు, గ్రామాల్లో మూలధన పెట్టుబడిపై ఎక్కువగా దృష్టిసారించింది. అలాగే కేసీఆర్ హయాంలో సంక్షేమం కూడా అభివృద్ధికి దోహదపడే విధంగా సాగింది. సంక్షేమ పథకాలు పొందిన వర్గాల్లో మారిన వారి జీవనశైలి, పెరిగిన ఆత్మవిశ్వాసం, భవిష్యత్తుపై ఆశలతో మరింత మెరుగైన వృద్ధి వైపు అడుగులు వేసేలా చేశాయి. పెరిగిన సామాన్యుల జీవన ప్రమాణాలు ఆర్థిక వ్యవస్థకు మరింత దోహదం చేశాయి. ప్రతీ రంగంలోనూ ఉపాధికి కొత్త అవకాశాలు పుట్టుకొచ్చాయి. పింఛన్లు, రైతుబంధు, గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపి ణీ, దళిత బంధు, బీసీ బంధు, 24 గంటల కరెం ట్, గ్రామాలకు మ్యాచింగ్ గ్రాంట్లు, రైతు బీమా లాంటి పథకాల ద్వారా నేరుగా గ్రామాల్లోకి డబ్బును పంపించడంతో వలసలు ఆగాయి. వలసల వాపస్‌నూ మనం చూశాం. స్థానికంగా ఆర్థిక కార్యకలాపాలు పుంజుకున్నాయి. తాము ఉన్నకాడనే ఉపాధి దొరుకుతుందనే ధీమా ప్రజల్లో కలిగింది. ఇలాంటి భరోసా కల్పించడమే కదా ఇంటి పెద్దగా ప్రభుత్వం చేయాల్సిన పని. వ్యవసాయం విషయంలో చెప్పుకోవాలంటే చర్విత చరణమే. మన దగ్గర పంట కొనలేక కేంద్రమే చేతులెత్తేసింది. కేంద్రం మీద ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వమే ధర్నా చేయాల్సినంత పంట పండింది తెలంగాణలో. వలసల జిల్లాలని పేరుపడ్డ పాలమూరు, కరీంనగర్‌లలో పక్క రాష్ట్రాల కూలీలు వచ్చినా ఇంకా డిమాండ్ ఉందంటే వ్యవసాయ రంగంలో ఏ స్థాయిలో ఉపాధి పెరిగిందో అర్థం చేసుకోవాలి. అత్యధిక జనాభా ఆధారపడిన వ్యవసాయాన్ని తొలి ప్రాధాన్యంగా భావించి నీళ్లు, కరెంట్, మార్కెటింగ్‌తో పాటు పెట్టుబడి కోసం రూ.72 వేల కోట్లను రైతుబంధు రూపంలో ఇవ్వడంతో పంట ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తులు, ఉపాధి పెరగడం, వ్యవసాయ ఆధారిత రంగాల్లో ప్రగతితో తెలంగాణలో వచ్చినంత మార్పు.. ఈ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా రాలేదు.


తెలంగాణను ఎంఎస్ స్వామినాథన్ మెచ్చుకున్నారు. ఐక్యరాజ్యసమితి పొగిడింది. దేశం స్ఫూర్తిపొంది రైతుబంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథలను కాపీ కొట్టింది. కేసీఆర్ ప్రభుత్వం ఎంత నిశిత పరిశీలనతో, ప్రగతికాముకంగా పనిచేసిందో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు. కమలనాథులు ఊదరగొట్టే గుజరాత్ మోడల్ నుంచి ఒక్కటంటే ఒక్క పథకాన్నీ దేశం ఈ స్థాయిలో ఆమోదించలేదు. కానీ, అనతికాలంలోనే తెలంగాణ మోడల్ అంటే ఏంటో దేశం చూసింది. దేశాన్ని మనవైపు చూసేలా చేశారు కేసీఆర్. ఆర్థికరంగ నిపుణులు డాక్టర్ జీఆర్ రెడ్డి లాంటి వారి సూచనలు, కేసీఆర్ సూక్ష్మ, దూరదృష్టితో తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ జీవన ప్రమాణాల్లో, మౌలిక సదుపాయాల కల్పనలో, ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపడంలో అద్భుత విజయం సాధించింది. ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో అద్భుత ప్రగతిని మనం చూశాం. 2014-2023 మధ్యకాలంలో తెలంగాణ జీఎస్డీపీ రూ.4.5 లక్షల కోట్ల నుంచి రూ.16 లక్షల కోట్లకు చేరింది. ఈ పెరుగుదలను మెట్రో నగరమున్న మరే రాష్ట్రం సాధించలేకపోయింది. సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లలాగా సాగిన కేసీఆర్ పాలనలో నగరాభివృద్ధితోపాటు గ్రామీణాభివృద్ధి జరగడంతోనే ఇది సాధ్యమైంది. నిజానికి తెలంగాణలో, ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో గత పదేండ్లలో జరిగిన పనులు అనేక పరిశోధనలకు కేంద్రంగా మారాయి. 'తెలంగాణ వెనుకబడ్డ ప్రాంతం కా దు, వెనుకవేయబడ్డ ప్రాంతం. తెలంగాణ ధనిక రాష్ట్రం, సాంస్కృతిక వైభవమున్న రాష్ట్రం' అని ఉద్యమంలో చెప్పిన ప్రతీ మాటను తన పాలనలో, పనితీరుతో, సాధించిన ఫలితాలతో దేశం ముందు నిరూపించి, తెలంగాణను ఒక అభివృద్ధి మోడల్‌గా ప్రపంచానికి పరిచయం చేశారు కేసీఆర్.

# సుంకాలతో వస్త్ర పరిశ్రమ కుదేలు!

డొనాల్డ్ ట్రంప్ సర్కార్ విధించిన సుంకాలు భారతీయ వస్త్ర పరిశ్రమ, ఎగుమతిదారులపై తీవ్రంగా పడింది. తమ ఆదాయం సగానికి పడిపోయినట్టు 34 శాతం వ్యాపార సంస్థలు నివేదించాయి. ఈ మేరకు కాన్ఫెడరేషన్‌ఆఫ్ ఇండియన్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ (సీఐటీఐ) నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. భారత వస్త్ర ఎగుమతుల కు అతిపెద్ద మార్కెట్ అమెరికా. మన దేశ మొత్తం వస్త్ర ఎగుమతుల్లో అమెరికా వాటా 10.8 బిలియన్ డాలర్లు కావడం గమనార్హం. భారత వస్త్ర ఎగుమతుల్లో ఇది సుమారు 30 శాతం. భారత ఎగుమతులపై ట్రంప్ సర్కార్ 25 శాతం అదనపు సుంకం, 25 శాతం జరిమానా, మొత్తంగా 50 శాతం సుంకం విధించింది. ఇది మన వస్త్ర ఎగుమతులను తీవ్రంగా దెబ్బతీసింది. సెప్టెంబర్-అక్టోబర్ నెలల్లో 60 అగ్ర వస్త్ర ఎగుమతిదారులు, పరిశ్రమల సంఘాలతో మాట్లాడి సీఐటీఐ ఈ నివేదికను విడుదల చేసింది. పోటీని తట్టుకుని నిలబడటానికి 25 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తున్నట్టు 67 శాతం ఎగుమతిదారులు తెలిపారు. ఈ క్రమంలో నష్టాలను భరించాల్సి వస్తున్నదని సీఐటీఐ సెక్రెటరీ జనరల్ చంద్రిమా ఛటర్జీ పేర్కొన్నారు. 'వస్త్ర పరిశ్రమ స్వల్ప మార్జిన్ కలిగిన వ్యాపారం. అయినప్పటికీ, వినియోగదారులను పోగొట్టుకోకుండా ఉండేందుకు చాలా కంపెనీలు డిస్కౌంట్లు ఇస్తూ నష్టాలను భరిస్తున్నాయి. అమెరికాతో చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఏదైనా ఉపశమనం కలుగుతుందని వస్త్ర పరిశ్రమలు ఆశిస్తున్నాయి' అని ఛటర్జీ పేర్కొన్నారు. భారతదేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 2.3 శాతం వాటా కలిగిన, 4.5 కోట్ల మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న వస్త్ర పరిశ్రమలు పెట్టుబడుల ప్రవాహం మందగించడం సహా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. దానికితోడు సుంకాల ప్రభావంతో అమ్మకాలు తగ్గిపోయి, ఆదాయాలు పడిపోయినట్టు భారతీయ వ్యాపారులు చెప్తున్నారు. అమెరికన్ల నుంచి డిస్కౌంట్ల కోసం అభ్యర్థనలు (30 శాతం), ఆర్డర్లను రద్దు చేయడం లేదా వాయిదా వేయడం (25 శాతం), ఆర్డర్ మొత్తంలో కోత (20 శాతం) తదితర కారణాల వల్ల ఆదాయాలు గణనీయంగా పడిపోయినట్టు పేర్కొంటున్నారు. ఆర్డర్ల మందగమనం కారణంగా గోదాంలలో స్టాక్ పేరుకుపోయి 85 శాతం కంటే ఎక్కువ మంది భారతీయ ఎగుమతిదారులు సతమతమవుతున్నారు. గతేడాది సెప్టెంబర్‌తో పోలిస్తే 2025 సెప్టెంబర్‌లో వస్త్రాల ఎగుమతులు 10.34 శాతం తగ్గడం ఏ మాత్రం ఆశ్చర్యపరచలేదు. తత్ఫలితంగా చాలా మంది ఎగుమతిదారులు, ముఖ్యంగా ఎంఎస్ఎంఈలు (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు) తీవ్రమైన మూలధన వ్యయం కొరతను ఎదుర్కొంటున్నాయి. అంతేకాదు, మూలధన వ్యయం అవసరాలు 30 శాతానికి పైగా పెరిగినట్టు 40 శాతం మంది ఎగుమతిదారులు నివేదించారు. ఇది వస్త్ర రంగంలో పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడిని నొక్కిచెప్తున్నది.



భారతీయ వస్త్రాలపై అమెరికా సుంకాల ప్రభావం దేశవ్యాప్తంగా స్పష్టంగా కనిపిస్తున్నది. ఎగుమతిదారులు, ముఖ్యంగా ఎంఎస్ఎంఈలు ఆర్డర్ల రద్దుతోపాటు పోటీతత్వాన్ని తట్టుకునేందుకు భారీ డిస్కౌంట్లు ఇస్తున్నాయి. వియత్నాం, బంగ్లాదేశ్ వంటి తక్కువ సుంకం ఉన్న దేశాలతో పోటీపడుతున్నందున పెద్ద, చిన్న పరిశ్రమలు కూడా తీవ్ర ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నాయి. అంతా స్థిరపడిన తరుణంలో అకస్మాత్తుగా వచ్చిన మార్పు తమ వ్యాపారాలను నాశనం చేసిందని సూరత్‌కు చెందిన జేపీ కాచివాలా కంపెనీ డైరెక్టర్ ధర్మేష్ కాచివాలా ఆవేదన వ్యక్తం చేశారు. 'మేం పూర్తిగా అమెరికా మార్కెట్‌పై ఆధారపడ్డాం. యూఎస్ వినియోగదారులు కోరినట్టుగా అధిక నాణ్యతతో కూడిన వస్త్రాలను తయారు చేస్తాం. కాబట్టి, మా పెట్టుబడి ఎక్కువగా ఉంటుంది. సుంకాల నేపథ్యంలో దేశీయ మార్కెట్లపై దృష్టిసారించాలని ఇప్పుడు సలహా ఇస్తున్నారు. కానీ, పోటీ తీవ్రంగా ఉంది. అంతేకాదు, దేశీయ మార్కెట్ లాభదాయకం కాదు' అని ఆయన చెప్పారు. దేశంలోని వస్త్ర పరిశ్రమ కుదేలైంది. ఒక్క సూరత్‌లోనే ఉత్పత్తిలో 30-40 శాతం క్షీణత, రూ.7,200 కోట్లకు పైగా ఆదాయం కోల్పోయినట్టు అంచనా. ఈ నేపథ్యంలో కర్మాగారాలు పనిదినాలను తగ్గించుకుంటున్నాయి. డిమాండ్ పడిపోవడంతో వస్త్ర పరిశ్రమలు ప్రమాదంలో పడ్డాయి. పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో దేశీయ మార్కెట్‌లో ప్రస్తుతం డిమాండ్ ఎక్కువగా ఉంది. కానీ, ఇది మూణ్నాలుగు నెలల్లో తగ్గిపోతుందని కాచివాలా అంచనా వేశారు. 'మేం ఇతర ఎగుమతి మార్కెట్లను అన్వేషిస్తున్నాం. కానీ, కొత్త మార్కెట్లలో పాగా వేసేందుకు కనీసం ఆరు నెలల సమయం పడుతుంది. అమెరికాతో పోలిస్తే యూరోపియన్ మార్కెట్ల పరిమాణం చాలా తక్కువ. గత మూడు నెలలుగా మా పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు' అని ఆయన చెప్పారు. సుంకాల ప్రభావాన్ని అధిగమించడానికి ఎగుమతిదారులు గల్ఫ్, ఆగ్నేయాసియాలోనూ భారీ డిస్కౌంట్లను అందిస్తున్నారు. ప్రత్యామ్నాయ ఉత్పత్తి స్థావరాలను అన్వేషిస్తున్నారు. యూకేతో భారత్ చేసుకుంటున్న స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాలతో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. అయితే, అమెరికా సుంకాల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రస్తుత రుణాల చెల్లింపుపై తాత్కాలికంగా వెసులుబాటు ఇవ్వాలని, మూలధన వ్యయం కోసం పూచీకత్తు లేని రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని వస్త్ర పరిశ్రమలు కోరుతున్నాయి. ముడి పదార్థాల దిగుమతులపై ఉన్న ఆంక్షలు, దిగుమతి సుంకాలను తొలగించాలని అభ్యర్థిస్తున్నాయి. అంతేకాదు, సిబిల్ స్కోర్‌ను ప్రభావితం చేయకుండా రుణాలపై వడ్డీ మినహాయింపులను ఆశిస్తున్నాయి. ప్రభుత్వం ఉపశమన ప్యాకేజీని ప్రకటిస్తే తాత్కాలికంగా ఊపిరి పీల్చుకుంటామని, కార్మికుల ఉపాధిని కాపాడుకోగలమని పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి.



# జిన్‌పింగ్‌తో భేటీ అద్భుతంగా జరిగింది.. చైనాపై టారిఫ్‌లను తగ్గిస్తున్నా : ట్రంప్

అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరు దేశాల అధినేతలు భేటీ అయ్యారు. దక్షిణ కొరియా వేదికగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా చైనాకు ట్రంప్ గుడ్‌న్యూస్ చెప్పారు. చైనాపై విధించిన టారిఫ్‌లను 10శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. బుసాన్‌లో దాదాపు రెండు గంటల పాటూ జరిగిన భేటీలో పలు అంశాలపై ఇరువురూ చర్చించారు. ఇక భేటీ అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. జిన్‌పింగ్‌తో సమావేశం అద్భుతంగా జరిగిందని తెలిపారు. అనేక అంశాలపై చర్చించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఫెంటనిల్ పేరుతో చైనాపై విధించిన 20శాతం సుంకాలను 10శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఇక ఈ భేటీలో సోయాబీన్ కొనుగోళ్లను తిరిగి ప్రారంభించడం, అరుదైన ఖనిజాల ఎగుమతికి సంబంధించిన సమస్యలు పరిష్కారమైనట్లు ట్రంప్ తెలిపారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు కురిపించారు. ఆయన ఓ గొప్ప నేత అని కొనియాడారు. ఆయనకు 10కి 12 మార్కులు ఇస్తానని ట్రంప్ వ్యాఖ్యానించారు.

## మందుబాబులకు షాకింగ్ న్యూస్..

## మద్యం ధరలు పెంపు..! ఎంతంటే..?



సమ్మర్‌లో చిల్ బీర్ తాగాలనుకునేవారికి షాక్ తగలనుంది. బీర్ల ధరలు ఒక్కసారిగా పెంచేందుకు కంపెనీలు రెడీ అవుతున్నాయి. యుద్ధ పరిస్థితులు క్రమంలో ప్యాకేజింగ్, సీసాల ధరలు పెరిగాయి. దీంతో కంపెనీలపై అదనపు భారం పడుతోంది. ఈ క్రమంలో ధరల పెంపు ఉండనుంది. మందుబాబులకు బిగ్ షాక్. బీర్ల ధరలు పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఖర్చులు పెరుగుతున్న క్రమంలో ధరలను పెంచేందుకు కంపెనీలు సిద్ధమవుతున్నాయి. బీర్ల ఉత్పత్తికి ఖర్చు పెరిగిందని, దీని ధరలను పెంచక తప్పదని బ్రూవర్స్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. ఉత్పత్తి ట్యాక్సులు, ఇతర ఖర్చులు పెరగడంతో బీర్ల తయారీ కంపెనీలు సతమతమవుతున్నాయి. పన్నుల కారణంగా ఉత్పత్తి ఖర్చులు 12 నుంచి 15 శాతం వరకు పెరిగాయని, కంపెనీలపై అదనపు భారం పడుతుందని స్పష్టం చేసింది. ఇక బీరు సీసాల ధరలు కూడా భారీగా పెరిగాయి.

### పెరిగిన ఉత్పత్తి ఖర్చు

బీర్ సీసాల ధరలు 20 శాతం పెరిగాయి. ఇక ఇతర మెటిరీయల్ ఖర్చులు కూడా 20 నుంచి 25 శాతం పెరిగాయి. అంతేకాకుండా రవాణా ఖర్చులు కూడా 10 శాతం మేర పెరిగాయి. దీంతో బీర్ల తయారీకి అయ్యే ఖర్చులు పెరగడంతో వినియోగదారులపై ఈ భారాన్ని మోపేందుకు కంపెనీలు సిద్ధమవుతున్నాయి. నష్టంతో కంపెనీలు అమ్మకాలు జరపాల్సిన అవసరం ఉందని, దీని వల్ల రానున్న రోజుల్లో బీర్ల ధరలు పెంచక తప్పదని బ్రూవర్స్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. ఇప్పటికే బీర్ల ధరలు గణనీయంగా పెరిగాయి. మళ్లీ ఇప్పుడు పెంచితే మందుబాబులకు షాక్ అని చెప్పవచ్చు. దేశంలో ఏబీ ఇన్‌బెవ్, కార్ల్‌బర్గ్ కంపెనీలు 85 శాతం బీర్ అమ్మకాలను చేపడుతున్నాయి.

### పెరిగిన ప్యాకేజింగ్ ఖర్చులు

ఖర్చులు పెరుగుతుండటంతో బీర్ల ధరలను పెంచాలని కంపెనీలు భావిస్తున్నాయి. త్వరలోనే ధరల పెంపు ఉండొచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ప్యాకేజింగ్ ఖర్చులు పెరగడంతో కంపెనీలకు మార్జిన్ ఖర్చులు తగ్గుతున్నాయి. దీంతో తక్షణమే ధరలను పెంచేందుకు కంపెనీలు రెడీ అవుతున్నాయి. గత కొద్ది నెలల్లోనే బీర్ల ఉత్పత్తికి ఖర్చు 15 శాతం పెరిగింది. బీర్ల బాటిల్ గాజు ధర 20 శాతం పెరిగింది. ఇక ప్యాకేజింగ్‌కు కాగితం ధర 100 శాతం పెరిగింది. ఇక పీఈ, ఎల్‌డీపీఈ ప్లాస్టిక్ ధరలు 25 శాతం వరకు పెరిగాయి. ఈ క్రమంలో ప్రతీ బీర్ కేస్‌పై రూ.20 మేర ధరను పెంచేందుకు కంపెనీలు సిద్ధమవుతున్నాయి. కాగా మద్యం ధరలను పెంచే అంశం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంది. ఇది రాష్ట్రాల చేతుల్లో ఉంటుంది. దీంతో కంపెనీలు రాష్ట్రాలతో సంప్రదింపులు జరపాల్సి ఉంటుంది.

## మధ్యతరగతి వారికి గుడ్‌న్యూస్..

## కొత్త స్కీమ్‌కు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్!



కేంద్ర ప్రభుత్వం మాడిఫైడ్ ఉడాన్ పథకానికి రూ.28,840 కోట్ల బడ్జెట్‌తో ఆమోదం తెలిపింది. పదేళ్లలో దేశవ్యాప్తంగా 100 కొత్త విమానాశ్రయాలు, హెలిపోర్టులు, వాటర్ ఏరోడ్రోమ్‌ల నిర్మాణంతో సామాన్యులకు విమాన ప్రయాణం అందుబాటులోకి తేవడం లక్ష్యం. ఇది పర్యాటక రంగానికి ఊతమిచ్చి, వేల ఉద్యోగాలను సృష్టించి, ప్రాంతీయ అనుసంధానతను, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. దేశవ్యాప్తంగా విమాన ప్రయాణాన్ని సామాన్యులకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ మాడిఫైడ్ ఉడాన్ పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకానికి రూ.28,840 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించగా, రాబోయే పదేళ్లలో దేశవ్యాప్తంగా 100 కొత్త విమానాశ్రయాలను నిర్మించడమే లక్ష్యంగా నిర్ణయించారు. ఈ పథకం కేవలం ఎయిర్‌పోర్టుల నిర్మాణంతో మాత్రమే పరిమితం కాకుండా, హెలిపోర్టులు, వాటర్ ఏరోడ్రోమ్‌ల అభివృద్ధిని కూడా కలిగి ఉంది. ఇప్పటివరకు విమాన సౌకర్యం లేని మారుమూల ప్రాంతాలు, చిన్న పట్టణాలను జాతీయ విమాన రవాణా నెట్‌వర్క్‌లోకి తీసుకురావడమే ఈ ప్రణాళిక ప్రధాన ఉద్దేశ్యంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రాంతీయ అనుసంధానతను పెంచడం ద్వారా ప్రజలకు తక్కువ ఖర్చుతో విమాన ప్రయాణం అందించడమే కాకుండా, మధ్యతరగతి ప్రజల కలలను సాకారం చేయాలనే లక్ష్యాన్ని కేంద్రం ముందుంచింది. మాడిఫైడ్ ఉడాన్ పథకం అమలు వల్ల పర్యాటక రంగానికి కొత్త ఊపు లభించనుంది. ముఖ్యంగా పర్యాటక ప్రాధాన్యత గల ప్రాంతాలకు సులభంగా చేరుకునే అవకాశం పెరగడంతో దేశీయ పర్యాటకంలో వృద్ధి చోటు చేసుకుంటుందని భావిస్తున్నారు. అంతేకాకుండా, చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపార అవకాశాలు పెరిగి స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు సృష్టించబడతాయని అంచనా. విమానాశ్రయాల నిర్మాణం, నిర్వహణ, సంబంధిత సేవల రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా విమాన సౌకర్యం కల్పించడమే మా ప్రాధాన్యత అని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ఈ 100 కొత్త విమానాశ్రయాలు ఎక్కడ నిర్మించబడతాయన్న వివరాలు ఇంకా వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్ అమలు దశపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## ఆధార్ కార్డు ఉంటే ప్రతీ నెలా మీ అకౌంట్లోకి రూ.3 వేలు..

## కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం..



కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతీ నెలా రూ.3 వేల పెన్షన్ పొందాలనుకుంటున్నారా.. అయితే మీకు ఆ అవకాశం అందుబాటులో ఉంది. కేవలం నెలకు రూ.55 ప్రీమియం చెల్లిస్తే 60 ఏళ్ల తర్వాత నెల నెలా రూ.3 వేల పెన్షన్ పొందవచ్చు. ఇవి నేరుగా బ్యాంక్ అకౌంట్లో జమ అవుతాయి. కేంద్ర ప్రభుత్వం వివిధ వర్గాల కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది. అందులో భాగంగా వీధి వ్యాపారులు, భవన నిర్మాణ కార్మికులు, గృహ సహాయకుల కోసం ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్ ధన్ పథకాన్ని మోదీ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చింది. వీరికి నెలకు రూ.3 వేల పెన్షన్ అందిస్తోంది. రిటైర్మెంట్ తర్వాత ప్రతీ నెలా ఈ పెన్షన్ అందుతుంది. ఈ పథకంలో చేరాలంటే ముందుగా దరఖాస్తు చేసుకోవాలి.. అంతేకాకుండా కొంతమొత్తంలో ప్రీమియం చెల్లించాలి.. ఈ వివరాలేంటో ఇప్పుడు చూద్దాం.

### అర్హతలు ఇవే..

18 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలి
నెలవారీ ఆదాయం రూ.15 వేల కంటే తక్కువగా ఉండాలి
ఈపీఎఫ్, ఎన్‌పీఎస్ వంటి సౌకర్యాలు ఉండకూడదు

### ప్రీమియం ఎంత..?

వయస్సు, మీరు రిటైర్మెంట్ తర్వాత ఎంతవరకు పెన్షన్ పొందాలని అనుకుంటున్నారు అనే దానిని బట్టి ప్రీమియం ఉంటుంది. కానీ ప్రీమియం చాలా తక్కువగా ఉంటుంది. మీరు 18 ఏళ్ల వయస్సులో చేరితే నెలకు రూ.55 ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. ప్రభుత్వం కూడా అందుకు సమానంగా రూ.55 చెల్లిస్తుంది. వయస్సు పెరిగే కొద్ది ఇందులో చేరితే ప్రీమియం ఎక్కువగా చెల్లించాల్సి ఉంటుంది. ఇక 60 ఏళ్లు వచ్చేంతవరకు అదే ప్రీమియం చెలించాల్సి ఉంటుంది. 60 ఏళ్ల దాటాక మీకు ప్రతీ నెలా రూ.3 వేల పెన్షన్ అందిస్తారు. ఒకవేళ పెన్షన్‌దారుడు మరణిస్తే.. జీవిత భాగస్వామికి 50 శాతం పెన్షన్ అందుతుంది. అంటే ప్రతీ నెలా రూ.1500 ఇస్తారు.

### దరఖాస్తు చేసుకోవడం ఎలా..?

ఈ పథకంలో చేరడం చాలా సులువు. ఆన్ లైన్‌లోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చు. లేదా సమీపంలోని కామన్ సర్వీసెస్ సెంటర్‌కు వెళ్లి అప్లై చేసుకోవచ్చు. కేవలం ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ సమర్పిస్తే సరిపోతుంది. ఇక మీరే స్వయంగా దరఖాస్తు చేసుకోవాలనుకుంటే కేంద్ర ప్రభుత్వ మాన్ ధన్ పోర్టల్‌లోకి వెళ్లి అప్లై చేసుకోవచ్చు. ఇప్పటివరకు దాదాపు 52.5 లక్షల మంది ఈ స్కీమ్‌లో చేరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌న్లు కాకుండా కుటుంబానికి ఆర్థిక భరోసా కూడా దీని ద్వారా కల్పించవచ్చు.

## హోటల్స్, రెస్టారెంట్లకు వెళుతున్నారా..?

## కేంద్రం నుంచి భారీ ఊరట.. డబ్బులు ఆదా అయినట్లే..



కేంద్రం కీలక ప్రకటన చేసింది. గ్యాస్ కొరత క్రమంలో హోటళు,, రెస్టారెంట్లు మెనూలో ధరలను పెంచేశాయి. అంతేకాకుండా గ్యాస్ బిల్లు పేరుతో ప్రత్యేక ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. దీనిపై కేంద్ర ప్రభుత్వం సీరియస్ అయింది. అదనపు ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత నేపథ్యంలో హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, ఇతర ఆహార పదార్థాల షాపులు రేట్లను పెంచుతున్నాయి. ఆహార పదార్థాల ధరలు ఒకేసారి భారీగా పెంచాయి. గ్యాస్ ధరలు పెరగడం, సిలిండర్ల కొరత వేళ ధరలను భారీగా పెంచాయి. ఇక గ్యాస్ బిల్లు పేరుతో అదనంగా ఛార్జీలు వసూలు చేస్తున్న బిల్లు ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గ్యాస్ కొరతను బూచిగా చూపించి అదనపు ఛార్జీలను నిర్వహకులు వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం సీరియస్ అయింది. కస్టమర్ల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఎల్పీజీ ఛార్జీలు, ఇంధన వ్యయం పేరుతో అదనపు రుసులు వసూలు చేయవద్దని కేంద్ర వినియోగదారుల పరిరక్షణ అథారిటీ స్పష్టం చేసింది.

### మెనూలోని ధరలే ఫైనల్

హోటళ్ల నిర్వాహకులు అదనపు ఛార్జీలు వసూలు చేస్తుండటంపై జాతీయ వినియోగదారుల హెల్ప్ లైన్ నెంబర్‌కు కాల్స్ వస్తున్నాయి. అంతేకాకుండా సోషల్ మీడియాలో కూడా ఫొటోలు వైరల్ అవుతున్నాయి. దీంతో కేంద్రం స్పందించింది. మెనూలో పేర్కొన్న ధరల కంటే అదనపుంగా వసూలు చేయవద్దని, వినియోగదారులను ఇబ్బంది పెట్టవద్దని సూచించింది. వినియోగదారుల చట్టం రూల్స్‌ను పాటించాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపింది.

### 50 శాతం పెరిగిన వాణిజ్య సిలిండర్ సరఫరా

వాణిజ్య సిలిండర్ల సరఫరా 50 శాతం పెరిగినట్లు కేంద్రం బుధవారం ప్రకటించింది. వాణిజ్య సిలిండర్లను సరఫరా పెరిగిందని, గ్యాస్ కొరత లేదని చెబుతోంది. త్వరలో పూర్తి స్థాయిలో వాణిజ్య సిలిండర్ల సరఫరా యథాతథంగా జరుగుతుందని స్పష్టం చేసింది. ప్రజలు భయాందోళనకు గురి కావొద్దని సూచించింది. హార్ముజ్ జలసంధి భారత్‌కు ఇరాన్ తెరిసింది. భారత నౌకలను అనుమతిస్తోంది. దీని వల్ల గ్యాస్‌తో కూడిన నౌకలు భారత్‌కు వస్తున్నాయి.

## ఒకే బ్యాంకులో రెండు లేదా మూడు అకౌంట్లను ఓపెన్ చేయవచ్చా..?

## బ్యాంకింగ్ రూల్స్ ఏం చెబుతున్నాయి..?




ఆర్థిక కార్యకలాపాల కోసం ఎక్కువమంది రెండు లేదా అంతకంటే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లను వినియోగిస్తూ ఉంటారు. ఇక ఒకే బ్యాంకులో కూడా ఒకటి కంటే ఎక్కువ అకౌంట్లను కలిగి ఉంటారు. ఇలా ఒకే బ్యాంకులో ఎక్కువ అకౌంట్లను తెరవొచ్చా.. బ్యాంకింగ్ రూల్స్ ఏం చెబుతున్నాయి..? ప్రభుత్వ పథకాల సొమ్మును నేరుగా పొందేందుకు, ఆర్థిక లావాదేవీలు నిర్వహించుకునేందుకు, డబ్బులు పొదుపు చేసుకునేందుకు ప్రతీఒక్కరికీ బ్యాంక్ అకౌంట్ అనేది తప్పనిసరి. ఇప్పటికాలంలో ప్రతీఒక్కరూ తప్పనిసరిగా ఏదైనా ఒక బ్యాంక్ అకౌంట్ కలిగి ఉంటున్నారు. ఇక ఒకటి కంటే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లను మెయింటైన్ చేసేవారు కూడా చాలామందే ఉన్నారు. ఆర్థిక అవసరాల కోసం ఎక్కువశాతం మంది రెండు లేదా అంతకంటే ఎక్కువ బ్యాంక్ ఖాతాలను కూడా వాడుతున్నారు. వేర్వేరు బ్యాంకుల్లో అకౌంట్లను కలిగి ఉంటుండగా.. ఒకే బ్యాంకులో ఒకటి కంటే ఎక్కువ అకౌంట్లను ఓపెన్ చేయవచ్చా? అనే అనుమానం చాలామందికి ఉంటుంది. దానికి సమాధానం ఇందులో చూద్దాం.

### ఒకే బ్యాంకులో రెండు అకౌంట్లు ఉండవచ్చా..?

ఒకే బ్యాంకులో ఒకటి కంటే ఎక్కువ అకౌంట్లను ఓపెన్ చేసే అవకాశం ఉంది. ఒకటి సేవింగ్స్ అకౌంట్, మరొకటి జాయింట్ అకౌంట్.. ఫిక్స్‌డ్ డిపాజిట్ అకౌంట్.. ఇలా ఒకే బ్యాంకులో మల్టీపుల్ అకౌంట్లు తెరవొచ్చు. ఇందుకు బ్యాంకింగ్ రూల్స్ అనుమతిస్తున్నాయి. అయితే బ్యాంకుల వ్యక్తిగత నిబంధనలను బట్టి ఇవి మారుతూ ఉంటాయి.

### బ్యాంక్ అకౌంట్లపై లిమిట్ ఉందా..?

ఇక ఎన్ని బ్యాంక్ అకౌంట్లను ఒక వ్యక్తి కలిగి ఉండాలనే దానిపై నిబంధనలు ఏం లేవు. ఎన్ని ఖాతాలను అయినా కలిగి ఉండవచ్చు. అయితే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లను కలిగి ఉండటం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుంది. ఎందుకంటే ప్రతీ బ్యాంక్ అకౌంట్లలో మినిమం బ్యాలెన్స్‌ను ఎల్లప్పుడూ ఉంచాల్సి ఉంటుంది. ఒకవేళ మెయింటైన్ చేయకపోతే బ్యాంకులు జరిమానా విధిస్తూ ఉంటాయి. అంతేకుండా ఎక్కువ బ్యాంకు అకౌంట్లు ఉంటే వాటిని ట్రాక్ చేయడం కూడా కష్టంగా ఉంటుంది. దీంతో రెండు లేదా మూడు అకౌంట్లు కలిగి ఉంటే మంచిదని, అంతకంటే ఎక్కువ అవసరం లేదని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ బ్యాంక్ అకౌంట్లు ఉంటే డెబిట్ కార్డ్ ఛార్జీలు, ఎస్ఎంఎస్‌లు పొందేందుకు వార్షిక సర్వీస్ ఛార్జీలు వంటివి చెల్లించాల్సి ఉంటుంది. దీంతో మీకు ఆర్థికంగా నష్టమే జరుగుతుంది.

### ఇలా చేస్తే ప్రయోజనం

అత్యవసర అవసరాల కోసం సేవింగ్స్ అకౌంట్ ఒకటి ఉండాలి. ఇక దీర్ఘకాలంలో డబ్బులు పొదుపు చేసుకునేందుకు మరో అకౌంట్ ఉండాలి. ఇక ఏమైనా ఇన్వెస్ట్‌మెంట్స్ చేస్తుంటే దాని కోస ప్రత్యేక అకౌంట్ తెరవాలి. ఇలా చేయడం వల్ల ఎందుకు ఎన్ని డబ్బులు ఖర్చు పెడుతున్నామనే విషయాలు సులువుగా తెలుస్తాయి. దీని వల్ల మన ఆర్థిక విషయాలను ప్లాన్ చేసుకోవచ్చు.

## పెట్రోల్ బంక్‌లు బంద్.. కేంద్ర ప్రభుత్వం నుంచి రియాక్షన్.. కీలక ప్రకటన జారీ..







దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత అంటూ వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. దేశంలో ఇంధన కొరత లేదని స్పష్టం చేసింది. దేశంలో సరిపడ నిల్వలు ఉన్నాయని, ప్రజలు భయపడవద్దని సూచించింది. భయంతో అవసరం లేకపోయినా పెట్రోల్ బ్యాంక్‌ల వద్ద క్యూలు కట్టవద్దని సూచించింది.దేశంలో పెట్రోల్ బంక్‌ల వద్ద క్యూలైన్లు, నో స్టాక్ బోర్డులు ప్రదర్శిస్తున్నట్లు వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఇంధన నిల్వలు, గ్యాస్ సరఫరాలపై పెట్రోలియం శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. దేశంలో తగినంత ఇంధన నిల్వలు ఉన్నాయని, రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని తెలిపింది. 26 కోట్ల టన్నుల చమురు అందుబాటులో ఉందని, పెట్రోల్, డీజిల్ కొరత లేదని స్పష్టం చేసింది. అటు ఎల్పీజీ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేవని, వాణిజ్య గ్యాస్ కేటాయింపు 50 శాతం పెంచినట్లు వెల్లడించింది. గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్స్ 92 శాతానికిపైగా జరుగుతున్నాయని, దుష్ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని పెట్రోలియం శాఖ సూచించింది.

### దేశంలో కొరత లేదు

దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడనుందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతో ప్రజలు ఉలిక్కిపడుతున్నారు. పెట్రోల్ బంక్‌ల వద్దకు క్యూ కడుతున్నారు. ముందుగానే ఫుల్ ట్యాంక్ చేయించుకుంటున్నారు. అలగే డబ్బాలు, బాటిళ్లలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకుంటున్నారు. దేశవ్యాప్తంగా పలుచోట్ల పెట్రోల్ బంక్‌ల వద్ద వాహనదారులు క్యూ కడుతుండటంతో స్టాక్ అయిపోతుంది. దీంతో నో స్టాక్ బోర్డులతో పెట్రోల్ బంక్‌లు మూతపడ్డ వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో త్వరలో పెట్రోల్ కొరత ఏర్పడనుందనే ప్యానిక్ ప్రజల్లో నెలకొంది. సరిపడ నిల్వలు ఉన్నాయని, అలాంటి కొరత ఏం లేదని కేంద్రం క్లారిటీ ఇస్తున్నా.. ప్రజల్లో మాత్రం ఆందోళన నెలకొంది.

### త్వరలో ధరలు పెరుగుతాయా..?

గ్యాస్ తరహాలోనే త్వరలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయనే ప్రచారం సాగుతోంది. ఇప్పటికే పవర్ పెట్రోల్ ధర లీటర్‌పై రూ.2 పెరగ్గా.. ఇటీవల వాణిజ్య డీజిల్ ధరలను కూడా పెంచారు. త్వరలో సాధారణ పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరుగుతాయనే వార్తలు వస్తున్నాయి. దీంతో పాటు కొరత ఏర్పడుందనే వార్తలతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ముందుగానే పెట్రోల్ బంక్‌ల వద్దకు వెళ్లి ఫుల్ ట్యాంక్ చేయించుకుంటున్నారు.

### ఆర్సీబీకి కోలుకోలేని దెబ్బ..

# తొలి మ్యాచ్‌కే స్టార్ బౌలర్ దూరం

**ఐపీఎల్లో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో రాత్రి 7:30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే, కింగ్ కోహ్లీ సేన గెలుపుతో బోణీ కొట్టాలని చూస్తుంటే, మ్యాచ్‌కు ముందే ఆర్సీబీకి ఒక గట్టి షాక్ తగిలింది.**



ఐపీఎల్ 2026 అసలైన మజా రేపటి నుంచే (మార్చి 28) మొదలవ్వనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , తమ మొదటి పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్ తో తలపడనుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో రాత్రి 7:30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే, కింగ్ కోహ్లీ సేన గెలుపుతో బోణీ కొట్టాలని చూస్తుంటే, మ్యాచ్‌కు ముందే ఆర్సీబీకి ఒక గట్టి షాక్ తగిలింది. ఆ జట్టు ప్రధాన బౌలర్ ఈ కీలకమైన ఓపెనింగ్ మ్యాచ్‌కు దూరం కావడం అభిమానులను కలవరపెడుతోంది. ఐపీఎల్ 2026 ప్రారంభానికి కొన్ని గంటల ముందే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు చేదు వార్త అందింది. ఆ జట్టు ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ ఫిట్‌నెస్ కారణాలతో తొలి మ్యాచ్‌కు అందుబాటులో ఉండటం లేదు. నిజానికి హేజిల్‌వుడ్ గురువారమే బెంగళూరు చేరుకున్నప్పటికీ, అతను ఇంకా పూర్తిగా కోలుకోలేదని సమాచారం. ఆర్సీబీ హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్ ఈ విషయాన్ని ధృవీకరిస్తూ.. "జోష్ ప్రస్తుతం బరిలోకి దిగడానికి సిద్ధంగా లేడు, మేము అతని ఫిట్‌నెస్‌ను నిశితంగా గమనిస్తున్నాము" అని పేర్కొన్నారు.

గత కొంతకాలంగా హేజిల్‌వుడ్ అకిలెస్ హీల్ (మడమ గాయం), హామ్‌స్ట్రింగ్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ గాయాల కారణంగానే అతను ప్రసిద్ధ యాషెస్ సిరీస్‌తో పాటు టీ20 వరల్డ్ కప్ 2026లో కూడా ఆస్ట్రేలియా జట్టులో చోటు కోల్పోయాడు. నవంబర్ 2025 నుంచి అతను మైదానానికి దూరంగానే ఉన్నాడు. చాలా కాలం తర్వాత ఐపీఎల్‌తో రీఎంట్రీ చేస్తాడని ఆశించిన అభిమానులకు, అతని గైర్హాజరీ తీవ్ర నిరాశను మిగిల్చింది. హేజిల్‌వుడ్ స్థానంలో జట్టులో ఎవరిని తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఆర్సీబీ గతేడాది ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడటంలో జోష్ హేజిల్‌వుడ్ పాత్ర మరువలేనిది. గత సీజన్‌లో అతను 12 మ్యాచ్‌లు ఆడి ఏకంగా 22 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా 8.77 ఎకానమీతో అత్యంత పొదుపుగా బౌలింగ్ చేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేశాడు. ఇప్పుడు అతను లేకపోవడంతో ఆర్సీబీ బౌలింగ్ విభాగం కాస్త బలహీనంగా కనిపిస్తోంది. మహమ్మద్ సిరాజ్, యశ్ దయాల్ వంటి ఇతర పేసర్లు ఇప్పుడు అదనపు బాధ్యతను మోయాల్సి ఉంటుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో ఈసారి ట్రావిస్ హెడ్, హెన్రిక్ క్లాసెన్ వంటి భారీ హిట్టర్లు ఉన్నారు. చిన్నస్వామి వంటి చిన్న స్టేడియంలో వారిని అడ్డుకోవాలంటే హేజిల్‌వుడ్ వంటి అనుభవం ఉన్న బౌలర్ అవసరం చాలా ఉంది. అయినప్పటికీ, విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్ వంటి స్టార్ బ్యాటర్లతో ఆర్సీబీ పటిష్టంగానే ఉంది. రేపు రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానున్న ఈ పోరులో గెలిచి, టైటిల్ డిఫెన్స్‌ను ఘనంగా ప్రారంభించాలని బెంగళూరు పట్టుదలతో ఉంది.

### ఐపీఎల్ 19వ సీజన్ స్పెషల్ అట్రాక్షన్..

# కామెంటరీ బాక్స్‌లోకి తమిళ్ తంబీ ఎంట్రీ

**ఐపీఎల్ 2026 కామెంటరీ ప్యానెల్ ప్రకటన వచ్చేసింది. హిందీలో అశ్విన్, ఇంగ్లీష్ లో డారెన్ గంగా వంటి దిగ్గజాలు తమ మాటలతో అలరించనున్నారు. డారెన్ గంగా ఆటగాడిగా కంటే కామెంటరేటర్‌గా ఆయనకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు లభించింది.**



ఐపీఎల్ 19వ సీజన్ రేపటి నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో క్రికెట్ అభిమానులకు డబుల్ ధమాకా ఇచ్చేలా కామెంటరీ ప్యానెల్ ప్రకటన వచ్చేసింది. ఈసారి మైదానంలో ఆటగాళ్లు సిక్సర్లు కొడుతుంటే, కామెంటరీ బాక్స్‌లో దిగ్గజాలు తమ మాటలతో మ్యాజిక్ చేయనున్నారు. అయితే ఈ జాబితాలో ఒక ఆసక్తికరమైన పేరు అందరినీ ఆకర్షిస్తోంది. వెస్టిండీస్ మాజీ కెప్టెన్, ప్రస్తుతం ప్రముఖ కామెంటరేటర్ అయిన డారెన్ గంగా గురించి ఇప్పుడు నెట్టింట చర్చ జరుగుతోంది. ఆయన క్రికెట్ కెరీర్ కంటే, ఆయన వ్యక్తిగత జీవితం వెనుక ఉన్న ఒక చిన్నపాటి సెంటిమెంట్ కథ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

డారెన్ గంగా

వెస్టిండీస్ మాజీ కెప్టెన్ డారెన్ గంగా తన కెరీర్‌లో 48 టెస్టులు, 35 వన్డేలు ఆడారు. అయితే ఆటగాడిగా కంటే కామెంటరేటర్‌గా ఆయనకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు లభించింది. కానీ ఆయన వ్యక్తిగత జీవితం చాలా సింపుల్ గా ఉంటుంది. ట్రినిడాడ్‌లో ఆయనకు ఒక జ్యూస్ సెంటర్ ఉంది, దాని పేరు గంగా జ్యూస్ బార్. దీనిని ఆయన భార్య పరిణీత విజయవంతంగా నడుపుతున్నారు. ఆస్ట్రేలియాలో పుట్టి న్యూయార్క్‌లో పెరిగిన పరిణీతకు భారతీయ సంస్కృతి అంటే చాలా ఇష్టం. 2020 లాక్ డౌన్ సమయంలో తన భార్య సూచన మేరకే గంగా ఈ వ్యాపారం ప్రారంభించారు. ఇప్పుడు ఆయన ఐపీఎల్ ఇంగ్లీష్ కామెంటరీ ప్యానెల్ లో కీలక సభ్యుడిగా ఉన్నారు.

కామెంటరీ బాక్స్‌లోకి అశ్విన్ ఎంట్రీ

ఈ సీజన్‌లో మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. భారత దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కామెంటరేటర్‌గా అవతారమెత్తడం. సాధారణంగా అశ్విన్ మాతృభాష తమిళం, ఆయన ఇంగ్లీష్ లో అనర్గళంగా మాట్లాడగలరు. కానీ ఈసారి ఆయన హిందీ ప్యానెల్‌లో కామెంటరీ చేయనుండటం విశేషం. తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా ఇప్పటికే హిందీలో విశ్లేషణలు చేస్తూ అభిమానులను అలరిస్తున్న అశ్విన్, ఇప్పుడు ప్రత్యక్షంగా ఐపీఎల్ మైదానంలో తన విశ్లేషణలతో ఆకట్టుకోనున్నారు.

ఐపీఎల్ 2026 కామెంటరీ ప్యానెల్స్ వివరాలు ఇంగ్లీష్ కామెంటరీ టీమ్: డారెన్ గంగాతో పాటు ఏబీ డివిలియర్స్, డేల్ స్టెయిన్, ఫాఫ్ డుప్లెసిస్, కెవిన్ పీటర్సన్, ఆరోన్ ఫించ్, ఇయాన్ మోర్గాన్, మైఖేల్ క్లార్క్, మిచెల్ మెక్లెనాగన్, దీప్ దాస్‌గుప్తా, సునీల్ గవాస్కర్, రవిశాస్త్రి, హర్షా భోగ్లే, ఇయాన్ బిషప్, సైమన్ డౌల్, డానియల్ మోరిసన్, నిక్ నైట్, గ్రేమ్ స్మిత్ వంటి దిగ్గజాలు ఉన్నారు.

హిందీ కామెంటరీ టీమ్: రవిచంద్రన్ అశ్విన్ తో పాటు సురేష్ రైనా, హర్భజన్ సింగ్, ఇర్ఫాన్ పఠాన్, వీరేంద్ర సెహ్వాగ్, అనిల్ కుంబ్లే, పీయూష్ చావ్లా, ఉమేష్ యాదవ్, ఆకాష్ చోప్రా, ఛతేశ్వర్ పుజారా, ఆదిత్య తారే, నవజ్యోత్ సింగ్ సిద్ధూ, సునీల్ గవాస్కర్, సంజయ్ బంగర్, అజయ్ జడేజా, మహమ్మద్ కైఫ్, సబా కరీమ్, దీప్ దాస్‌గుప్తా, పదంజీత్ సెహ్రావత్, అనంత్ త్యాగి, సునీల్ తనేజా ఉండనున్నారు.

## హార్దిక్ మంచి మనసు- ఆ 11మందికి క్యాష్ రివార్డ్- ఎందుకంటే

**హార్దిక్ పాండ్య మంచి మనసు- ఐపీఎల్ ప్రారంభానికి ముందు గ్రౌండ్ స్టాఫ్‌కు భారీ నజరానా!**

టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ హార్దిక్ పాండ్య తన మంచి మనసు చాటుకున్నాడు. ముంబయి వాంఖడే స్టేడియంలోని గ్రౌండ్ద స్టాఫ్ కు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు. 11 మంది స్టాఫ్ కు నగదు బహుమతి ఇచ్చాడు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీంతో నెటిజన్లు హార్దిక్ గొప్ప మనసును ప్రశంసిస్తున్నారు. ఇంతకీ గ్రౌండ్ స్టాఫ్ కు హార్దిక్ ఎందుకు చెక్ ఇచ్చాడు? వాళ్లకు ఇచ్చిన మాటేంటంటే హార్దిక్ స్టాఫ్ సహాయం!

హార్దిక్ కొంతకాలం విశ్రాంతి తర్వాత ఇటీవల టీ20 వరల్డ్ కప్ లో బరిలో దిగాడు. అయితే ఇందులో పాల్గొనేందుకు టోర్నీకి ముందు అతడు బాగా కష్టపడ్డాడు. వాంఖడే స్టేడియంలో ఫిట్ నెస్ కోసం నెట్స్ లో తీవ్రంగా చెమటోడ్చాడు. బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లో మెరుగుపర్చుకునేందుకు నెట్స్‌లో అర్ధరాత్రి దాకా బాగా కష్టపడ్డాడు. అయితే ఆ సమయంలో గ్రౌండ్ స్టాఫ్ తమ విధులు ముగినప్పటికీ హార్దిక్ కోసం అక్కడే ఉన్నారు. తనకు అదనపు సౌకర్యాలు చేశారట. ప్రాక్టీస్ కోసం హార్దిక్ కు నెట్స్ రెడీ చేయడం, పిచ్ ను చూసుకోవడంలాంటి అనేక సౌకర్యాలు చేశారు. అయితే తమ విధులు ముగిసినా తన కోసం అదనపు గంటలు అక్కడే సమయం కేటాయిస్తున్న గ్రౌండ్ స్టాఫ్ కు హార్దిక్ అప్పుడే ఓ మాట ఇచ్చాడట. వాళ్లందరికీ మంచి గిఫ్ట్ ఇస్తానని చెప్పాడట. ఆ తర్వాత అతడు టీ20 వరల్డ్ కప్ లో ఆడాడు. ఈ టోర్నీలో హార్దిక్ వ్యక్తిగత ప్రదర్శన కూడా ఆశించిన స్థాయిలోనే ఉంది. దీంతో స్టాఫ్ కు ఇచ్చిన మాట ఇలా క్యాష్ రివార్డ్ ఇచ్చి నిలబెట్టుకున్నాడు. గురువారం ముంబయి ఇండియన్స్ టీమ్ ప్రాక్టీస్ ముగిసిన తర్వాత హార్దిక్ గ్రౌండ్ స్టాఫ్ తో కలిశాడు. ఈ చెక్కులను వాళ్లకు స్వయంగా అందించాడు. కాగా,

# IPL నుంచి బ్యాన్ అయిన 8మంది క్రికెటర్లు- లిస్ట్‌లో ఇండియన్ ప్లేయర్లు కూడా!



**భారత క్రికెటర్లతో సహా 8 మంది ఆటగాళ్లను ఐపీఎల్ నుంచి బ్యాన్ చేసిన మరి వాళ్లు ఎవరంటే**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ శనివారం (మార్చి 28న) ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో అందరూ రికార్డులు, థ్రిల్లింగ్ మ్యాచ్ ల గురించే చర్చించుకుంటారు. కానీ, ఐపీఎల్ లో రికార్డులే కాదు, కాంట్రవర్సీలు కూడా అనేకం ఉన్నాయి. అంపైర్ల తప్పిదాలు, ఆటగాళ్ల మధ్య వివాదాలూ ఉన్నాయి. అయితే వీటన్నింటిని అంటుంచితే పలువురు క్రికెటర్లు ఆయా కారణాల వల్ల ఐపీఎల్ నుంచి నిషేధం కూడా ఎదుర్కొన్నారు. రీసెంట్ గా 2026 లీజన్ టోర్నమెంట్ ప్రారంభానికి ముందే, ఇంగ్లాండ్ ఓపెనర్ బెన్ డకెట్ ఈ లీగ్ నుంచి తన పేరును ఉపసంహరించుకున్నాడు. దీంతో అతడిని బీసీసీఐ ఐపీఎల్ నుంచి నిషేధించే అవకాశం ఉంది. గతేడాది డకెట్ సహచర ఆటగాడు హ్యారీ బ్రూక్ కూడా ఇదే విధంగా ప్రవర్తించడంతో అతనిపై బీసీసీఐ వేటు వేసింది. రెండేళ్లు ఐపీఎల్ లో ఆడనుండా నిషేధం విధించింది. ఈ క్రమంలో ఇప్పటివరకు ఐపీఎల్ నుంచి దీజజ× బ్యాన్ చేసిన ఆటగాళ్లెవరో చూద్దాం!

ప్రవీణ్ తాంబే

"వయస్సు అనేది ఒక సంఖ్య మాత్రమే" అనే నానుడిని నిజం చేసిన ఆటగాడు ప్రవీణ్ తాంబే. 41ఏళ్ల వయసులో రాజస్థాన్ రాయల్స్ తరపున 2013లో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. 2016 వరకు ఐపీఎల్ ఆడిన అతడు మొత్తం 33 మ్యాచ్‌ల్లో బరిలో దిగాడు. ఇందులో 7.75 ఎకానమీతో 28 వికెట్లు పడగొట్టాడు. అయితే ముందస్తు అనుమతి లేకుండా ఇతర దేశాలలో ఫ్రాంచైజీ క్రికెట్‌లో పాల్గొన్నందుకు బీసీసీఐ అతనిని ఐపీఎల్ లో ఆడకుండా నిషేధించింది.

స్టీవ్ స్మిత్

ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ 2018 మార్చిలో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ మ్యాచ్ సందర్భంగా 'బాల్ ట్యాంపరింగ్' వివాదంలో చిక్కుకున్నాడు. ఈ సంఘటన తర్వాత క్రికెట్ ఆస్ట్రేలియా స్మిత్‌పై ఏడాది పాటు నిషేధం విధించింది. దీంతో ఆ ప్రభావం ఐపీఎల్ పైనా పడింది. ఆడకుండా బ్యాన్ చేసింది.

లూక్ పోమర్స్‌బాక్

మాజీ ఆస్ట్రేలియా క్రికెటర్ లూక్ పోమర్స్‌బాక్ ఐపీఎల్ తొలి సీజన్ లోనే అరంగేట్రం చేశాడు. అయితే 2012లో ఢిల్లీ డేర్ డెవిల్స్ తో మ్యాచ్ తర్వాత హోటల్ లో అతడు ఒక అమెరికన్ మహిళపై దాడి చేశాడనే ఆరోపణలు వచ్చాయి. ఐపీఎల్ సమయంలో ఇది తీవ్ర దుమారం రేపింది. ఆ సమయంలో లూక్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడుతున్నాడు. ఈ సంఘటన కారణంగా ఫ్రాంచైజీ మిగిలిన టోర్నమెంట్ నుంచి సస్పెండ్ చేసింది.

రవీంద్ర జడేజా

టీమ్ఇండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా నిషేధం ఎదుర్కొన్నాడు. అతడిని 2010 ఐపీఎల్ నుంచి బ్యాన్ చేశారు. ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించినందుకు జడేజాపై ఆ సీజన్ నుంచి నిషేధం పడింది. ఆ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ, అతను ముంబయి ఇండియన్స్‌తో కాంట్రాక్ట్ కుదుర్చుకోవడానికి ప్రయత్నించాడు.

హ్యారీ బ్రూక్

ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్‌పై బీసీసీఐ రెండేళ్ల నిషేధం విధించింది. కొత్త నిబంధనల ప్రకారం, వేలంలో అమ్ముడైన తర్వాత చివరి నిమిషంలో టోర్నీలో ఆడేందుకు నిరాకరిస్తే రెండేళ్లపాటు నిషేధం పడుతుంది. గతేడాది బ్రూక్ విషయంలో ఇదే జరిగింది. 2025 ఐపీఎల్ కోసం రూ.6.25 కోట్లకు ఢిల్లీకి అమ్ముడైన తర్వాత బ్రూక్, చివరి నిమిషంలో ఆడేందుకు నిరాకరించాడు. దీంతో బీసీసీఐ లీగ్ నుంచి రెండేళ్లు (2025, 2026) అతడిని సస్పెండ్ చేసింది.

హర్భజన్ సింగ్

2008లో జరిగిన తొలి ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్- ముంబయి మధ్య మ్యాచ్ వివాదానికి కేంద్ర బిందువుగా నిలిచింది. ఈ మ్యాచ్ అనంతరం శ్రీశాంత్‌ను హర్భజన్ సింగ్ చెంపదెబ్బ కొట్టాడు. ఈ ఘటన తర్వాత హర్భజన్‌పై ఆ సీజన్ మొత్తం నిషేధం పడింది.

డేవిడ్ వార్నర్

ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్ కూడా, స్టీవ్ స్మిత్‌తో కలిసి 'బాల్-ట్యాంపరింగ్' వివాదంలో చిక్కుకున్నాడు. దీంతో స్మిత్ తోపాటు వార్నర్ ను కూడా 2018 సీజన్ మొత్తం బ్యాన్ చేసింది. ఆ సీజన్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టును కేన్ విలియమ్సన్ నడిపించాడు.

మహ్మద్ ఆసిఫ్

పాకిస్థాన్ మాజీ పేసర్ మహ్మద్ ఆసిఫ్ ఒకప్పుడు ప్రపంచంలో అత్యుత్తమ బౌలర్లలో ఒకడు. 2008 సీజన్‌లో గ్లెన్ మెక్ గ్రాత్‌తో కలిసి ఢిల్లీ తరపున అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. అయితే ఈ పాకిస్థాన్ పేసర్ మాదకద్రవ్యాలను ఉపయోగిస్తున్నట్లు తేలడంతో ఐపీఎల్ నుంచి బ్యాన్ చేశారు.

# లైవ్ స్ట్రీమింగ్ నుంచి పిచ్ రిపోర్ట్ వరకు.. బెంగళూరు వర్సెస్ హైదరాబాద్ మ్యాచ్ పూర్తి వివరాలివే



**మార్చి 28న ఐపీఎల్ 2026 ప్రారంభ పోరులో ఆర్సీబీ వర్సెస్ ఎస్ఆర్‌హెచ్ తలపడనున్నాయి. చిన్నస్వామి స్టేడియంలో జరగనున్న ఈ మ్యాచ్ లైవ్ స్ట్రీమింగ్, పిచ్ రిపోర్ట్, పూర్తి వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.**

ఐపీఎల్ 2026 హంగామా మొదలైపోయింది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ), పవర్‌ఫుల్ సన్‌రైజర్స్ హైదరాబాద్ (ా=ఎ) జట్ల మధ్య రేపు (శనివారం, మార్చి 28) అంగరంగ వైభవంగా తొలి మ్యాచ్ జరగనుంది. బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియం ఈ హై వోల్టేజ్ పోరుకు వేదిక కానుంది. గత సీజన్‌లో తొలిసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడి చరిత్ర సృష్టించిన ఆర్సీబీ, అదే జోష్‌ను ఈసారి కూడా కొనసాగించాలని పట్టుదలతో ఉంది. మరోవైపు, టీ20 వరల్డ్ కప్ హీరో ఇషాన్ కిషన్ సారథ్యంలో బరిలోకి దిగుతున్న హైదరాబాద్, తొలి మ్యాచ్‌లోనే బెంగళూరును ఢీకొట్టేందుకు సిద్ధమైంది. రజత్ పాటిదార్ సారథ్యంలో సరికొత్త ఆర్సీబీ! గత సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో మొదటి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఈసారి రజత్ పాటిదార్ నాయకత్వంలో బరిలోకి దిగుతోంది. గత ఏడాది అంతా తానై జట్టును నడిపించిన పాటిదార్, ఈసారి కూడా అదే ఊపును కొనసాగించాలని చూస్తున్నాడు. అయితే, ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ గాయం కారణంగా తొలి మ్యాచ్‌కు దూరం కావడం జట్టుకు కొంచెం లోటే. అయినప్పటికీ హోమ్ గ్రౌండ్ చిన్నస్వామిలో ఆర్సీబీ రికార్డు చాలా బాగుంది. ఇక్కడ బ్యాటర్లకు పిచ్ సహకరిస్తుండటంతో విరాట్ కోహ్లీ బ్యాట్ నుంచి పరుగుల వరద పారడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి మరింత పటిష్టంగా కనిపిస్తోంది. టీ20 వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టులో కీలక పాత్ర పోషించిన ఇషాన్ కిషన్, ఇప్పుడు స్టాండ్-ఇన్ కెప్టెన్‌గా హైదరాబాద్‌ను నడిపిస్తున్నాడు. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ వంటి విధ్వంసకర ఓపెనర్లు ఫామ్‌లో ఉండటం ఆ జట్టుకు అతిపెద్ద బలం. గత సీజన్‌లో ప్లేఆఫ్స్ చేరలేకపోయిన బాధను ఈసారి విజయంతో తుడిచిపెట్టాలని ఆరెంజ్ ఆర్మీ పట్టుదలతో ఉంది. ముఖ్యంగా గత ఏడాది ఆర్సీబీపై ఇషాన్ కిషన్ చేసిన 94 పరుగుల వీరబాదుడు అభిమానులకు ఇంకా గుర్తే ఉంది.

లైవ్ స్ట్రీమింగ్, మ్యాచ్ సమయం

ఐపీఎల్ 2026 ప్రారంభ మ్యాచ్ మార్చి 28 (శనివారం) రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. అంతకుముందు 7:00 గంటలకు టాస్ వేస్తారు. ఈసారి ఐపీఎల్ ప్రసార హక్కుల్లో మార్పులు వచ్చాయి. అభిమానులు ఈ మ్యాచ్‌ను టీవీలో స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ద్వారా చూడవచ్చు. మొబైల్ లేదా వెబ్‌సైట్‌లో చూడాలనుకునే వారు జియో హాట్‌స్టార్ (జీఱశీనశీర్ఘతీ) యాప్ ద్వారా లైవ్ స్ట్రీమింగ్‌ను వీక్షించవచ్చు. ఇది గతంలో కంటే మెరుగైన యూజర్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తుందని టెక్ వర్గాలు చెబుతున్నాయి.

హెడ్-టు-హెడ్, పిచ్ రిపోర్ట్

గణాంకాల పరంగా చూస్తే ఈ రెండు జట్ల మధ్య పోరు ఎప్పుడూ రసవత్తరంగానే ఉంటుంది. ఇప్పటివరకు జరిగిన 25 మ్యాచ్‌లలో హైదరాబాద్ 13 సార్లు విజయం సాధించగా, బెంగళూరు 11 సార్లు గెలిచింది. ఒక మ్యాచ్ ఫలితం తేలలేదు. ఇక చిన్నస్వామి పిచ్ విషయానికి వస్తే, ఇది బ్యాటర్లకు స్వర్గధామం. బౌండరీలు చిన్నవి కావడంతో భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం ఉంది. ఫాస్ట్ బౌలర్లకు ప్రారంభంలో కొంచెం స్వింగ్ లభించినా, మ్యాచ్ సాగుతున్న కొద్దీ బ్యాటర్లు ఆధిపత్యం చలాయిస్తారు.

వాతావరణ పరిస్థితి

బెంగళూరు వాతావరణం రేపు క్రికెట్ మ్యాచ్‌కు అనుకూలంగా ఉంది. పగటిపూట ఉష్ణోగ్రత 32 డిగ్రీల సెల్సియస్ వరకు ఉన్నా, మ్యాచ్ సమయానికి (రాత్రి) 24 నుంచి 26 డిగ్రీలకు పడిపోయి చల్లగా మారుతుంది. అక్యూవెదర్ రిపోర్ట్ ప్రకారం మ్యాచ్ జరిగే సమయంలో వర్షం పడే అవకాశాలు అస్సలు లేవు. కాబట్టి ఎటువంటి ఆటంకం లేకుండా 40 ఓవర్ల పూర్తి ఆటను మనం ఎంజాయ్ చేయవచ్చు. మరిన్ని క్రీడా వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com